RNI : APTEL 2013/54721
https://prajapratibha.com
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 215 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 22
తెలంగాణ
Published from Telangana & Andhra Pradesh
ఆదివారం, ఏప్రిల్ 12, 2026

## బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

అందుకు బీజేపీపై దాడులకు తెగిస్తున్నారు

బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

02





# ఎప్పుడు ఎన్నికలొచ్చినా..
# అవి కేసీఆర్ ఎన్నికలే

కేసీఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు

అనేక హామీలతో డబ్బా కొట్టిన రేవంత్

నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం కార్యకార్యర్తల భేటీలో కేటీఆర్


**హైదరాబాద్, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న మిగతా 2లో..



## దక్షిణాదిపై కక్షకట్టిన కేంద్రం

ఉత్తరాదిలో ఎంపీ సీట్లు పెంచుకునే కుట్ర


పూలే జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం భట్టి



**హైదాబాద్, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపోస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరుతో ఉత్తరాదిలో ఎంపీ స్థానాలను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ మిగతా 2లో..

## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

కాల్పుల విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం



**న్యూఢిల్లీ, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మిగతా 2లో..



## 200కు పైగా సీట్లలో గెలుస్తున్నాం


ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వ ఏర్పాటు

ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధీమా

**చెన్నై, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్దాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మిగతా 2లో..

## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

భారీ బందోబస్తు మధ్య ఆక్రమణ కూల్చివేత




**సంగారెడ్డి, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను కూల్చి వేస్తోంది. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా.. నిర్మాణాలు జరిపిన ఓ గెస్ట్ హౌస్‌తో పాటు, ఆరు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా ఖాళీ స్థలాలను హైడ్రా స్వాధీనం మిగతా 2లో..

## ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కు

తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసే యత్నం

ఎన్నికల ప్రచారసభలో మమతా బెనర్జీ విమర్శలు



**కోల్‌కతా, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కై భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు ప్రయత్నించినట్టు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. పశ్చిమ మేదినిపూర్ జిల్లాలోని కేషియారిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, తనపై తప్పుడు కేసులు బనాయించడం ద్వారా మిగతా 2లో..

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

అధికారికంగా ప్రకటించిన బోర్డు



**హైదరాబాద్, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో మిగతా 2లో..

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం




అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి

సెల్‌ఫోన్ కొనుగోళ్లపైనా విమర్శలు తగవు

మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు

**ములుగు, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** మేడారం సమ్మక్క- సారక్క అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే మిగతా 2లో..



## మా వద్ద నాణ్యమైన చమురు ఉంది

కొనడానికి ముందుకు రండి: ట్రంప్ పిలుపు

**వాషింగ్టన్, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** ఇరాన్‌తో శాంతి చర్చలకు ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు అతిపెద్ద చమురు ఆర్థిక వ్యవస్థలైన రష్యా, సౌదీ అరేబియా కంటే తమ వద్దే ఎక్కువ చమురు ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యంత నాణ్యత కలిగిన చమురు, గ్యాస్‌ను నింపుకోవడానికి ప్రపంచ దేశాలకు చెందిన అనేక ఖాళీ చమురు ట్యాంకర్లు అమెరికా తీరం వైపు వస్తున్నాయని పేర్కొన్నారు. 'మేము మీకోసం ఎదురు మిగతా 2లో..

## బీఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

**ములుగు, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని మిగతా 2లో..






https://prajaprathibha.com
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక


## ఎప్పుడు ఎన్నికలొచ్చినా..
# అవి కేసీఆర్ ఎన్నికలే

(మొదటిపేజీ తరువాయి)
చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా



కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటిపేజీ తరువాయి)
విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

## దక్షిణాదిపై కక్షకట్టిన కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)
కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క.. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలనే పట్టుదలతో ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేశామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం మన చట్టాన్ని ఆమోదించకుండా కాలయాపన చేస్తోందన్నారు. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయమే లక్ష్యం గా.. ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో, సామాజిక స్పృహతో కూడిన పాలనను అందిస్తున్నామని అన్నారు భట్టి విక్రమార్క. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఊపిరిగా తీసుకుని కుల వివక్ష లేని సమాజం కోసం మేము అడుగులు వేస్తున్నామన్నారు భట్టి. ఆనాడు పూలే లాంటి మహనీయులే వివక్షకు గురైనా భవిష్యత్ తరాల కోసం వారు వేసిన పునాదులే మార్గదర్శకాలన్నారు భట్టి.

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి)
సీబీఐ విచారణ జరపాలని సూచించారు. శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

నాపై తప్పుడు ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు. ఇష్టానుసారంగా ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం.. చట్టపరమైన చర్యలు తప్పవు. దమ్ముంటే మీ ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ విసిరారు. ములుగులో పోషణ పక్వాడ సందడి కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల పరిస్థితి అత్యంత దయనీయమన్నారు సీతక్క. కరెంటు లేదు, తాగునీరు లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 అంగన్‌వాడీలకు భవనాలే లేకపోయినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్పు మొదలైందన్నారు. ఇప్పటికే రెండు వేల కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాదు.. అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో 'ప్రీ-ప్రైమరీ స్కూల్స్'గా తీర్చిదిద్దుతుంటే.. అది ఓర్వలేక కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు సీతక్క.

ఇక సెల్ ఫోన్ల కొనుగోలుపై క్లారిటీ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఐదుగురు నిపుణులైన అధికారుల కమిటీ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని స్పష్టం చేశారు.

## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

(మొదటిపేజీ తరువాయి)
చేసుకుటోంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురం గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే చాలా నివాసాలు వెలిశాయి. ఆ నివాసాల జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న 860 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టింది. 863 ఎకరాల భూమి విలువ రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఇక్కడ యథాతథ స్థితిని కొనసాగించాలని 1998 నుంచి కోర్టు ఆర్డర్లున్నా పట్టించుకోకుండా నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా తొలగించింది. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని తొలగిస్తోంది. ఐలాపురం తండాలో కానీ, గ్రామంలోని నివాస గృహాల జోలికి కానీ వెళ్లకుండా చర్యలు చేపట్టినట్లు హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. కేవలం అక్రమంగా నిర్మించిన భారీ కట్టడాలు,




ఖాళీ స్థలాల స్వాధీనంపైనే దృష్టి సారించినట్లు తెలిపారు. 1998 నుంచి 'స్టేటస్ కో' కొనసాగించాలని కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ, వాటిని ఖాతరు చేయకుండా ముఖీమ్ నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా నేలమట్టం చేసింది. అలాగే అతని సోదరుడు అజీమ్ ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూడా అధికారులు తొలంచారు. ఐలాపూర్ గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే అనేక నివాసాలు వెలిశాయి. మిగిలి ఉన్న 860 ఎకరాల ఖాళీ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా హైడ్రా ఈ ఆపరేషన్ చేపట్టింది. ఈ భూమి విలువ సుమారు రూ.15 వేల కోట్ల పైమాటే ఉందని అంచనా. కూల్చివేతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులను మోహరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులు మోహరించారు. హైడ్రా చేపట్టిన ఈ భారీ ఆపరేషన్ వల్ల వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగారు.

## ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కు


(మొదటిపేజీ తరువాయి)
భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందని అన్నారు. అయితే ఆ పార్టీ గేమ్ ప్లాన్‌ను టీఎంసీ కార్యకర్తలు, ప్రజలు భగ్నం చేశారని తెలిపారు. భవనాపూర్‌లో మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీలో ఉన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో 90 లక్షల మంది పేర్లను బీజేపీ బలవంతంగా తొలగించిందని మమతా బెనర్జీ ఈ సందర్భంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు గెలవలేక తప్పుడు మార్గాల ద్వారా ఓట్లను రాబట్టుకునేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆ కారణంగానే లక్షలాది ఓటర్లను వాళ్లు తొలగించారని, ఫలితాలు తమకు అనుకూలంగా ఉండేలా ఈవీఎంల ట్యాంపరింగ్ చేసే ఆలోచనలో కూడా ఉన్నారని అన్నారు. ఎస్ఐఆర్ పక్రియ కారణంగా 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. తొలగించిన 90 లక్షల మంది ఓటర్లలో 60 లక్షల మంది హిందువులు, 30 లక్షల మంది



ముస్లింలు ఉన్నారు. బెంగాలీ మాట్లాడినంత మాత్రమే మనం భారతీయులం కాదా? నిరంతరం పౌరసత్వం నిరూపించుకోవాలా?' అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామంటూ బీజేపీ ఎన్నికల హామీపై మాట్లాడుతూ, ఈ చర్యను వెనుకబడిన వర్గాలపై నేరుగా దాడి చేసేందుకు, ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కొల్లగొట్టేందుకు జరుపుతున్న దాడిగా ఆమె పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో యూసీసీని అమలు చేసేది లేదన్నారు. రాష్ట్రంలో వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చి.. ఢిల్లీలో బీజేపీకి ఉద్వాసన పలుకుతామని, ఆ వెంటనే యూసీసీని రద్దు చేస్తామని మమత స్పష్టం చేశారు.

## మా వద్ద నాణ్యమైన
# చమురు ఉంది

(మొదటిపేజీ తరువాయి)
చూస్తున్నాం.. త్వరితగతిన స్పందించండి' అంటూ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడికైనా చమురు ఎగుమతి చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్నారు. మరికొన్ని గంటల్లో ఇరుదేశాల మధ్య చర్చలు ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో ఇరాన్ అమెరికాకు పలు షరతులు విధిస్తుండడంతో కాల్పుల విరమణ ప్రయత్నాలు ఆలస్యమవుతున్నాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం



పాకిస్థాన్‌కు వచ్చి నాలుగు గంటలకు పైగా అయినప్పటికీ, ఇరాన్ ప్రతినిధులతో ఇంకా ప్రత్యక్ష చర్చలు జరపలేదు. పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ ఇప్పటికే వాన్స్‌తో సమావేశమయ్యారు. ప్రస్తుతం ఇరాన్ అధికారుల బృందం పాక్ అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. లెబనాన్‌లో కాల్పుల విరమణ, స్తంభింపజేసిన ఇరాన్ నిధుల విడుదల అనే రెండు షరతులను ఇరాన్ అమెరికా ముందు ఉంచింది. అవి అమలైతేనే చర్చలు జరుగుతాయని

## బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం
### అందుకు బీజేపీపై దాడులకు తెగిస్తున్నారు
### బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ



**కోల్‌కతా, ఏప్రిల్11(ప్రజా ప్రతిభ):** పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక




(మొదటిపేజీ తరువాయి)
మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

## 200కు పైగా సీట్లలో గెలుస్తున్నాం



(మొదటిపేజీ తరువాయి)
మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని, కలైంజ్ఞర్ మహిళా సాధికారతా పథకం కింద నెలకు రూ.1000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పాఠశాల పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, రెండు లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'ప్రజలకు మా పార్టీ పట్ల అపారమైన ప్రేమ, నమ్మకం ఉన్నాయి. సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లలో గెలిచి ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని స్టాలిన్ తెలిపారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకాల వ్యవహారంలో ఈసారి సంక్లిష్టంగా మారడంపై అడిగినప్పుడు, సీట్ల కేటాయింపు విషయంలో అలాంటివి మామూలేనని, అయితే చర్చలు సుహృద్భావ వాతావరణంలో ముగిసాయని చెప్పారు. కూటమిలోని నేతలు, కార్యకర్తలు సమష్టిగా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని చెప్పారు. 2019 నుంచి తమ కూటమి మరింత బలపడిందని, మరిన్ని పార్టీలు వచ్చి చేరాయని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పుదుచ్చేరిలోనూ తమ కూటమి గెలుపు సాధిస్తుందని చెప్పారు. ఏప్రిల్ 9న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ముఖ్యమంత్రి కుటుంబం పవర్ సెంటర్‌లా వ్యవహరిస్తోందంటూ అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిస్వామి ఆరోపణలను స్టాలిన్ కొట్టివేశారు. పళనిస్వామి కట్టుకథలపై తాను స్పందించాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలపై పళనిస్వామి చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, పొల్లాచ్చి లైంగిక దాడుల ఘటన పళనిస్వామి సారథ్యంలోని అన్నాడీఎంకే అవకతవకల పాలనకు ఒక నిదర్శనమని, అప్పటి మహిళా ఐపీఎస్‌పై కూడా లైంగిక వేధింపులు జరిగాయని చెప్పారు. మహిళల భద్రతపై కానీ, శాంతిభద్రతలపై కానీ పళనిస్వామికి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. తమిళనాడును గుట్కా గిడ్డంగిగా ఆయన మార్చారని, తాము అధికారంలోకి వచ్చాక కఠిన చర్యలు తీసుకుని గుట్కా సహా మాదకద్రవ్యాలను తుడిచిపెట్టామని, కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఉద్యోగాలు చేసే మహిళల భద్రతకు హాస్టళ్లు ఏర్పాటు చేశామని, మహిళలపై నేరాలకు కఠిన చర్యలు అమలయ్యేలా సంబంధిత చట్టాలలో మార్పులు చేశామని స్టాలిన్ చెప్పారు. తమిళనాడులో వర్కింగ్ ఉమెన్స్ ఎక్కువనీ, వారి భద్రతకు తాము భరోసాగా ఉన్నామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో దేశంలోనే తమిళనాడు నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు.

## బీఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

(మొదటిపేజీ తరువాయి)
విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే

# ఒక స్ఫూర్తి ప్రదాత

### కన్యగారి నర్సింహ్మారెడ్డి

### సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రీల్ 11,(ప్రజా ప్రతిభ)

మహాత్మ జ్యోతిరావు పూలే ఒక స్ఫూర్తి ప్రదాత అని రాజేంద్రనగర్ సిపిఐ మండల కార్యదర్శి కన్య గారిబ్న నరసింహారెడ్డి అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ జూనియర్ కాలేజీ గేటు ఎదురుగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి కన్యగారి నర్సింహ్మారెడ్డి సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్ మండల సహాయ కార్యదర్శి జె విజయ్ ఆనంద్ గౌడ్ మండల కౌన్సిల్ సభ్యులు జె. సదానంద గౌడ్, మధు లతో కలిసి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కన్యగారి నరసింహా రెడీ మాట్లాడుతూ... ? సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతిని జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ?సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, కుల వివక్ష మరియు అజ్ఞానం అనే చీకట్లను తొలగించి, జ్ఞాన దీపాన్ని వెలిగించిన మహానుభావుడు అని అన్నారు. మనం ఆయన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనని, పూలే చెప్పినట్లు "విద్య లేనిదే ఏదీఫ్తే సాధ్యం కాదు" ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి అప్పట్లో కఠిన పరిస్థితులను ఎదుర్కొని మరి స్త్రీ విద్య కోసం పోరాడారు. నేడు మనం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, మన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప గౌరవం మనుషులందరూ సమానమేనని, కుల, మతాల పేరుతో జరిగే వివక్ష సమాజానికి శాపమని ఆయన బలంగా నమ్మారు సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం 'సత్యశోధక్ సమాజ్' ద్వారా ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోయింది మహిళలు కేవలం గడప దాటడమే కాదు,సమాజ గమనాన్ని మార్చగలరని ఆయన నిరూపించారు. వితంతు వివాహాలను ప్రోత్సహించడం, మహిళా విద్యావ్యాప్తి కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం ?మహాత్మా పూలే కేవలం ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక ఆలోచనా విధానం. సమాజంలో మార్పు రావాలంటే మనం కేవలం ఆయన గురించి మాట్లాడితే సరిపోదు. ఆయన చూపిన మార్గంలో, అణగారిన వారికి అండగా నిలవడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడం మరియు విద్యను ప్రోత్సహించడం ద్వారా ఆయన కలలు గన్న "సమసమాజం" వైపు మనం అడుగులు వేయాలన్నారు.



## పిజేటీఎయులో ఘనంగా

# మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

### జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలి

### రిజిస్ట్రార్ విద్యాసాగర్



రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రీల్ 11,(ప్రజా ప్రతిభ)

జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయవిశ్వవిద్యాలయంలో(పిజేటీఎయు) రిజిస్ట్రార్ విద్యాసాగర్ పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సి హెచ్ విద్యాసాగర్ జ్యోతిబాపూలే చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ.. అనగారిన వర్గాలకు విద్యనే ఆస్తి అని నమ్మి విద్యావ్యాప్తికి కృషి చేసిన గొప్ప సామాజికవేత్త జ్యోతిబాపూలే అని అన్నారు. అనేక అనాగరిక కట్టుబాట్లతో విద్యకు నోచుకోని బాలికలు, మహిళల విద్య కోసం పునాది వేసి బాలికల కోసం ప్రత్యేక పాఠశాల స్థాపించిన మహనీయుడని రిజిస్ట్రార్ విద్యాసాగర్ కొనియాడారు. జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగించడమే మనం ఆ మహానుభావునికి ఇచ్చే మహోన్నత నివాళి అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, విద్య కోసం కృషి చేసిన గొప్ప దార్శనికుడు, జ్యోతిబాపూలే అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ,ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులుజ్యోతిబాపూలేకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పాల్గొని

# మణికొండలో మెగా శానిటేషన్ డ్రైవ్

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రీల్ 11,(ప్రజా ప్రతిభ)

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ఆధ్వర్యంలో మణికొండలో మెగా శానిటేషన్ డ్రైవ్ జరిగింది. ఈడ్రైవ్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ ఐఏఎస్, డిప్యూటీ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డీఈ శివ సాయి మరియు ఇతర అధికారులు హాజరు కావటంతో ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆర్‌డబ్ల్యుఏస్ ఆఫ్ మణికొండ అధ్యక్షుడు వంశీ నాయకత్వంలో ప్రతినిధులు కలిసి ముఖ్య పౌర సమస్యలపై చర్చించారు.మణికొండ మరియు పరిసర కాలనీల్లో అక్రమ ఆక్రమణలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పాన్ షాపులు మరియు రోడ్లపై గ్యాస్ స్టవ్‌లు, టేబుల్‌లు పెట్టే వ్యాపారులను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. వీధి వ్యాపారుల కోసం సమగ్ర మార్కెట్ ఏర్పాటును త్వరగా చేపట్టాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న రోడ్ల పనులు మరియు ప్యాచ్ వర్క్‌ను ప్రాధాన్యతగా పూర్తి చేయాలని కోరారు. తిరుమల హిల్స్ సేవ్ చేసిన పార్క్ అభివృద్ధి పనులను హైడ్రా సహకారంతో ప్రారంభించాలని సూచించారు.9 స్టార్ నమామి వెనుక భాగంలో, రోడ్ 5 వద్ద రోడ్ వేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించగా, అధికారులు త్వరలోనే ఈ పనిని చేపడతామని హామీ ఇచ్చారు.అలాగే వీధి కుక్కల నియంత్రణ, అదనపు ప్రజా శౌచాలయాలు ఏర్పాటు, పార్కులలో వాకింగ్ ట్రాక్‌ల సమతలీకరణ, జిమ్ పరికరాల నిరంతర నిర్వహణ వంటి అంశాలపై కూడా చర్చించారు. జోనల్ కమిషనర్ అన్ని విషయాల్లో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఏస్ ఆఫ్ మణికొండ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్ దేవ్, ఈసీ సభ్యులు డాక్టర్ పి అవినాష్, ఎటీఆర్ డబ్ల్యూఏ జనరల్ సెక్రటరీ డెండి శ్రీనివాస్ రెడ్డి,ఈసీ సభ్యులు ప్రదీప్ కుమార్ రెడ్డి, ఎస్ వివిఎస్ శర్మ, మహేందర్ చారి,సమావేశంలో తిరుమల హిల్స్ సహా పలు కాలనీల నివాసితులు ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ పాల్గొన్నారు.



## గిరిజన మహిళలకు భరోసా

# భద్రగిరి మార్ట్‌కు కేంద్ర స్థాయిలో ప్రశంసలు

### భద్రగిరి మార్ట్ మోడల్‌కు దేశవ్యాప్తంగా ప్రశంసలు

### గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ భద్రాచలం ఐటీడీఏకు అభినందనలు

భద్రాచలం, ఏప్రిల్ 11( ప్రజా ప్రతిభ):

గిరిజన మహిళలు, రైతులకు ఆర్థికంగా బలం చేకూర్చేందుకు భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రారంభించిన భద్రగిరి మార్ట్ కు కేంద్ర స్థాయిలో ప్రశంసలు లభించాయి. న్యూఢిల్లీ మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ డైరెక్టర్ వమాలి దికా భద్రగిరి మార్ట్ నిర్వహణను అభినందిస్తూ, ఈ నమూనాను ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేయాలని సూచించారు.హైదరాబాద్‌లోని డీఎస్సెస్ భవనంలో శనివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐటీడీఏల ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఐటీడీఏ తరఫున పాల్గొన్న అధికారులు భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళలు, రైతులకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆధ్వర్యంలో గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను డైరెక్టర్ వమాలి దికాకు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టీసీఆర్‌టీఎన్‌టీ డైరెక్టర్ సమజ్వాల, ములుగు ఐటీడీఏ పీవో దివాకర్ పాల్గొన్నారు.భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, పచ్చళ్ళు, తృణధాన్యాలు, వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేసి




విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో మధ్యవర్తుల సమస్య తగ్గి, గిరిజనులకు నేరుగా లాభాలు చేరుతున్నాయని పేర్కొన్నారు.డైరెక్టర్ వమాలి దికా మాట్లాడుతూ, అడవుల్లో నివసించే గిరిజనులు మార్కెట్ సౌకర్యాల లేమితో ఇబ్బంది పడుతున్నారని, భద్రగిరి మార్ట్ వంటి కార్యక్రమాలు వారికి ఆర్థిక స్వావలంబన కల్పిస్తాయని అన్నారు. ఈ నమూనాను ఇతర ఐటీడీఏలలో కూడా అమలు చేయాలని సూచించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న 14 ఐటీడీఏలు గిరిజన సంక్షేమం కోసం పనిచేస్తున్నాయని, ఇలాంటి మార్ట్‌లు మరిన్ని ప్రాంతాల్లో ప్రారంభిస్తే గిరిజన ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐటీడీఏ పీవోలు, డీటీడీఓలు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

---

### పేదింటి కల ఇందిరమ్మ ఇళ్ల

### పథకం పేదల జీవితాల్లో వెలుగు

15వ వార్డ్ కౌన్సిలర్ సప్న రవీందర్ రెడ్డి



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని జగన్ గూడ, సంపన్ బోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం ప్రారంభించిన ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి 15వ వార్డ్ కౌన్సిలర్ సప్న రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింలు, సుధాకర్, నర్సింలు, రవీందర్ యాదవ్, ఎండి జాఫర్ షరీఫ్, బిక్షపతి, విష్ణువర్ధన్ రెడ్డి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు పెద్ద సంఖ్య బంధుమిత్రులు రాజకీయ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

### ఉష పల్లి నుండి సికింద్రాబాద్‌కు

### నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన

మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

మూడు చింతలపల్లి మున్సిపల్ ఉషార్ పల్లి నుండి సికింద్రాబాద్ వరకు ఏర్పాటు చేసిన రూట్ నంబర్ (211 యు) బస్సును జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ్,పలువురు కౌన్సిలర్ తో కలిసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభం ద్వారా ఉషార్ పల్లి మరియు పరిసర ప్రాంతాలప్రజలకుఉద్యోగ,విద్య,వైద్య అవసరాల కోసం సికింద్రాబాద్‌కు సులభంగా చేరుకునేఅవకాశంలభిస్తుంది.గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం ఎంతో అవసరమని,ఈ బస్సు సేవ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు దోసకాయల లత వెంకటేష్,పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి,రాజిగళ్ళ లత భూపాల్,మెరుపాటి గోవర్ధన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నేమురి విష్ణుగౌడ్,నాయకులు నల్ల ప్రభాకర్ రెడ్డి,తుంకి వెంకటేశం,పెద్దిరెడ్డి వెంకటరెడ్డి,కొండల్ రెడ్డి,నాగిరెడ్డి పెంటారెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు

### వేసి నివాళులర్పిస్తున్న కుల సంఘాల నాయకులు



(షాబాద్ ప్రజా ప్రతిభ ఏప్రిల్ 11 )

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధ స్త్రజన సమితి సభ్యులు జడల రాజేందర్ గౌడ్ తమ్మలి రవీందర్ రాపోలు నర్సింలు వెంకట్ యాదవ్ రమేష్ యాదవ్ రాము షాబాద్ సర్పంచ్ అశోక్ ధర్పల్లి రవి సాక్షి రిపోర్టర్ రామచంద్రయ్య సుధాకర్ ప్రవీణ్ మాట్లాడుతూ కుల నిర్మూలన కొరకు కృషి చేసిన వ్యక్తి పూలె అని అన్నారు ఆడపిల్లల చదువుల గురించి కృషిచేసి అప్పుడే పాఠశాలలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ రాము సత్యనారాయణ కమ్మరి శ్రీనివాస్ రజక సంఘం అధ్యక్షులు చంద్రయ్య కుర వెంకటయ్య లింగం మాసయ్య గౌరీ శంకర్ చెందిప జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# శంకర్‌పల్లి చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు వైభవంగా..

## లిటిల్ స్టార్స్ హై స్కూల్ ఆధ్వర్యంలో భారీ సభ

.పూలే ఆశయాలే సమాజ ప్రగతికి పునాది.. విద్యార్థులకు సమానత్వం, మహిళా విద్యపై అవగాహన కల్పించిన వక్తలు





శంకర్‌పల్లి, ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ/సురేష్

శంకర్‌పల్లి పట్టణంలోని ప్రధాన కూడలి అయిన శంకర్‌పల్లి చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను స్థానిక లిటిల్ స్టార్స్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు చౌరస్తాలో చేరి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చౌరస్తా ప్రాంతమంతా పూలతో అలంకరించడంతో పాటు పూలే చిత్రపటాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పూలే ఆశయాలను ప్రతిబింబించే నినాదాలు చేస్తూ సమాజంలో సమానత్వం ప్రాధాన్యతను చాటారు. సభా ప్రాంగణంలో పూలే జీవిత చరిత్రను వివరించే సందేశాలను ప్రదర్శించారు. విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనడంతో వేడుకలు మరింత వైభవంగా మారాయి. పూలే జయంతి వేడుకలు పట్టణ ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని మరింత పెంచేలా జరిగాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ సంజిత్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశ చరిత్రలో అత్యంత గొప్ప సామాజిక సంస్కర్తగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. కేవలం మాటలతో కాకుండా, కార్యాచరణతో సమాజాన్ని మార్చేందుకు ప్రయత్నించిన మహానుభావుడు పూలే అని అన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించడమే లక్ష్యంగా 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమాజ్‌లో అన్ని మతాలు, అన్ని కులాల ప్రజలు చేరవచ్చని పూలే ప్రకటించడం ఆయన విశాల దృక్పథానికి నిదర్శనమని వివరించారు. అప్పటి సమాజంలో వివక్ష, దౌర్జన్యం ఎక్కువగా ఉండగా వాటిని ఎదుర్కొంటూ పూలే పోరాడిన తీరు యువతకు ఆదర్శమని అన్నారు. సమాజంలో నిజమైన మార్పు రావాలంటే పూలే చూపిన మార్గాన్ని అనుసరించాలని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా పూలే భార్య సావిత్రిబాయి పూలే భారతదేశ మహిళా విద్యకు తొలి మార్గదర్శకులుగా నిలిచారని సంజిత్ కుమార్ స్పష్టం చేశారు. 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించడం ద్వారా మహిళలకు విద్యా వెలుగును అందించారని చెప్పారు. ఆ కాలంలో మహిళలు చదువుకోవడం తప్పు అన్న భావన ఉండగా దానికి వ్యతిరేకంగా పోరాడి సమాజాన్ని ప్రశ్నించిన ధైర్యవంతులు పూలే దంపతులని అన్నారు. మహిళలు చదువుకుంటేనే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, సమాజం మారుతుందని పూలే నమ్మారని తెలిపారు. వితంతువుల కోసం ప్రత్యేక గృహాన్ని స్థాపించి వారికి భరోసా ఇచ్చిన మానవతావాది పూలే అని కొనియాడారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడి వారికి గౌరవం కల్పించేందుకు కృషి చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. విద్య అందరికీ అందాలనే లక్ష్యంతో విద్య విశ్వీకరణను సమర్థించిన తొలి సంస్కర్త పూలేనే అని అన్నారు. ఈ రోజు మనం పొందుతున్న విద్యా హక్కుల వెనుక పూలే వంటి మహనీయుల పోరాటం ఉందని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మీర్ ముద్దసర్ అలీ, స్థానిక ూ× మంజుల, పాఠశాల కరెస్పాండెంట్ సంజిత్ కుమార్, మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్, దీ=ూ నాయకుడు శశిధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయుడు ఆనంద్ కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వారు పూలే చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు జీవితంలో అమలు చేయాలని సూచించారు. సమాజంలో కుల వివక్షను పూర్తిగా తొలగించాలంటే యువత చైతన్యంతో ముందుకు రావాలని తెలిపారు. విద్యార్థులు కూడా పూలే ఆశయాలపై ప్రసంగాలు చేసి సమానత్వం, మానవత్వం, మహిళా విద్య ప్రాధాన్యతను వివరించారు. అనంతరం పూలే సేవలను స్మరిస్తూ విద్యార్థులు ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం చివర్లో పూలే ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వేడుకలు శంకర్‌పల్లి పట్టణంలో సామాజిక చైతన్యాన్ని పెంచేలా, యువతలో మార్పు తీసుకొచ్చేలా ఘనంగా ముగిశాయి.

# దీనజనుల జీవితాల్లో వెలుగు రేఖ నింపిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా పూలే

## శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్

..శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు.. నాయకులు, కౌన్సిలర్లు, సిబ్బంది భారీగా పాల్గొనడం

శంకర్‌పల్లి, ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ/సురేష్

సామాజిక అసమానతలను రూపుమాపి బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా పూలే అని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. చైర్‌పర్సన్ ప్రవీణ్ కుమార్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది కూడా పూలే చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా స్మరించారు. ఈ వేడుకలు ఉత్సాహంగా కొనసాగడంతో మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతం మొత్తం పూలే నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జ్యోతిబా పూలే ఒక వ్యక్తి మాత్రమే కాదని, సామాజిక విప్లవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అప్పటి సమాజంలో కులవ్యవస్థ, అంటరానితనం ప్రజలను అణచివేస్తున్న సమయంలో పూలే ధైర్యంగా ముందుకు వచ్చి సమాజాన్ని ప్రశ్నించిన మహనీయుడని కొనియాడారు. సమ సమాజ స్థాపన లక్ష్యంగా పూలే చేపట్టిన ఉద్యమాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. మహిళా విద్య, దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి వల్లనే నేటి సమాజంలో మార్పు కనిపిస్తోందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే పూలే ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. విద్య, సమానత్వం అనే ఆయుధాలతో సమాజాన్ని మార్చే ప్రయత్నం చేసిన మహా యోధుడు పూలే అని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు.అలాగే మహిళల అభివృద్ధికి, బాలికల విద్యకు పూలే చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ప్రవీణ్ కుమార్ అన్నారు. సమాజంలో మహిళలకు చదువు అవసరం లేదనే అపోహలు ఉన్న సమయంలో పూలే విద్య ద్వారానే విముక్తి సాధ్యమని నమ్మి ఉద్యమించారని తెలిపారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళలకు విద్యా హక్కు కల్పించేందుకు పోరాడిన తీరు నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో వివక్షను తొలగించాలంటే పూలే ఆశయాలను అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉండాలని పూలే కలలు కన్నారని అన్నారు. పూలే ఆలోచనలు కేవలం చరిత్రకే పరిమితం కాకుండా నేటి పాలన వ్యవస్థకు కూడా మార్గదర్శకంగా ఉండాలని సూచించారు.ఈ జయంతి కార్యక్రమంలో శంకర్‌పల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రకాష్, నాయకులు పార్శి బాలకృష్ణ, జూలకంటి పాండురంగారెడ్డి, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వారు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పూలే సేవలను స్మరిస్తూ పలువురు నాయకులు ప్రసంగాలు చేసి సమాజంలో సమానత్వం కోసం మరింత కృషి చేయాలని తెలిపారు. పూలే ఆశయాలను యువతలోకి తీసుకెళ్లడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని అందరూ కలిసి సంకల్పం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలు పట్టణ ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించేలా అత్యంత ఘనంగా ముగిశాయి.




# జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా 7వ వార్డు కౌన్సిలర్ బండ్లగూడ ప్రశాంత్‌కు ఘనంగా సన్మానం..

## ప్రేమరు స్కూల్ టీచర్స్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్ల అభినందనలు

.ప్రజాసేవే లక్ష్యం.. 24 గంటలు అందుబాటులో ఉంటా: సన్మాన కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రశాంత్ హామీ

శంకర్‌పల్లి, ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ/సురేష్

జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ బండ్లగూడ ప్రశాంత్‌ను ప్రేమరు స్కూల్ టీచర్స్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు ఘనంగా సన్మానించారు. శనివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా, ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తూ సమస్యల పరిష్కారంలో ముందుంటున్న కౌన్సిలర్ ప్రశాంత్‌ను అభినందిస్తూ పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. జ్యోతిబాపూలే జయంతి రోజున సన్మానం చేయడం విశేషంగా నిలిచింది. సమాజ సేవ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే నాయకులకు ఇటువంటి గౌరవాలు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రేమరు స్కూల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్ ప్రశాంత్ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలు, విద్యార్థుల అవసరాలు, గ్రామీణ ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ అందుబాటులో ఉండటం అభినందనీయమని అన్నారు. అలాగే ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ ప్రజారోగ్య కార్యక్రమాలు, మహిళా సంక్షేమ అంశాల్లో కౌన్సిలర్ సహకారం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా సహకరిస్తూ ఎప్పటికప్పుడు తోడుగా నిలుస్తున్నారని కొనియాడారు. ఇటువంటి



సేవాభావంతో పనిచేసే నాయకుడిని గౌరవించడమే ఈ సన్మాన కార్యక్రమం ఉద్దేశమని వారు వెల్లడించారు.సన్మాన కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ బండ్లగూడ ప్రశాంత్ మాట్లాడుతూ తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవే తన లక్ష్యమని, వార్డులోని ప్రతి ఒక్కరి సమస్య తన సమస్యగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. “మీకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా నేను 24 గంటలు అందుబాటులో ఉంటాను” అని హామీ ఇచ్చారు. విద్య, ఆరోగ్యం, మహిళా సంక్షేమం వంటి అంశాల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.కార్యక్రమం చివర్లో ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు కౌన్సిలర్ ప్రశాంత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో మరింత ముందుండి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, మహిళలు, వార్డు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జ్యోతిబాపూలే జయంతి రోజున జరిగిన ఈ సన్మానం ప్రజాసేవకు గుర్తింపుగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీలో ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరిలో చర్చనీయాంశంగా మారింది

# విద్య, సమానత్వం, సామాజిక న్యాయం...

## పూలే సిద్ధాంతాలే మార్గదర్శకం

సంకపల్లి గూడెం కుమ్మరి చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు




(షాబాద్ ప్రజా ప్రతిభ ఏప్రిల్ 11 )

ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య పూలే ఆలోచనలు నేటికీ సమాజానికి దిక్సూచిలా నిలుస్తున్నాయని అన్నారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందని, ఆ విలువలను కొనసాగించాల్సిన బాధ్యత అందరిదేనని పేర్కొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

# సంపన్ బోల్ ,జగన్ గూడ నుండి సికింద్రాబాద్ కు బస్సు సర్వీస్ ప్రారంభించిన

## 15వ వార్డు కౌన్సిలర్ స్వప్న రవీందర్ రెడ్డి

మాజీ ఆయకట్టు చైర్మన్ కృష్ణారెడ్డి



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని జగన్ గూడ, సంపన్ బోల్ నుండి సికింద్రాబాద్ వరకు రూట్ నంబర్ బస్సును(211 జె) బస్సును ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త బస్ సర్వీస్ ప్రారంభం పరిసర ప్రాంతాల ప్రజలకు ఉద్యోగ, విద్య, వైద్య అవసరాల కోసం సికింద్రాబాద్ చేరుకునే అవకాశం లభిస్తుంది ఈ బస్సు వల్ల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ సప్న రవీందర్ రెడ్డి, మాజీ ఆయకట్టు చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ ఉప సర్పంచ్ కెమికల్ నరసింహులు మాజీ వార్డ్ మెంబర్ సుధాకర్ మాజీ వార్డ్ మెంబర్ నర్సింలు గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ లీడర్ విష్ణువర్ధన్ రెడ్డి గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బపేష్ సాగర్ జన్మదిన వేడుకలు



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంక్షేమ అధ్యక్షునికి శాలువాతోసత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎన్ ఎస్ టీవీ రిపోర్టర్ మల్లేశ్వరరావు, బాబురావు గౌడ్, అన్నం రాకేష్ పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపినారు మరి ఎన్నో పదవులు పొందాలని నాయకులు కొనియాడారు

## కోతుల దాడి తప్పించుకోబోయి ఒకరి మృతి

కొణిజర్ల ఏప్రిల్ 11( ప్రజా ప్రతిభ )

కొణిజర్ల మండలం లాలాపురం గ్రామంలో జరిగిన ప్రమాదంలో కాంగ్రెస్ నేత నామ శ్రీనివాసరావు దుర్మరణం చెందారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లాలాపురం గ్రామంలో ఓ బ్రిక్స్ ఫ్యాక్టరీ భవనం పై ఉన్న ఆయనపై కోతులు ఒక్కసారిగా దాడికి ప్రయత్నించాయి వాటి నుంచి తప్పించుకునే క్రమంలో భవనం పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు ఈ సంఘటనతో లాలాపురం గ్రామంలో విషాదఛాయల అలముకున్నాయి....


## సిపిఎం ఆఫీసులో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



తల్లాడ, ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ )::

స్థానిక సిపిఎం ఆఫీస్ లో సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఊలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బీసీ కుటుంబంలో పుట్టి స్త్రీలపై వివక్ష కొనసాగుతున్న నాటి రోజుల్లో తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి ఆమె ద్వారా స్త్రీలకు చదువుకోవటం నిషేధం ఉన్నప్పటికీ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సమాజం నుండే వివక్షకు గురైన స్త్రీలకు సదువు నేర్పించి వారి స్వేచ్ఛ కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు ఆయన పోరాటం అనేక విజయాలు సాధించిందని నాటి ప్రధాని ఇందిరాగాంధీ నుండి నేటి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ వరకు అనేకమంది స్త్రీలు ఈరోజు రాజకీయాల్లో శాస్త్ర సాంకేతిక విద్యా రంగాల్లో ముందుండి పనిచేస్తున్నారని దానికి కారణం జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమౌతు మోహన్ రావు,షేక్ మస్తాన్,చల్లా నాగేశ్వరరావు, నున్న శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న బత్తుల అంజి



ములకలపల్లి , ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):

ములకలపల్లి మండల కేంద్రానికి చెందిన పుష్పాల చంద్రావు కుమార్తె నిశ్చితార్థ వేడుక పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి వద్ద నిర్వహించారు. నిశ్చితార్థ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు , మాజీ జడ్పిటిసి బత్తుల అంజి. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎండి జహీరుద్దీన్, వైరా ఎస్సై పుష్పల రామారావు, ములకలపల్లి ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, శనగపాటి రవి, దేవళ్ళ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సకలజనుల ఆశీర్వాదంతో కవితక్క రాజకీయ పార్టీ ఆవిర్భావం

- వైరా ఇంచార్జ్ జగదీష్

పార్టీ ఆవిర్భానికి ముందు పోస్టర్ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర నాయకులు...



వైరా: ఏప్రిల్ 11 ( ప్రజా ప్రతిభ )

తెలంగాణ సకలజనుల మద్దతుతో ఈనెల 25న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కలవకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ఆవిర్భవించబోతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్ ఆడిటోరియం వద్ద శనివారం పాత్రికేయుల సమావేశం జరిగింది. నాయకులు జాగృతి బోచర్ ఆవిష్కరించారు. జగదీష్ మాట్లాడుతూ తెలంగాణ నలుమూలల నుండి వచ్చే వేలాదిమంది సకల జనుల సమూహం సమక్షంలో కొత్త రాజకీయ పార్టీ పేరును కలవకుంట్ల కవిత లాంచ్ చేయనున్నారని తెలిపారు. హైదరాబాద్ అద్వైయ కన్వెన్షన్ ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నెంబర్ 6 మునిషీరాబాద్ మేడ్చల్ వద్ద జరుగుతుందన్నారు. ప్రజల రవాణా సౌకర్యాల వివరాలను వెల్లడించారు. జిల్లా అధ్యక్షులు గట్టు అరుణ, రాష్ట్ర నాయకులు వనం నాగేంద్ర, భానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ 50 వేల మందితో సభ జరగనుందని 20 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ ఫంక్షన్ హాల్ లో అన్ని సౌకర్యాలతో ఉంటుందని అన్నారు. తెలంగాణ నాన్ వెజ్ రుచులతో వంటకాలు ఉంటాయని, టిఫిన్ భోజనాలు అన్ని సౌకర్యాలు పార్టీ చూసుకుంటుందని తెలిపారు. మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్ నాయకత్వంలో ఈనెల 25న కవిత ప్రకటించబోయే తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ పార్టీకి వైరా నియోజకవర్గంలో నుండి వస్తున్న తెలంగాణ ఉద్యమకారులు యువకులు, విద్యార్థులు మహిళలు రైతులు కార్మికులు 24 ఉదయం తెల్లవారుజామున మూడు గంటలకి వైరా బస్టాండ్ కు చేరుకోవాలని తెలియజేశారు. ఉదయం 10 గంటల ఒక్క నిమిషానికి నూతన పార్టీని కవిత లాంచ్ చేయనున్నారని తెలిపారు. ఈ పార్టీ ప్రకటనలో తెలంగాణ నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు పాల్గొంటారని, వైరా నుండి రెండు బస్సులు బయలుదేరుతున్నట్లు తెలియజేశారు. ఒకటి వైరా టౌన్ నుంచి రెండోది కొనిజర్ల నుండి 100 మంది కార్యకర్తలతోని బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. అదేవిధంగా ఇంకా నూతన ఉత్సాహంతోని యువకులు, విద్యార్థులు మహిళలు రైతులు కార్మికులు వస్తున్న వారు ఎవరైనా ఇన్చార్జికి ఫోన్ చేయాలని ఫోన్ నెంబర్ 8328199905 కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల అప్పారావు పరసకొండ బాబు నాగరాజు శ్రీనివాసరావు అల్లప్ప మోహన్ రావు సురేష్ ఆశీర్వాదం వెంకటేశ్వర్లు లక్ష్మి హసీనా రాములు తదితరులు పాల్గొన్నారు


## శంకర్‌పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ఘన నివాళులు..

.జయంతి వేడుకలు వైభవంగా

.అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే సేవలు చిరస్మరణీయం..

మహిళా విద్యకు ఆయన చేసిన కృషి అమోఘం: ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్‌పల్లి, ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ/సురేష్



శంకర్‌పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య మున్సిపాలిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పూలే విగ్రహం వద్ద ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పూలే చేసిన సేవలను స్మరించారు. జయంతి కార్యక్రమం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలే ఆశయాలను కొనియాడారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం పూలే నినాదాలతో మార్మోగుతూ ఉత్సాహంగా సాగింది. ప్రజల్లో సామాజిక సమానత్వ భావనను మరింత బలపర్చేలా ఈ వేడుకలు నిర్వహించారని పలువురు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశ సామాజిక విప్లవానికి మార్గదర్శకుడని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. కులవ్యవస్థ, వివక్షత ఉన్న కాలంలో ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజల్లో చైతన్యం నింపిన మహానుభావుడు పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు ఈ రోజుకూ సమాజానికి అవసరమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు పూలే చూపిన మార్గమే సరైన దారిగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. పూలే ఆశయాలను అమలు చేయడం ద్వారానే నిజమైన ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలకు అందుతాయని అన్నారు. మహిళల విద్యాభివృద్ధికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు భారతదేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని ఎమ్మెల్యే కాలే యాదయ్య వివరించారు. మహిళలకు చదువు అవసరం లేదని భావించిన కాలంలో బాలికల విద్య కోసం పూలే ఉద్యమించారని తెలిపారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు ముందుకు వస్తే దేశం ఎదుగుతుందని పూలే నమ్మినట్టు పేర్కొన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడని అన్నారు. పూలే చేపట్టిన సంస్కరణ ఉద్యమాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. సమాజంలో సమానత్వం, మానవత్వం, విద్యా ప్రాధాన్యతను మరింత బలపర్చాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పూలే విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పలువురు నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే కాలే యాదయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే సేవలను స్మరిస్తూ యువతలో చైతన్యం పెంపొందించేలా కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. పూలే ఆశయాలు సమాజంలో మరింత విస్తరించాలని, ప్రతి ఒక్కరూ సమానంగా జీవించే సమాజం నిర్మాణం జరగాలని పాల్గొన్న వారు ఆకాంక్షించారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన ఈ జయంతి వేడుకలు ఘనంగా ముగిశాయి.

## రావులపల్లి కలాన్‌లో శనివారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా..

పూలే విగ్రహానికి సర్పంచ్ సువర్ణ కృష్ణమూర్తి పూలమాలలు

.శనివారం గ్రామ ప్రజల ఘన సన్మానం.. సర్పంచ్ సువర్ణ కృష్ణమూర్తిని అభినందించిన రావులపల్లి కలాన్ వాసులు

శంకర్‌పల్లి, ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ/సురేష్





శంకర్‌పల్లి మండల పరిధిలోని రావులపల్లి కలాన్ గ్రామంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే విగ్రహం/చిత్రపటానికి గ్రామ సర్పంచ్ వాన రాసి సువర్ణ కృష్ణమూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి పూలే సేవలను స్మరిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో సామాజిక సమానత్వం, విద్య ప్రాముఖ్యతపై అవగాహన పెంచేలా ఈ వేడుకలు జరిగాయని గ్రామస్థులు తెలిపారు. శనివారం జరిగిన ఈ జయంతి కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళల విద్యాభివృద్ధి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కులవ్యవస్థ నిర్మూలన, సమాన హక్కుల కోసం పూలే చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని, గ్రామంలో సమానత్వం, ఐక్యత మరింత పెంపొందించాలని పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో చైతన్యాన్ని పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి వేడుకలు సమాజంలో మంచి మార్పుకు దోహదపడతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని గ్రామస్థులు అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం గ్రామ ప్రజలంతా కలిసి గ్రామ సర్పంచ్ వాన రాసి సువర్ణ కృష్ణమూర్తికి ఘనంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ చేస్తున్న సేవలను గుర్తించి శాలువా కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్ ముందుండి పనిచేస్తున్నారని, గ్రామ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. సర్పంచ్ సువర్ణ కృష్ణమూర్తి మాట్లాడుతూ తనపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చారు. శనివారం జరిగిన ఈ సన్మాన కార్యక్రమం గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిసింది.

## గిరిజన మహిళలకు భరోసా భద్రగిరి మార్ట్‌కు కేంద్ర స్థాయిలో ప్రశంసలు

భద్రగిరి మార్ట్ మోడల్‌కు దేశవ్యాప్తంగా ప్రశంసలు

గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ భద్రాచలం ఐటీడీఏకు అభినందనలు

భద్రాచలం, ఏప్రిల్ 11( ప్రజా ప్రతిభ):

గిరిజన మహిళలు, రైతులకు ఆర్థికంగా బలం చేకూర్చేందుకు భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రారంభించిన భద్రగిరి మార్ట్ కు కేంద్ర స్థాయిలో ప్రశంసలు లభించాయి. న్యూఢిల్లీ మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ డైరెక్టర్ వమాలి దికా భద్రగిరి మార్ట్ నిర్వహణను అభినందిస్తూ, ఈ నమూనాను ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని డీఎస్సెస్ భవనంలో శనివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐటీడీఏల ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఐటీడీఏ తరపున పాల్గొన్న అధికారులు భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళలు, రైతులకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు.

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆధ్వర్యంలో గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను డైరెక్టర్ వమాలి దికాకు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టీసీఆర్‌టీఎన్‌టీ డైరెక్టర్ సమజ్వాల, ములుగు ఐటీడీఏ పీవో దివాకర్ పాల్గొన్నారు. భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, పచ్చళ్ళు, తృణధాన్యాలు, వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో మధ్యవర్తుల సమస్య తగ్గి, గిరిజనులకు నేరుగా లాభాలు చేరుతున్నాయని పేర్కొన్నారు. డైరెక్టర్ వమాలి దికా మాట్లాడుతూ, అడవుల్లో నివసించే గిరిజనులు మార్కెట్ సౌకర్యాల లేమితో ఇబ్బంది పడుతున్నారని, భద్రగిరి మార్ట్ వంటి కార్యక్రమాలు వారికి ఆర్థిక స్వావలంబన కల్పిస్తాయని అన్నారు. ఈ నమూనాను ఇతర ఐటీడీఏలలో కూడా అమలు చేయాలని సూచించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న 14 ఐటీడీఏలు గిరిజన సంక్షేమం కోసం పనిచేస్తున్నాయని, ఇలాంటి మార్ట్‌లు మరిన్ని ప్రాంతాల్లో ప్రారంభిస్తే గిరిజన ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐటీడీఏ పీవోలు, డీటీడీఓలు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపాలి

## ఈ నెల 13వ తేదీన జరగబోవు మహాసభను జయప్రదం చేయండి గోడ ప్రతులు ఆవిష్కరణలో జేఏసీ చైర్మన్ అమర్నేని రామారావు, కన్వీనర్ వెంకట పుల్లయ్య



భద్రాచలం,ఏప్రిల్ 11( ప్రజా ప్రతిభ):

తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాచలం పక్షానఆంధ్రాలో కలపబడిన ఐదు గ్రామపంచాయతీలు కన్నాయిగూడెం, పిచికలపాడు, పురుషోత్త పట్నం, గుండాల, ఎటపాక, సంబంధించిన గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణ- భద్రాచలంలో విలీనం చేయాలని ఈ నెల 13వ తేదీన సోమవారం జరగబోవు మహాసభకు సంబంధించిన గోడ ప్రతులను నేడు భద్రాచలం హరిత టూరిజం నందు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ అమర్నేని రామారావు కన్వీనర్ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ 13వ తారీకు సోమవారం జరగబోవు మహాసభను మేధావులు మహానుభావులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు అన్ని కుల సంఘాలు, గిరిజన ఆదివాసి సంఘ నాయకులు, రాజకీయ నాయకులు పుర ప్రముఖులతో పాటు ఐదు గ్రామపంచాయతీ సర్పంచులు అదేవిధంగా అక్కడి ప్రజలు ఉద్యోగస్తులు అందరు కూడా ఇదే ఆహ్వానంగా భావించి పెద్ద సంఖ్యలో హాజరై దానిని జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీఎస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు సెక్రెటరీ బాలకృష్ణ గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు కామేశ్వరరావు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చల్లగుల్ల నాగేశ్వరరావు, ఎల్ఐసి శ్రీనివాస్ మూర్తి గాంధీ, డాక్టర్ కాంతారావు, ఐదు గ్రామపంచాయతీ సభ్యులు నక్క వెంకన్న, సత్యం వార్డు మెంబర్లు అశోక్ శాంతారావు జగన్మోహన్రావు దత్తాత్రేయ రఘు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహణ

భద్రాచలం, ఏప్రిల్ 11( ప్రజా ప్రతిభ ):



టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం భద్రాచలం ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం టీఎస్ యుటిఎఫ్ డివిజన్ తరపున భద్రాచలం మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకులు పి. విజయబాబు, కొమరం శ్రీనివాస్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం. సత్యనారాయణ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే భారతదేశ సాంస్కృతిక పునర్జీవనానికి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. కుల నిర్మూలన, స్త్రీ విద్యా వ్యాప్తి, మూఢనమ్మకాల నిర్మూలన కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు.జిల్లా కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ, పూలే స్థాపించిన సత్యశోధక సమాజ్ ద్వారా సమతా ధర్మం కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. దళితులు మరియు అణగారిన వర్గాల మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రతి యుటిఎఫ్ కార్యకర్త సామాజిక స్పృహతో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, కోశాధికారి ఎస్. ఆశాలత, ఉపాధ్యక్షుడు కే.ఎం. కరుణకుమార్, ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్ కే. సైదులు, సీనియర్ నాయకులు జి. రామచంద్రరావు, జి. వెంకటేశ్వర్లు, సంస్కృతిక కమిటీ కన్వీనర్ పి. భారతి, బూర్గంపాడు మండల బాధ్యులు రామకృష్ణ, దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు ఏ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీ(ధీ)రుడు బదిలీ

## కానిస్టేబుల్ వీరబాబుకు ఎమ్మెల్యే పాయం సన్మానం

పినపాక నియోజకవర్గం, ఏప్రిల్, 11(ప్రజాప్రతిభ):







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎక్సేంజ్ శాఖలో సుదీర్ఘకాలం పాటు ఎక్సేంజ్ శాఖకు సేవలు అందించిన వీ(ధీ)రుడు అయిన వీరబాబు సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మంకు బదిలీ అయ్యారు. 2014 మార్చి నెలలో ఎక్సేంజ్ ఉద్యోగం పొందిన ఈ వీ(ధీ)రుడు నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి, వీరి స్వస్థలం నెలకొండపల్లి మండల పరిధిలోని గవ్వలగూడెం అనే చిన్నగ్రామం చిన్ననాటి నుండి కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం కొరకు ప్రయత్నాలు చేస్తూ ఈ ఉద్యోగాన్ని దక్కించుకున్నాడు ఈ వీరబాబు. ముందు హైదరాబాదులో ఆరు నెలల ట్రైనింగ్ అనంతరం మొదటగా వైరా పోస్టింగ్ దక్కించుకున్నాడు, అనంతరం సాధారణ బదిలీల్లో భద్రాచలం వచ్చిన ఈ వీరబాబు అనతి కాలంలోనే అటు ప్రజల్లో,ఇటు అధికారుల్లో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నాడు. ఎన్నో స్టింగ్ ఆపరేషన్లు విజయవంతం చేసి తన మార్క్ చూపుకున్నాడు. ఉన్నతాధికారుల సూచనల మేరకు తన వృత్తి మెరుగ్గానే కొనసాగించాడని పేరు, ప్రత్యేక రైడింగ్ లలో గుడుంబా స్థావరాలను గుర్తించడం అక్కడి సామాగ్రి, పానకం ధ్వంసం చేయడం, గుడుంబా,గంజాయి తరలింపు వాహనాలు పట్టుకోవడం తనకు వెన్నెతో పెట్టిన విద్యగా మలచుకున్నాడు. బావితరాల భవిష్యత్తు కొరకు ఇలాంటి ఉద్యోగులు ప్రతి స్టేషన్ కి ఎంతో అవసరం. బూర్గంపహాడ్ ప్రత్యేకం. గుడుంబా తయారీ అమ్మకాలలో బూర్గంపహాడ్ కూడా ఒక ప్రత్యేకమే ఈ మండలం సైతం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ పరిధే, ఈ మండలంలో ఎన్నో వందల పానకం డ్రమ్ములు,గుడుంబా సామాగ్రి,పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు పట్టుకున్న జట్టులో భాగస్వామి ఇతను,ఎన్నో సంవత్సరాలు పనిచేసిన ఈ మండలంలోని అటు ప్రజల్లో,ఇటు నాయకుల్లో నిజాయితీకి నిలువెత్తు రూపం అయ్యారు వీరబాబు ప్రస్తుతం బదిలీ పై వెళ్తున్న వీరబాబును ప్రత్యేకంగా బూర్గంపహాడ్ పిలిచి స్వయంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వీరి ఉద్యోగ నిజాయితీని చెప్పి,వారి చేతుల మీదుగా శాలువా కప్పి సన్మానించారు. మరో జిల్లాలోని స్టేషన్ లో తన స్థానంలో తీసుకున్న బాధ్యతలకు శుభాకాంక్షలు తెలిపి,కొత్త ప్రదేశంలో సైతం ఇలానే ఉన్నత సేవలు అందించాలని, పదోన్నతులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్టు ఎమ్మెల్యే అతనిని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తన అభిమాని బబ్బు,రాయుడు మాట్లాడుతూ వీరబాబు వంటి వారు వారి సేవలతో తన గొప్పతనాన్ని చాటుకున్నారని, వారి కృషి, నిబద్ధత, నేతృత్వ లక్షణాలే ఆయనను ప్రత్యేక స్థానంలో నిలిపాయని, ఆప్కారి శాఖలో ప్రాణాలకు తెగించి రాత్రి పగలు తేడా లేకుండా విధులు సక్రమంగా నిర్వహించే సిబ్బందికి ఇటువంటి చిరు సన్మానాలు, ప్రోత్సహాలు తక్కువేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రజలు వీరబాబు యొక్క బాధ్యతాయుతమైన సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# చర్ల సిహెచ్ సి హాస్పిటల్ సిబ్బంది ప్రతిభకి పట్టాభిషేకం

## - ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం
## - నాణ్యమైన సేవలందించిన వైద్య సిబ్బంది
## - ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ అంకిత్ ఐఏఎస్

పాల్వంచ , ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో చర్ల సిహెచ్ సి హాస్పిటల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రశంసా పత్రాలు సాధించడం విశేషం. డీసీహెచ్ఎస్ డా. జీ. రవి బాబు చర్ల మెడికల్ ఆఫీసర్ సాయి వర్ధన్, ఆర్ఎంఓ రామ్ ప్రసాద్ వైద్యుల ఆధ్వర్యంలో చర్ల సిహెచ్ సి హాస్పిటల్ లో సమయోచిత, నాణ్యమైన వైద్య సేవలు విశేష ప్రతిభ కనబరిచాయి. ఈ కృషికి గుర్తింపుగా జిల్లా స్థాయిలో ప్రశంసా పత్రాలు వరించాయి. భద్రాద్రి జిల్లా పాల్వంచ పెద్దమ్మగుడి కనకదుర్గ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా లో ఉన్న అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. చర్ల సిహెచ్సి హాస్పిటల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు పేసెంట్ కేర్ త్రివేణి, సెక్యూరిటీ దయ కుమార్, స్వీపర్ రూపలత కి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.



## దార్శనికుడు, మార్గదర్శి

# మహాత్మ జ్యోతి రావ్ పూలే

## - వేడుకలో పాల్గొన్న బత్తుల అంజి.
## - కాంగ్రెస్ నాయకులు తాండ్ర ప్రభాకర్



ములకలపల్లి , ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలోని రాజుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిసి నాయకులు ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే రెండు వందల వ జయంతి వేడుకలలో పాల్గొన్న భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి. అనంతరం మాట్లాడుతూ సమానత్వం కోసం నిరంతరం పోరాడిన యోధుడు, విద్యనే ఆయుధంగా మార్చి సామాజిక మార్పుకు నాంది పలికిన మహాత్ముడు జ్యోతిరావ్ పూలే, చదువే సమానత్వానికి ప్రతీక అని నమ్మిన మొదటి తరం విద్యావేత్త, మహిళల అభ్యున్నతి కోసం పాటుపడ్డ స్త్రీవాది, సమాజ హితం కోసం పిల్లల్ని వద్దనుకున్న మానవతావాది, కులం గోడల్ని కుకటివేళ్ళతో పడగొట్టి సమానత్వపు పునాది వేసిన సంస్కర్త, వివక్ష, అసమానతలను రూపుమపటానికి సమానత్వం అనే భావన పరిచయం చేసిన మహోన్నతుడు. సామజిక విప్లవకారుడు, రచయిత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకి నివాళులు అర్పించారు. సమానత్వం, న్యాయం, విద్య అనే విలువలను మన జీవితాల్లో ఆచరిస్తామని సంకల్పిద్దాం. "విద్యతోనే విముక్తి -- సమానత్వంతోనే సమాజ పురోగతి" అనే ఆయన సందేశాన్ని ప్రతి ఒక్కరం ముందుకు తీసుకెళ్దాం, జ్యోతి బా పూలే ఆశయాలు ఎల్లప్పుడూ మనకు మార్గదర్శకంగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, యండి జహీరుద్దీన్, స్థానిక సర్పంచ్ కొర్సా చంద్రలేఖ, జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్, పొగళ్లపల్లి సర్పంచ్ మడకం రవి, వేముల మురళి, పాలకుర్తి సుమిత్, మిర్యాల అవినాష్, కటికనేని ఆదిత్య, మేకల నరేష్, పాత్రికేయులు ఈర్ల రామ్మోహన్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

## - భద్రాద్రి జిల్లా నాయకులు బత్తుల అంజి
## - తాండ్ర ప్రభాకర్ రావు



ములకలపల్లి , ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని జగన్నాథపురం, సీతారాంపురం, కమలాపురం గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సౌజన్యంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు అందజేసిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి, తాండ్ర ప్రభాకర్. ఈ పంపిణీలో జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్, పొగళ్ళపల్లి సర్పంచ్ మడకం రవి, ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యం డి జహీరుద్దీన్, సురభి రాజేష్, వేముల మురళీ, పాలకుర్తి సుమిత్, గుంటూరు కృష్ణ, కటికనేని ఆదిత్య, మేకల నరేష్, పాత్రికేయుడు ఈర్ల రామ్మోహన్ పాల్గొన్నారు.

# త్వరితగతిన పనులు పూర్తి చేయాలి...

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల ను పరిశీలించిన.. జిల్లా కలెక్టర్ అనుదీప్

వైరా ఏప్రిల్ 11 ( ప్రజా ప్రతిభ )

సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఆవరణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ అనుదీ ప్ శనివారం పరిస్థితి నిర్మాణంలో ఉన్న నాలుగు జూనియర్ తొమిది సీనియర్ హాస్టల్ బ్లాకులకు సంబంధించిన పనులను అధికారులతో కలిసి సమీక్షించారు విద్యాసంస్థ భవన నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి చేపట్టాలని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల అధికారులు పాల్గొన్నారు



# మండల వ్యాప్తంగా మండుతున్న ఎండలు

## - నిప్పుల కుంపటిలా మారిన గ్రామాలు, ప్రజలు బెంబేలెత్తే పరిస్థితి













తిరుమలాయపాలెం ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఎండలు రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతూ ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఉదయం తొందరగా మొదలయ్యే ఎండ తీవ్రత మధ్యాహ్నానికి నిప్పుల కుండలా మారుతూ బయట అడుగు పెట్టలేని పరిస్థితిని సృష్టిస్తోంది. గ్రామాలు, వీధులు అన్నీ వేడితో ఉక్కిరిబిక్కిరి అవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, కూలీ పనులు చేసే వారు ఈ ఉష్ణోగ్రతలను తట్టుకోలేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. చెమటలు పట్టడం, తలనొప్పి, నీరసం, సన్ స్ట్రోక్ వంటి సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో ఒక్కో రోజు తాగునీటి కొరత కూడా తీవ్రంగా కనిపిస్తోంది. వేసవి తీవ్రతతో చేతి బోర్లు పనిచేయకపోవటం, వల్ల ప్రజలు తాగునీటి కోసం చాలాదూరం ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామపంచాయతీలు కొన్ని సార్లు సరైన సమయానికి నీటి సరఫరా చేయకపోవడం వల్ల మహిళలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ట్యాంకర్‌ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నప్పటికీ అది సరిపోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేడి గాలులు మండిపోతుండటంతో పశువుల పరిస్థితి కూడా దారుణంగా మారింది. గడ్డి కొరత, నీటి కొరతతో పశువులు బలహీనంగా మారుతున్నాయి. రైతులు తమ పశువులను రక్షించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కొందరు రైతులు పశువులకు నీరు దొరకకపోవడంతో ఒక ఊరు నుంచి మరో ఊరుకు వలసలు వెళ్తున్నాయని రైతులు వెతుకులాటలో పడుతున్నారు. బావులు, చెరువుల దగ్గరకు తీసుకెళ్లాల్సి వస్తోంది. ముందు రోజుల్లో పరిస్థితి మరింత కష్టంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలను కల్పించడం అధికారుల బాధ్యతగా మారింది. ముఖ్యంగా గ్రామపంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు చేపట్టాలి. అవసరమైతే ట్యాంకర్‌ల ద్వారా నీటి సరఫరాను పెంచాలి. బోర్ల మరమ్మత్తులు వెంటనే పూర్తి చేసి పనిచేసేలా చూడాలి. గ్రామాల్లో నీటి నిల్వ ట్యాంకులను శుభ్రపరచి సురక్షిత నీరు అందించాలి.అదేవిధంగా మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో తాత్కాలిక నీడ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. బస్ స్టాప్‌లు, మార్కెట్ ప్రాంతాలు, పాఠశాలల దగ్గర చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలి. పబ్లిక్ ప్రదేశాల్లో వాటర్ కూలర్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఉపశమనం కల్పించవచ్చు. అలాగే వేసవి వేడిని తట్టుకునేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కూడా అవసరం. మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకూడదని, తగినంత నీరు తాగాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని సూచనలు ఇవ్వాలి.గ్రామాల్లో వీధులు కూడా ఎండతో మండిపోతున్నాయి. రోడ్లపై నీరు చల్లడం ద్వారా కొంతమేర వేడి తగ్గించే చర్యలు తీసుకోవచ్చు. చెట్లు లేని ప్రాంతాల్లో మొక్కలు నాటడం, ఇప్పటికే ఉన్న చెట్లను సంరక్షించడం అత్యంత అవసరం. దీర్ఘకాలికంగా చూస్తే పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకోకపోతే ఇలాంటి పరిస్థితులు మరింత తీవ్రమవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.విద్యుత్ సరఫరా కూడా ఈ సమయంలో కీలక అంశంగా మారింది. ఎండ తీవ్రత కారణంగా ఫ్యాన్లు, కూలర్లు, మోటార్లు నిరంతరం ఉపయోగించాల్సి వస్తోంది. అయితే తరచుగా విద్యుత్ అంతరాయం కలగడం వల్ల ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలి. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి.ఆరోగ్య శాఖ కూడా అప్రమత్తంగా ఉండాలి. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు తక్షణ చికిత్స అందించాలి. సన్ స్ట్రోక్ లక్షణాలపై అవగాహన కల్పించి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి. ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది గ్రామాల్లో తిరిగి ప్రజలకు ఎండ దెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తూ తీవ్రమైన ఎండ నుంచి కాపాడుకునే సూచనలు ఇవ్వాలి.మొత్తం మీద మండల వ్యాప్తంగా మండుతున్న ఎండలు ప్రజల జీవనాన్ని కష్టాల్లోకి నెట్టుతున్నాయి. ఈ పరిస్థితులను ఎదుర్కోవాలంటే ప్రజలు, అధికారులు కలిసి పనిచేయాలి. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని అవసరమైన సదుపాయాలు కల్పిస్తే ప్రజలకు కొంతమేర ఉపశమనం లభిస్తుంది. లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని మేధావులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అణగారిన వర్గాలలో వెలుగులు నిండిన

## అక్షర జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

### డీ బీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్



పెన్ పహాడ్, ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ):

అణగారిన వర్గాలలో వెలుగులు నింపిన అక్షర జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని డీ బీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే నాటి సమాజంలో నెలకొన్న కుల వివక్షతను, అంటరానితనాన్ని రూపుమాపేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని, కేవలం మాటలతో సరిపెట్టకుండా ఆచరణలో చూపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గూడపూరి రవి, మోలుగూరి నాగేంద్రబాబు, గండికోట లింగస్వామి, వగ్గు ప్రవీణ్, దండంపెల్లి సైదులు, కంచి మిథున్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ నర్సింగ్ అధికారిగా మొక్క మాధవి

నడిగూడెం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):




సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన మొక్క సత్యనారాయణ, ఉపేంద్రమ్మల కుమార్తె మొక్క మాధవి తెలంగాణ ప్రభుత్వ నర్సింగ్ అధికారిగా ఎంపికై ప్రతిభ చాటారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న మాధవి, ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం గ్రామానికి గర్వకారణంగా మారింది.తన తండ్రి కళ్లలో ఆనందం చూడాలనే లక్ష్యంతో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నానని మాధవి తెలిపారు. నిరంతర శ్రమ, పట్టుదలే తన విజయానికి కారణమని ఆమె పేర్కొన్నారు. తన విజయానికి సహకరించిన గురువులు, తల్లిదండ్రులు, స్నేహితులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మాధవి మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

## సన్ షైన్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే







చండూరు, ఏప్రిల్ 11( ప్రజా ప్రతిభ):

చండూరు మున్సిపాలిటీ లోని సన్ షైన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న , ప్రీ ప్రైమరీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రైమరీ విద్యాభ్యాసాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కాబోతుంది కావున వారు ప్రైమరీ విద్యా స్థాయిలోనే క్రమశిక్షణ ఆలోచన విధానం నడవడిక అదేవిధంగా చదువులోనూ ముందంజలో ఉంటూ సన్ షైన్ పాఠశాల యొక్క పేరును దినదినాభివృద్ధి చేయాలని అదేవిధంగా వారి తల్లిదండ్రుల యొక్క ఆశయాలను అందుకోవాలని అన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ ద్వారా ఒక నూతన ఒరవడిని సృష్టించి విద్యార్థుల యొక్క భవిష్యత్తు నిర్మాణం గురించి వారికి వివరించడం జరిగింది. భావి భారత ఉత్తమ పౌరులుగా పేరు ప్రఖ్యాతులు పొందాలంటే ఇప్పటినుండే పట్టుదలగా అనుకున్నది సాధించడం కోసం కష్టపడాలని నిరంతరం మన లక్ష్యాన్ని చేరుకోవడానికి కావలసిన అవగాహనను పెంపొందించుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో చేరిన తొలినాలలో భయంగా ఉన్న ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ భయాన్ని నిర్భయంగా మార్చుకొని భవిష్యత్తు నిర్మాణం కోసం కరస్పాండెంట్ కోడి వెంకన్న సూచనలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. అదేవిధంగా మా ప్రీ ప్రైమరీ విద్యను మధుర జ్ఞాపకాలతో పూర్తిచేసే విధంగా సహకరించిన టీచర్లకు కరస్పాండెంట్ కి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న , ప్రిన్సిపాల్ రవికాంత్ కార్యక్రమ నిర్వాహకులు రమేష్ సార్, లతీఫ్ పాషా , ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.

### స్కూల్ యూనిఫామ్ పేరుతో భారీ

## దోపిడికి పాల్పడుతున్న రాందేవ్ ఫ్యాషన్స్

**అశ్వాపురం మండలంలో అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్ యూనిఫామ్ పై బారి దోపిడి**

**మేము చెప్పిందే రేటు తీసుకుంటే తీసుకోండి లేదంటే వదిలేసి వెళ్లండి మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు, అంతా మా ఇష్టం**

**యూనిఫామ్ మా దగ్గర తప్ప ఎక్కడ దొరకదు,మీకు మేమే దిక్కు అంటున్న రాందేవ్ ఫ్యాషన్స్**

అశ్వాపురం - ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)




మండల పరిధిలోని రాందేవ్ ఫ్యాషన్స్ , స్కూల్ యూనిఫామ్ పేరు తో వినియోగదారుల నుండి భారీ గా డబ్బులు వసూలు చేస్తుంది. అశ్వాపురం మండలంలో గౌతమి నగర్ కాలనీలో జూజుజూ సెంట్రల్ స్కూల్ కి సంబంధించిన యూనిఫామ్ ఒక రాందేవ్ ఫ్యాషన్ షాపులో నే దొరకడం ఒక అనుమానానికి దారితీస్తుంది. ఏది ఏమైనా రాందేవ్ ఫ్యాషన్స్ బట్టల షాప్ యాజమాన్యం ఇదే అరుదుగా భావించి ఎక్కడ యూనిఫామ్ దొరకపోవడం దీన్ని అలుసుగా తీసుకొని వాళ్ళు చెప్పిందే రేటు అనే విధంగా పిల్లల తల్లి తండ్రుల దగ్గర నుంచి అధిక రేట్లు వేసి వసూళ్ళకి పాల్పడుతున్నారు ఇది ఇలా ఉండగా ఎవరైనా రేట్లపై ప్రశ్నిస్తే ఇష్టం ఉంటే తీసుకోండి లేకపోతే లేదంటూ వినియోగదారుడి తో దురుసుగా ప్రవర్తిస్తూ,ఈ అశ్వాపురం లో నాన్ బ్రాండెడ్ టీ షర్ట్ అయిన మేము చెప్పిందే ఫైనల్ రేటు అని, మమ్మల్ని ఈ అశ్వాపురం లో ప్రశ్నించే వారు ఎవరూలేరనీ,మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని,బిల్లు పై కూడా నాన్ బ్రాండెడ్ అని రాసి ఇస్తాం మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి అని అంటున్నారు,ఇకనైనా సంబంధిత అధికారులు ఈ షాప్ పై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

### జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కమిటీ సభ్యులను సన్మానించిన సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ):

జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో గల వైట్ హౌస్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు,నూతన కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేసే జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని అందజేయాలని కోరారు. గతంలో మీడియా సంస్థలు, జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉండేవారని, నేడు ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి వ్యక్తి జర్నలిస్టుగా కొనసాగుతున్న పరిస్థితి ఏర్పడిందనీ, జర్నలిజం నేడు ప్రమాదంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలైన ఇండ్లు, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి శంకుస్థాపన చేసిన స్థలాన్ని పరిశీలించి, స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు మీద ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించేందుకు కూడా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తో పాటు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు లింగాల సాయిబాబా, జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీరాముల కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు గూడపూరి ప్రభాకర్, దోసపాటి అజయ్ గౌడ్, చివ్వేంల మండల అధ్యక్షులు కొంగల సతీష్, సభ్యులు ఎల్. నాగరాజు, ఏ. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

# మహిళా విద్యకు మార్గదర్శి జ్యోతిబా పూలే

**నడిగూడెం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**





బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేసి, మహిళా విద్యాభివృద్ధికి దారితీసిన మహనీయుడు జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ పేర్కొన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో చేయూత ఫౌండేషన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ, జ్యోతిబా పూలే అంటరానితనం, కులవివక్ష నిర్మూలనకు అహర్నిశలు శ్రమించి, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని అన్నారు. 1873 సెప్టెంబర్ 24న స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ద్వారా దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు సాధించేందుకు పూలే చేసిన కృషిఅపారమని తెలిపారు. అన్ని మతాలు, కులాలకు చెందిన ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన గొప్ప సంస్కర్తగా ఆయన నిలిచారని కొనియాడారు. జ్యోతిబా పూలే ఆశయాలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఆయన త్యాగాలను స్మరించుకుని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేకల వీరబాబు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, నడిగూడెం గ్రామ ఉపసర్పంచ్ ఏలుగురి నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, బోనగిరి ఉపేందర్, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు కత్తి వెంకటేశ్వర్లు, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, మాతంగి ఏసుబాబు, కాసాని శివకృష్ణ, పాతకోట్ల శ్రీను, దున్న ప్రదీప్, దున్న రాజు, రాజుల గురుస్వామి, మేకల వీరేష్, పల్లపు శ్రీను, కుంభజడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన సమితి చౌటుప్పల్



**చౌటుప్పల్,ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ)**

ఈరోజు హిందూ సమ్మేళన సమితి కార్యవర్గ సమావేశం హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు కేవీపీ కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రీయ స్వయం సేవ సంఘం ప్రచారక్ కృష్ణయ్య జి మాట్లాడుతూ..... ఈనెల 19న తేదీన జరగనున్న చౌటుప్పల్ ఉప మండల సాయి హిందూ సమ్మేళన కార్యక్రమంలో విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంకొరకుజాబ్ 51 మందితో కూడియున్న హిందూ సమ్మేళ సమితిని ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం బ్రోచర్ విడుదల చేయడమైనది. కార్యక్రమవేదిక నిర్వహణ నిర్వాహన అంశాలు చర్చించడం అయినది.

ఈ కార్యక్రమంలో హిందూ సమ్మిన సమితి ప్రధాన కార్యదర్శి కొసనం రాంరెడ్డి, కోశాధికారి కర్నాటి శ్రీనివాసు మరియు 48 మంది కార్యవర్గంలో పాల్గొన్నారు....

## కొండమల్లేపల్లిలో చలివేంద్రం

# ఏర్పాటు చేయడం అభినందనీయం

## సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

కెఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం కెఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలో చలివేంద్రం మజ్జిగ ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు కెఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదు రోడ్డులోని పసునూరి రంగారెడ్డి కాంప్లెక్స్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం చౌరస్తా కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు ప్రయాణికులు డ్రైవర్లు వ్యాపారులు వచ్చిపోతుంటారని రద్దీగా ఉండే కొండమల్లేపల్లి పట్టణంలో వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి వేల మందికి మజ్జిగ అందించడం అభినందించదగ్గ విషయం అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే సేవా సంస్థలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు ఈ సందర్భంగా కెఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ దాతలం2 సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు ఈ సందర్భంగా సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మా వెంకటయ్య ఏరుకొండ రాము కూన బానుచందర్ ఉప్పలపల్లి జితేందర్ యాదవ్ ముచ్చర్ల కర్ణాకర్ ఊరే నరేష్ అందుగుల వెంకటేష్ పి సైదులు దండు రవికుమార్ బొడ్డుపల్లి మల్లికార్జున్ పొగాకు మల్లేష్ యాదవ్ పిల్లి కృష్ణ యాదవ్ సదానంద్ విప్పలపల్లి నరేష్ సురేందర్ రెడ్డి అలుగుబెల్లి నాగార్జున రెడ్డి అలంపల్లి విజయ్ అందుగుల పరమేష్ వసుకుల యాదయ్య కాశయ్య కొండయ్య తదితరులు పాల్గొన్నారు




## సమస్తాన్,లో ఘనంగా

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### బీసీ సంక్షేమ సంఘంమండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్



**చౌటుప్పల్,ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ)**

సంస్థాన్. నారాయణపురం మండలం కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే199వజయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం బీసీ యోజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఆయన సమాజా సంస్కరణ పట్ల చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ,బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఉప్పరగోని రాజు,స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,గజం అనిత,సత్యనారాయణ,మల్లారెడ్డి గూడెం సర్పంచ్ అన్న మల్లేశం,చెరుకుపల్లి వీరయ్య,ఉప సర్పంచులు ఎలిజాల శీను,బండమీది కిరణ్,వార్డు సభ్యులు,దొంతగోని అమరేందర్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా మార్కండేయ,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు గూడ పవన్,గంజి వెంకటేశం,బీసీ నాయకులు,కొప్పు రామకృష్ణ,కొత్త భాను తదితరు పాల్గొన్నారు...

# గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే

**చౌటుప్పల్ ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ)**

భారతీయ దేశంలో అతుకపోయిన సాంఘిక దురాచారాలపై జీవితాంతం అవిశ్రాంత యుద్ధం చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. నేడు జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండు ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోయ లింగస్వామి మాట్లాడుతూ....ఆనాడు సమాజంలో ఉన్న సతీసహగమనం,బాల్య వివాహ వ్యవస్థ,కుల వ్యవస్థ లాంటి సామాజిక రుక్మతులపై అవిశ్రాంత పోరాటం చేసిన గొప్ప విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. అక్షరాన్ని ఆయుధంగా మార్చుకొని ఆధిపత్యబ్రాహ్మణవాదంపై దానికి బానిసలు అవుతున్న వారిపై గులాం గిరి పేరుతో అక్షర యుద్ధం చేసిన గొప్ప మహానుభావుడని ఆయన అన్నారు చదివే దళిత బహుజనుల మరియు శ్రీ తలరాతను మార్చుతుందని నమ్మి దాన్ని ఆచరణలో పెట్టిన గొప్ప ఆచరణశీలి ఆయన అన్నారు. తన జీవితసహచరి సావిత్రిబాయి పూలేను చదువు నేర్పించి ఆమెను భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మలిచిన మహాత్ముడు ఆయన అన్నారు. బాలికల చదువు కోసం అనేక పాఠశాలను ఏర్పాటు చేసి మహిళల అభ్యున్నతికి కృషి చేశాడు అన్నారు. నేడు దళిత బహుజన మరియు స్త్రీలు అనుభవిస్తున్న స్వేచ్ఛ హక్కులు ఆ మహనీయుల కృషివలన ఆయన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచంద్రం,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్,మహాజన్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతల సాయిలు,సామాజిక ఉద్యమకారుడు కట్టెలు లింగస్వామి,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు సుక్క అర్జున్,మాదిగ జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఎర్ర గౌతం,ఎమ్మార్పీఎస్ నాయకులు బద్రి గాలయ్య,బద్రిరాజు, పెరియార్,ముత్యాల్,గణేష్,బోయ అంబేద్కర్,తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే వారి జయంతి

## సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన

### చైర్ పర్సన్ మోదుగాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్,ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ)**

ఈరోజు చౌటుప్పల్ పురపాలక కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వారు మాట్లాడుతూ... అణగారిని వర్గాలకు అండగా నిలిచిన మహానుభావుడు మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిరావు పూలే వారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,పురపాలక సిబ్బంది,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..ద

# మాజీ సర్పంచ్ మార్తి ముత్తమ్మ మృతి

**నడిగూడెం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మార్తి ముత్తమ్మ శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మరణం గ్రామంలో విషాదాన్ని నింపింది. ముత్తమ్మ గ్రామ అభివృద్ధికి కృషి చేసిన నాయకురాలిగా గుర్తింపు పొందారు. ఆమె భర్త మార్తి గురువయ్య గతంలో జెడ్పిటిసి సభ్యునిగా పనిచేస్తూ కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. కుటుంబం రాజకీయ రంగంలో విశేషంగా పేరు గాంచింది. ఆమె కుమారుడు మార్తి ఉపేందర్ మాజీ జెడ్పిటిసిగా ప్రజాసేవలో కొనసాగుతున్నారు. ముత్తమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ ఉండగా, శనివారం తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న వెంటనే మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు ఆమె నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ దేవ బత్తిని సురేష్ ప్రసాద్, తెల్లబల్లి మాజీ సర్పంచ్ వెంకట నరసయ్య, మాజీ ఎంపీటీసీ నలమాడ నారాయణరావు, అనంతుల ఆంజనేయులు, పోటు ప్రసాద్, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, మహేశ్వర రెడ్డి, లింగారెడ్డి, ప్రవీణ్ కుమార్, యండి అఫ్జల్, ఏకో నారాయణ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ముత్తమ్మ గారికి కన్నీటి నివాళులు అర్పించారు. ముత్తమ్మ మరణంతో గ్రామంలో ఒక సేవాభావి నాయకురాలిని కోల్పోయామని స్థానికులు ఆవేదన వ్యక్త పరిచారు.




## ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**మాడుగులపల్లి ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**



మాడుగులపల్లి మండల కేంద్రంలో నీ తాసిల్దార్ కార్యాలయంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేసి, మహిళా విద్యాభివృద్ధికి దారితీసిన మహనీయుడు జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీటీ సైదులు,ఆర్ఐ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ రవితేజ, జానయ్య, ఉపేందర్, రికార్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి, జిపిఓ లు. శ్రీను, సతీష్ రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన ఘనుడు జ్యోతిరావు పూలే

**. టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి**



నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా టీఎన్జీవోస్ నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లోని పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం, యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ సాధన కోసం కృషి చేసిన ఆశాజ్యోతి పూలే అన్నారు. భారతదేశంలో స్త్రీ విద్యావ్యాప్తికై విశేషమైన కృషి చేసారన్నారు.వివక్షతను మరియు అన్యాయాలు రూపుమాపడానికి తన జీవితాన్ని ధారబోసిన మహాత్ముడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి,నాయకులు సైదులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.ధ


# సమ సమాజ నిర్మాత జ్యోతిరావు పూలే బడుగుల ఆశాజ్యోతి : కేశవులు



నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ బొమ్మరబోయిన కేశవులు ఆధ్వర్యంలో నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లోని పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ కేశవులు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ సాధన కోసం కృషి చేసిన ఆశాజ్యోతి పూలే అన్నారు. భారతదేశంలో స్త్రీ విద్యావ్యాప్తికై విశేషమైన కృషి చేసారన్నారు.వివక్షతను మరియు అన్యాయాలు రూపుమాపడానికి తన జీవితాన్ని ధారబోసిన మహాత్ముడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నోముల క్రాంతియాదవ్, మేడి యాదయ్య,మర్రి గణేష్, మహేందర్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం




తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 11, (ప్రజా ప్రతిభ):

ఆనాటి కాలంలో మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని బిసి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెదగాని సోమయ్య అన్నారు. శనివారం జ్యోతిరావు పూలే జయంతి సందర్బంగా తొర్రూరు బస్టాండ్ ఆవరణలో డిపో ఎస్టిఐ జి రజిత రెడ్డితో కలిసి జ్యోతిరావు పూలే ఫోటో ఆవిష్కరించి నివాళులు అర్పించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలలపై పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే అని, అలాంటి మహనీయుడి ఆశ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు చదువు నేర్పిస్తే సమాజం బాగుంటుందని భావించి తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించారన్నారు.ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఎస్. మల్లికార్జున్,బస్టాండ్ కంట్రోల్ ఎం.సురేష్ బాబు,బీసీ వెల్ఫేర్ డిపో అధ్యక్షులు జి.శ్రీలత, డిపో కార్యదర్శి ఎస్ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.యాకన్న, పి.సుధీర్, కొండ బత్తుల శ్రీను, ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్. సప్న, జె.మాధవి, ఎస్.రాజేశ్వరి, కె.రాధిక,పి. కొమురవెల్లి,చీఫ్ అడ్వైజర్లు ఎం.శంకర్, ఎంకే రావు, దీకొండ వెంకటయ్య, జి.రమేష్, టి.రవీందర్, జి.యాకన్న, గ్యారేజ్ సెక్రెటరీ గట్టు భాస్కర్, మీడియా ఇంచార్జ్ మారపెల్లి గోపి,అడిషనల్ సెక్రటరీ ధనంజయ, వరంగల్ రీజియన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ వనిజ, చీఫ్ హార్డ్వేర్ ఎస్ నాగేశ్వరరావు, టి.రవీందర్, వడ్లకొండ వెంకటేశ్వర్లు, వై. రామ్మూర్తి, పి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.ధ

# సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**- ఘన నివాళి.**



తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 11,(ప్రజా ప్రతిభ):

తొర్రూరు మండలం హరిపిరాల గ్రాము సర్పంచ్ చెంచర్ల స్వాతి మరియు వార్డ్ నెంబర్లు, అంగన్వాడి టీచర్స్, డీలర్, మరియు ఆశ వర్కర్లు, శనివారం రోజున అక్షర రూపం దాల్చిన సామాజిక చైతన్యం మహాత్మా పూలే నేడు భారత దేశ సామాజిక విప్లవ పితామహుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు మరియు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.

# పత్తేపురంలో 'బాల వికాస' ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 11, (ప్రజా ప్రతిభ):

పత్తేపురం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని బాటసారుల, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పత్తేపురం గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి ప్రారంభించారు.సర్పంచ్ బాటసారులకు ఊరటఈ సందర్భంగా సర్పంచ్ మాధవరెడ్డి మాట్లాడుతూ... ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రానున్న మూడు నెలల పాటు ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంటుందని తెలుపుతూ, ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టిన బాల వికాస సంస్థకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నీటి దాతకు అభినందనలుచలివేంద్రానికి అవసరమైన నీటిని మూడు నెలల పాటు సరఫరా చేసేందుకు ముందుకు వచ్చిన దాత దాసరి సాగర్ ఉదారతను సర్పంచ్ కొనియాడారు. ప్రజల దాహార్తిని తీర్చే క్రమంలో ఆయన సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.పాల్గొన్న ముఖ్యులుఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు మరియు బాల వికాస ప్రతినిధులు పాల్గొన్నారుబాల వికాస సెంటర్ మేనేజర్ వై. రమ, మెయిన్ కోఆర్డినేటర్ ఎం. రమ, కోఆర్డినేటర్ ఎం. సరిత. గ్రామ ప్రతినిధులు ఉప సర్పంచ్ సతీష్, వివిధ వార్డుల మెంబర్లు. బాల వికాస మహిళలు మహేంద్ర, పద్మ మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వైఫల్యాలనుండి విజయాలు వెతుక్కోవాలి

**విద్యార్థులు ఇప్పటినుండే పోటీపరీక్షలకు సన్నద్ధం అవ్వండి ,**

**మంచి లక్ష్యంతో ముందుకెళ్తేనే సమాజంలో గుర్తింపు ,**

**నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు .**




మహబూబాబాద్ ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

శనివారం మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక నలంద డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ప్రిన్సిపల్ వై కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన స్థానిక గంగపుత్ర భవన్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ శ్రీ నూకల రంగారెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివితే విజయం తథ్యం సమాజంలో తల్లిదండ్రుల కలలు నిజం చేయాలంటే పోటీపడి చదవాల్సిందే అన్నారు.మరొక అతిథి ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్లా నాయక్ మాట్లాడుతూ డిగ్రీ అనేది విద్యార్థుల భవిష్యత్తును మలుపు



తిప్పేదని ఐదు సంవత్సరాలు కష్టపడితే ప్రభుత్వ ఉద్యోగం సాధించి అటు సమాజానికి ఇటు కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తేవడమే కాక 50 సంవత్సరాలు మీరంతా సుఖంగా జీవిస్తారని అన్నారు.కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ఉన్నాయని పక్కా ప్రణాళికతో ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఎక్కువ డిస్టింక్షన్లు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని అన్నారు.కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్ డోలి సాధన నలంద జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం మరియు పిల్లి సుధాకర్ బుర్ర గోవర్ధన్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు నరేందర్ డిగ్రీ జూనియర్ పారామెడికల్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు సమావేశానంతరం నలంద డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడిన ముగ్గురు పూర్వ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ చైర్మన్ వారిని ఘనంగా సత్కరించారు వీరి విజయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు .అలాగే సమావేశానంతరం విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# మహబూబాబాద్‌లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మహబూబాబాద్ ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

మహానీయ సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ గ మాట్లాడుతూ,జ్యోతిరావు పూలే మహిళల విద్య కోసం పోరాడిన మహనీయుడు అని, కుల మత భేదాలు లేకుండా సమానత్వం కోసం నిరంతరం కృషి



చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ సోమయ్య కౌన్సిలర్లు దిలీప్ సరీత మాధవి అరుణ పిల్లి సుధాకర్ అజ్మీర సురేష్ కుల సంఘాల నాయకులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచల తలంబ్రాలు, గోటి తలంబ్రాలు కళ్యానానికి అందజేత

**500యేండ్ల చరిత్ర కళ్యానానికి తలంబ్రాలు అందించే కృషి అమోఘం**

**గజ్వేల్ ఏసీపీ నర్సింలు**

**తలంబ్రాలలో రామకోటి రామరాజు రామభక్తి అభినందనీయం**

గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):

భద్రాచలంలో శ్రీరామనవమి కళ్యాణం తర్వాత 15రోజులకు భద్రాచల తలంబ్రాలతో కల్యాణవడం ఆనాటి నుండి వస్తున్న సాంప్రదాయం. గత మూడు సంవత్సరాలనుండి గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ముత్యాల తలంబ్రాలు, గోటి తలంబ్రాలు అందించి రామభక్తిని చాటుకుంటున్నాడు. శనివారం జరిగే సీతారాముల కళ్యానానికి గజ్వేల్ ఏసీపీ నర్సింలు చేతుల మీదుగా రామాలయం అధ్యక్షులు కాల్వ శ్రీధర్ కు 11కిలోల ముత్యాల తలంబ్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ 500యేండ్ల చరిత్ర కలిగిన గజ్వేల్ రామాలయానికి రామకోటి రామరాజు దంపతులు తలంబ్రాలు భద్రాచలం నుండి తీసుకొచ్చి అందించి నాటి చరిత్రను సువర్ణఅక్షరాలతో లిఖించారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్ష అద్భుతంగా నిర్వహించారన్నారు. తలంబ్రాలను దేవాలయం చుట్టూ బాజా బజంత్రిలతో భగన్నామ స్మరణతో ఊరేగింపు తీసి దేవాలయంలో అందజేశారు గజ్వేల్ సి.ఐ రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు నరేష్ బాబు, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు





# అక్షరాస్యతకు జ్యోతిబా పూలే ఎనలేని కృషి

## -సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ..





బయ్యారం,ప్రజా ప్రతిభ, ఏప్రిల్ 11.

మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని జగ్గుతండా సర్పంచ్ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ అన్నారు. జ్యోతి బా పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం పంచాయతీలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ మాట్లాడుతూ... మహిళల కోసం సతీ మణి సావిత్రి భాయి పూలే తో కలిసి మొట్ట మొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవి తాన్ని అంకితం చేసిన మహాయోధుడు అని తెలిపారు. ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవని పేర్కొన్నారు. అణగారి న వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో సత్యశోధ కు సమాజా న్ని స్థాపించారని గుర్తు చేశారు. ఒక మహాను భావుడిని గుర్తు చేసు కోవడం మాత్రమే కాద ని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి,వార్డు సభ్యులు వట్టం సావిత్రి,కంద్రాతి యాకేష్,ఈసం పావని,మక్కల దుర్గారావు,తేజావత్ రాఘవేంద్ర,గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు,బీసీ సంఘాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామాలయంలో రామకోటి ప్రారంభం

బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 11.



బయ్యారం మండల కేంద్రంలోనీ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో రామకోటి ప్రారంభం రాయడం మొదలైందని ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు శనివారం తెలిపారు. ఈ రామ కోటి రాయాలనుకునే ఆలయానికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. రామ రామ అని కోటి సార్లు రాయడాన్నే "రామకోటి" అంటారని, ఈ రెండక్షరాల నామం రాయడం వల్ల ఎన్నో జన్మల పుణ్యం కలుగుతుంది అర్చకులు తెలిపారు. రామకోటి రాయడం ముక్కోటి ఏకాదశి, ప్రతి నెలలో వచ్చే పునర్వసు నక్షత్రం, ఏకాదశి, పౌర్ణమి లేదా మంగళ, గురువారాల్లో, కార్తీక మాసం, మాఘ మాసం, వైశాఖ మాసాల్లోని ముఖ్యమైన రోజుల్లో రామకోటి రాయడం మొదలుపెట్టే విశేష ఫలాలు అందుతాయని సుదర్శన చార్యులు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో కూర్చుని మూడు సార్లు రామా రామా రామా అని నాలుగోసారి రామ అని రాయవలెను, మనసులో ఎటువంటి ఇతర విషయాలు గుర్తుకు రాకుండా రాముని గురించి ఎక్కువగా ఆలోచిస్తూ, రామనామం రాయాలని,రామకోటి పూర్తయ్యేంతవరకు ఆ రామకోటి పుస్తకాలు పూజామందిరంలో ఉంచాలి. రామకోటి పూర్తయిన తర్వాత ఆ పుస్తకాలను పట్టుకుని వెళ్ళి అయోధ్య రామ మందిరంలో సమర్పిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లా వెంటటేశ్వరరావు,పెద్దినేని వెంటటేశ్వరరావు,బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పైలా వాసుదేవరావు, కానూరి

# తాత ఆశయ సాధనకు ఉద్యమిద్దాం

ప్రజల కోసం పోరాడిన మహనీయుల జ్ఞాపకార్థం నివాళులు.

కళ, పోరాట స్ఫూర్తికి ప్రతీకలు పైలా వాసుదేవరావు, కానూరి తాత.

విప్లవ స్ఫూర్తిని కొనసాగిద్దాం:

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోకన్న



మహబబూబాద్ ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో విప్లవ నాయకులు కామ్రేడ్ పైలా వాసుదేవరావు 16వ వర్ధంతి, అరుణోదయ వ్యవస్థాపకులు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (తాత) 11వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభంలో నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా మాట్లాడుతూ,శ్రీకాకుళం గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన పైలా వాసుదేవరావు పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతూ ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (తాత) గురించి మాట్లాడుతూ, ప్రజా సాంస్కృతిక రంగంలో ఆయన చేసిన సేవలు అపూర్వమని తెలిపారు. తన కలం, గళం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిన గొప్ప కవి, రచయితగా ఆయన నిలిచారని చెప్పారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో కళా ప్రదర్శనలు, పాటలు, నాటకాల ద్వారా ప్రజలలో అవగాహన పెంచి ఉద్యమాలకు బలం చేకూర్చారని వివరించారు. కళ కళ కోసం కాదు, కళ ప్రజల కోసమే అన్న భావనతో వందలాది కళాకారులను తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తిగా ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పోమ్మయ్య మాట్లాడుతూ, పైలా వాసుదేవరావు, కానూరివెంకటేశ్వరరావు (తాత)ల త్యాగాలు, పట్టుదల నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి ఆశయ సాధన కోసం ఉద్యమాలు మరింత బలంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శారు కవిత, రాష్ట్ర నాయకురాలు భాగ్యలక్ష్మి, పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర నాయకుడు బానోత్ దేవేందర్ పివైఎల్ నాయకుడు గుగులోతు గణేష్, ఏఐకేఎంఎస్ నాయకుడు దేవరపల్లి నర్సిరెడ్డి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు

# లేకుండా కొనుగోలు నిర్వహించి ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్,

మహబూబాబాద్ ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీని కలెక్టర్ సందర్శించారు,మార్కెట్ కు వచ్చిన మొక్కజొన్న లను వెంట వెంటనే కొనుగోలు చేసి తరలించాలని, రైతుకు సంబంధించి వివరాలను మార్కెడ్ సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు,మార్కెట్లో అంతర్గత సిబ్బందిని హమాలీలను పెంచుకొని కాంటాలను చేసి లోడింగ్ చేయాలని, అవసరం ఉన్న చోట మక్కల కొనుగోళ్ల కేంద్రాలకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని సూచించారు,కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారని సరిత, స్థానిక తహసిల్దార్ జి. వివేక్, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ సెక్రటరీ మార్క్ హెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## తొర్రూరులో ఘనంగా మహాత్మా

# జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

పూలే ఆశయాలను కొనసాగిద్దాం హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్

ఆటో కార్మికులకు మరియు మున్సిపాలిటీ కార్మికులకు పండ్లు పంపిణీ



తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 11, ( ప్రజా ప్రతిభ):

తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రముఖ సంఘసంస్కర్త, సామాజికవేత్త మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్, మండల అధ్యక్షుడు కొండ్లె ఉమేష్, సభ్యులు కుంభం మహేష్ కుమార్ గౌడ్, మహంకాళి మల్లేష్, అనిల్, రామరాజు, మరియు మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు. పూలే బాటలో నడిచి సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

## -సర్పంచ్ సరస్వతి రాందాస్ నాయక్




బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 11.

సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ అన్నారు. జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగా సింగారం పంచాయతి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సరస్వతి రాందాస్ మాట్లాడుతూ సామజిక చైతన్యం కోసం పూలే చేసిన సేవలు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనీషా అశోక్,బాధవత్ లల్యా నాయక్, గుగులోత్ బద్రు నాయక్,గ్రామ నాయకులు చెరుకుపల్లి రవి, గుగులోత్ మహేష్ నాయక్,గుగులోత్ వెంకటేష్,గుగులోత్ వీరన్న,గుగులోత్ సురేష్,బానోత్ శంకర్, బాబురావు,వంశీ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మగడ్డ మల్లికార్జున్ కుటుంబాన్ని

# పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే





బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 11.

నిమ్మగడ్డ మల్లికార్జున్ చిన్న కుమార్తె కొంగర నర్మద గత కొద్దిరోజుల క్రితం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ తో కలిసి శనివారం హైదరాబాద్ మియాపూర్ లోని నిమ్మగడ్డ మల్లికార్జున్ స్వగృహానికి వెళ్లి శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని,తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. నర్మద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ చైర్మన్ రాంబాబు,ఉప సర్పంచ్ రావు వీరభద్రరావు,ఎమ్మెల్యే పిఆర్ఓ రాజేష్,నిమ్మగడ్డ రాంబాబు,పెండ్యాల బ్రహ్మయ్య,రాము, పెండ్యాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన పెద్దినేని



బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 11.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సమానత్వం, విద్యా విస్తరణ, మహిళల సాధికారత కోసం పూలే చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దినేని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 11.

బయ్యారం మండలం నర్సాతండా గ్రామపంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నర్సతండలో ప్రధానోపాధ్యాయులు భావ్ సింగ్ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త, సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు ఉద్యమకారుల త్యాగాలను తెలియజేస్తూ వారి పోరాటలను స్ఫూర్తిగా తీసుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, అంగన్వాడీ టీచర్ సుమిత్ర, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి




బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 11.

ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని,గోవధను అంతం చేయాలని, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ప్రతి సంవత్సరం గో గౌరవ దినోత్సవం నిర్వహించి జాతీయ స్థాయిలో గౌరవం ఇవ్వాలని గో మాత గౌరవ ప్రచార యాత్ర నిర్వాహకులు కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 27న జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల శ్రీనివాస్ రావు,కురియాల చంద్రయ్య,అడపు జై,నరేష్,పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రనగర్ కాలినీలో కొత్త బోర్ ప్రారంభం

గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):



పాములపర్తి గ్రామమంలో నీటి ఎద్దడిని తగ్గించటానికి ఇంద్రనగర్ కాలినీలో శనివారం కొత్త బోర్ ప్రారంభించిన సర్పంచ్ దుబ్బసి భవాని బాలకిషన్,మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్. వారితోపాటు కార్యక్రమంలో వార్డు మెబార్స్ మ్యాకల శ్రీనివాస్,నీరుడు రాజు,చెక్కల వరలక్ష్మి స్వామి,తాడూరి నవనీతలక్ష్మణ్ గౌడ్,చిన్న బోయిని మల్లేశం,దండు కరుణాకర్,కొండని లక్ష్మి నరేష్,కాలనీ వాసులు చెక్కల బాల్ నర్సు,కనకయ్య,అశోక్ మల్లేష్,శివ,కిష్టయ్య,కృష్ణ, నర్సింలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా ఎంపీ యుపిఎస్ , శివార్ వెంకటాపూర్

## పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మర్కుక్ మండలంలోని ఎంపీ యుపిఎస్ శివార్ వెంకటాపూర్ పాఠశాలలో విద్యార్థుల కోసం సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ 320-డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ 320- డి గవర్నర్ ఎల్ ఎన్ ఏ. అమర్నాథ్ రావు , గవర్నర్ (ఎలెక్ట్)ఎల్ ఎన్ ఎం. విజయలక్ష్మి , రీజన్ చైర్‌పర్సన్ కె. కమలాకర్ రెడ్డి , లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మైత్రి అధ్యక్షుడు ఎల్ ఎన్ ఎం . రమణారావు . అలాగే పి ఆర్ టి యూ మార్కుక్ మండల అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్ రావు , లయన్స్ క్లబ్ కార్యదర్శి పి. రామచంద్ర రెడ్డి , ఈ. నర్సింహారెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు గ్లూకోండి ప్యాకెట్లు మరియు డాబర్ రెడ్ టూత్‌పేస్ట్ బాక్సులను శివా వెంకటాపూర్ పాఠశాల విద్యార్థులతో పాటు మండలంలోని వివిధ పాఠశాలలకు పంపిణీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, శుభ్రత పట్ల అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించబడింది. మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ, విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు కొత్త నరేందర్ రెడ్డి పిఆర్టియు మార్కుక్ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ , సృజన మేడం మధు ,పద్మజ, మహేశ్వరి, శిరీష, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### ఉపాధ్యాయ ప్రశిక్షణలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్





మద్దూరు ఏప్రిల్ 11, ప్రజా ప్రతిభ/జాకబ్,

మద్దూరు మండల కేంద్రంలో జరిగిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ 2026 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ నాయక్ మాట్లాడుతూ బిజెపిని సంస్థగతంగా మద్దూరు మండలంలో ప్రతి బూతుకు విస్తరించాలని బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఎండగడుతూ ఎమ్మార్వో ఎంపీడీవో ఆఫీసుల ముందు ధర్నాలు చేపట్టాలని అన్నారు. ప్రజా సమస్యల పైన వీధి పోరాటాలు చేయాలని రాబోవు స్థానిక ఎన్నికల్లో మద్దూరు మండలం పైన బిజెపి జెండా ఎగర వేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచారు. అదేవిధంగా ఈకార్యక్రమానికి అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు భారతీయ జనతా పార్టీలో గుర్తింపు ఉంటుందని సాధారణ కార్యకర్త కూడా రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో ఎదిగే అవకాశం భారతీయ జనతా పార్టీలో మాత్రమే ఉంటుందని కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని గడపగడపకు బిజెపి చేస్తున్న కార్యక్రమాలను వివరించాలని స్థానిక సమస్యల పైన నిత్యం పోరాటం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మోకు ఉదయ రెడ్డి, ప్రశిక్షణ అభియాన్ మండల కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మహేందర్ రెడ్డి, రేబర్తి సర్పంచ్ నీరటి శ్రీనివాస్,జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ రాపాక బుచ్చి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు బొంగోని బాలు ఉప సర్పంచ్ బియ్య రమేష్,కూరెల్ల కిరణ్,మండల నాయకులు మేక సుదర్మ, నారదాసు రాజు,సందీప్, కృష్ణా రెడ్డి,కుంభం రవీందర్ రెడ్డి,వార్డ్ సభ్యులు సంపత్, బస్వారాజు స్వామి,అల్దా శ్రీకాంత్, భీష్మచారీ సీనియర్ నాయకులు వీరన్న, బొల్లు రాజు, బోడపట్ల వినయ్ కుమార్ అన్ని గ్రామాలనుండి బూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే...ఆచరణలు మనందరికీ ఆదర్శం

### జ్యోతి రావు పూలే జయంతిలో సర్పంచులు రేణుక కనకరాజు, మౌనిక అనిల్






మద్దూరు ఏప్రిల్ 11, ప్రజా ప్రతిభ/జాకబ్,

మహాత్మా జ్యోతిరావు పూలే199వ జయంతి సందర్భంగా మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామ పంచాయతీ ముందు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు,మాజీ సర్పంచ్ జీడికంటి సుదర్శన్, సిజేఎఫ్ఎస్ చైర్మన్ మల్లారపు భాస్కర్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కొమ్ము భాస్కర్, జర్నలిస్ట్స్,పాకాల జాకబ్ జీడికంటీ సుధాకర్,జీడికంటి మధు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజ్ మాట్లాడుతూ...సామాజిక విప్లవ పితామహుడు పూలే. కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు మనకు ఎప్పటికీ ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవడం మన సామాజిక బాధ్యత. 'విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు' అని ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి అన్నారు.....సాలకాపూర్ లో....సమాజంలో కుల వివక్ష,అంటరాని తనం పై పోరాటం చేసి,వెనుక బడిన బడుగు,బలహీన వర్గాలకు హక్కులు,మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహనీయులు జ్యోతి రావు పూలే జయంతి పురస్కరించుకొని మన గ్రామ పంచాయతీ ఆవరణలో గడిపె మౌనిక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఐలయ్య, బి అర్ ఎస్ పార్టీ మద్దూర్ మండల యూత్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి,బి అర్ ఎస్ పార్టీ మండల నాయకులు బియ్య రమేష్,మల్లికార్జున్,బిక్షపతి మరియు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

## మహాత్మ జ్యోతిరావు పూలే మన దేశ గొప్ప సంఘ సంస్కర్త

### ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాకి చంద్రబాను

మద్దూరు ఏప్రిల్ 11, ప్రజా ప్రతిభ/జాకబ్,

భారతదేశశీలో ఉన్న అణగారిన వర్గాల ప్రజల కోసం కొట్లాడి సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను ప్రారదోలి,మహిళల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన 199 వ జయంతి సందర్భంగా మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో జ్యోతిరావు పూలేకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాకీ చంద్ర భాను ఉపాధ్యాయులు సంపత్ కుమార్, శిరీష, చంద్ర రెడ్డి, రవి, మల్లేశం నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, కవిత పూలమాలలను వేసి నివాళులు అర్పించి ఈ సందర్భంగా అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే విద్య సమాజాభివృద్ధికి దోహద పడుతుందని ఆలోచనతోనే తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్యను నేర్పి మహిళలకు ప్రత్యేక పాఠశాల నేర్పరిచారని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. సమాజంలో విద్య ఒక్కటే గొప్పనైనటువంటిదని అనేక సంస్కరణలను చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్,నసీరుద్దీన్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బూర్గుపల్లి సీతారామ కళ్యాణనికి భద్రాచలం తలంబ్రాలు

## అందజేసి భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

### భగవన్నామ స్మరణమే శాశ్వతం అన్నారు





**గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలోని భూర్గుపల్లి గ్రామంలో జరిగే సీతారాముల కళ్యానానికి 5కిలోల భద్రాచల ముత్యాల తలంబ్రాలు, గోటి తలంబ్రాలు అందించారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. శనివారం నాడు సాయిరాం మందిరంలో భక్తులకు అందజేశారు. భగవన్నామ స్మరణ చేస్తు ముత్యాల తలంబ్రాలు దేవాలయంకు చేర్చారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు, గ్రామ ప్రముఖుకులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌లో......

# రైల్వే ,హెలికాప్టర్, హైవే రోడ్డు రాజకీయాలు

### హైవే సుధాకర్ రావు రైల్వే సుధాకర్ కాబోతున్నాడా!!

### కొల్లాపూర్ రాజకీయాల చుట్టూ తిరుగుతున్న హెలికాప్టర్!!

### హైవే సుధాకర్ రావు వర్సెస్ హెలికాప్టర్ జూపల్లి కృష్ణారావు

### కొల్లాపూర్ రాజకీయాలపై ప్రత్యేక చర్చ

**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)**





రాష్ట్ర రాజకీయాలలో ప్రధానంగా కొల్లాపూర్ నియోజక వర్గ రాజకీయాలపై ప్రజలు ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. 1952 నుంచి నేటి వరకు ఈ ప్రాంతానికి అత్యధికంగా వెలమ దొరలు, రెడ్ల పాలన కొనసాగింది. ఇప్పటివరకు 17 సార్లు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించగా కేవలం రెండుసార్లు మాత్రం బిసి శాసనసభ్యులు ఆయనని స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే రంగదాస్ ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత మిగతా 12 సార్లు వెలమ దొరలు, మరో మూడు సార్లు రెడ్లు ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేలుగా గెలవడం విశేషం కానీ కొల్లాపూర్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని చెప్పడంలో సందేహం లేదు. ఇక్కడ అన్ని వనరులు ఉన్నప్పటికీ ఏ ఒక్క పరిశ్రమ కూడా గత పాలకులు ఏర్పాటు చేయలేదు. నల్లమల్ల అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న కొల్లాపూర్ లో ఎన్నికల హామీగా మిగిలిపోయిన కాగితపు పరిశ్రమ కాగితాలకే పరిమితమైంది. అంతేకాక కొల్లాపూర్ మామిడి తోటలకు ఎంతో ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రపంచంలోని అనేక దేశాల నుంచి శాస్త్రవేత్తలు ఈ ప్రాంతానికి పర్యటించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయినా కూడా కొల్లాపూర్ ప్రాంత రైతాంగం సాగు చేసుకుంటున్న మామిడి తోటలకు పాలకులు మామిడి తోరణాలు కట్టి చేతులు దులుపుకున్నారు. మామిడి తోటల కోసం అభివృద్ధి కోసం ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం ఈ ప్రాంతంలో ఫ్రూట్ మార్కెట్ కూడా ఎన్నికల హామీగా మిగిలిపోయింది. అత్యధికంగా మామిడి తోటలు సాగు చేసుకుంటున్నా ఈ ప్రాంతం రైతాంగానికి ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేయడంలో ఈ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులుగా గెలుపొందిన ఎమ్మెల్యేలు వైఫల్యం నిర్లక్ష్యం స్వార్థం వల్లనే మామిడి రైతులు విలవిలలాడుతూ చివరకు మామిడి తోటలను నరికి వేసుకుంటున్నారిజర్వారు. మరోపక్క జొన్నల బొగుడ రిజర్వాయర్, సింగోటం రిజర్వాయర్, ఎల్లూరు రిజర్వాయర్ కలిగిన ఈ ప్రాంతంలో అత్యధికంగా మత్స్య కార్మికులు చేపలు పట్టుకొని జీవనోపాధి పొందుతూ ఉపాధి పొందుతున్నారు. జనాభాలో 70% జనాభా కలిగిన మత్స్య కార్మికుల సంక్షేమం కోసం మత్స్య సొసైటీ ఏర్పాటు చేయకపోవడం చేపల మార్కెట్ ని కూడా ఈ ప్రాంతంలో నెలకొల్పకపోవడం వల్ల కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ మధ్యకాలంలో కొల్లాపూర్ రాజకీయాలలో కొత్త కోణం వెలుగులోకి వస్తుంది. కొల్లాపూర్ లో ప్రధాన పార్టీలుగా అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి పార్టీ భారతీయ జనతా పార్టీ మూడు పార్టీలు ఈ నియోజకవర్గంలో రాజకీయ లబ్ధి కోసం ఈ ప్రాంత ప్రజలను రైలు, హెలికాప్టర్, జాతీయ రహదారి, పేరుతో మోసం చేస్తున్నారు, తప్ప ప్రజలకు శాశ్వతమైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎందుకు చిత్తశుద్ధి లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొల్లాపూర్ రాజకీయాలలో ఇప్పటికే బీజేపీ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అసెంబ్లీ ఇంచార్జ్ ఏ సుధాకర్ రావు హైదరాబాద్ నుంచి వయా కొల్లాపూర్ సోమశిల సిద్దేశ్వరం కృష్ణా నదిపై తీగల వంతెన బ్రిడ్జి నిర్మాణం తో పాటు నంద్యాల వరకు 167వ జాతీయ రహదారిని మంజూరు చేయించి పనులు వేగవంతంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో బిజెపి నాయకుడు సుధాకర్ రావు ను హైవే సుధాకర్ రావు గా ఈ ప్రాంత ప్రజలు బిరుదు కల్పించారు. ఆయన హైవే నిర్మాణం కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి మెప్పించి మంజూరు చేయించిన ఘనత ఆయనకు దక్కడం వల్ల రాజకీయంగా లబ్ధి పొందడానికి మరోసారి ప్రస్తుత రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కొల్లాపూర్ లో టూరిజం హెలికాప్టర్ పర్యటనకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో సోమశిల పుణ్యక్షేత్రం సమీపంలో హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం భూములు సేకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించలేదని బిజెపి పార్టీ నాయకుడు సుధాకర్ రావు రైతుల పక్షాన ఉద్యమం చేపట్టిన కూడా ఫలితం దక్కకపోవడం అధికారులు సహకరించకపోవడం వల్ల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి రైతులకు జరుగుతున్న నష్టం నష్టపరిహారాన్ని చెల్లించడం లేదని దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా హైకోర్టు హెలికాప్టర్ నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని స్టే ఆర్డర్ ను విధించింది దీంతో పర్యాటక రంగంలో హెలికాప్టర్ పర్యటన వాయిదా పడింది. హైవే సుధాకర్ రావు కు పేరు దక్కకుండా హెలికాప్టర్ జూపల్లి కృష్ణారావు గా తాను కూడా పేరు తెచ్చుకోవాలని మంత్రి జూపల్లి చేసిన ప్రయత్నాన్ని హైవే సుధాకర్ రావు అడ్డుకొని ముందుకు సాగకుండా బ్రేక్ వేస్తున్నట్టు తెలుస్తుంది. ఇద్దరి మధ్య ఒకరు హైవే సుధాకర్ వర్సెస్ మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్య రాజకీయం రగులుతుంది. ఇప్పటివరకు 167 వ జాతీయ రహదారి హైవే క్రెడిట్ దక్కించుకున్న సుధాకర్ రావు తిరిగి జూపల్లి చేస్తున్న టూరిజం హెలికాప్టర్ పర్యటన రాజకీయం రసవత్తరంగా కొనసాగుతుంది. ఇది ఇలా ఉన్నప్పటికీ మళ్లీ కొల్లాపూర్ ప్రాంతంలో తెరపైకి రైల్వే లైన్ నిర్మాణం చర్చ కొనసాగుతుంది. జడ్చర్ల నుంచి వయా నాగర్ కర్నూల్ కొల్లాపూర్ కర్నూల్ వరకు రైల్వే లైన్ ఈ ప్రాంతంలో చేపట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో బిజెపి నాయకుడు హైవే సుధాకర్ రావు మళ్ళీ రైల్వే సుధాకర్ రావు గా మారడానికి ఈ ప్రాంతానికి రైల్వే లైన్ మంజూరు చేస్తానని ప్రజలకు హామీ ఇస్తూ రాజకీయాలు కొనసాగిస్తున్నారు. రైల్వే లైన్ మంజూరు కోసం కేంద్రంలోని బిజెపి పార్టీని ఒప్పించి రైల్వే లైన్ నిర్మాణం మంజూరు చేయిస్తానని సుధాకర్ రావు ప్రకటించడం తో సుధాకర్ రాజకీయాలను నిశితంగా పరిశీలిస్తూ రాష్ట్ర ఎక్సైజ్ పర్యటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రైల్వే లైన్ నిర్మాణం కోసం కృషి చేస్తానని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో రైల్వే లైన్ మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని మంత్రి జూపల్లి ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తున్నారు. ఇద్దరు నాయకులు మధ్య ఈ విధంగా వేడివేడి రాజకీయాలు కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన బీరం హర్షవర్ధన్ రెడ్డి గత టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాత్మ గాంధీ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఈ ప్రాంతంలోని రైతాంగానికి సాగనీరు అందించేందుకు రిజర్వాయర్లను నిర్మించి పంట పొలాలను సస్యశ్యామలం చేశామని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తో పాటు, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకం తమ ప్రభుత్వం హయాంలోనే చేశామని ఆయన ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. మొత్తం మీద కొల్లాపూర్ రాజకీయాలలో ఇద్దరు వెలమ దొరలు, ఒక రెడ్డి మధ్య రాజకీయం మూడు పువ్వులు ఆరు కాయలు గా విరాజిల్లుతుంది. జాతీయ రహదారి పనులు పూర్తి కావడం త్వరలోనే సోమశిల సిద్దేశ్వరం బ్రిడ్జి పైన కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టడం తో ప్రజలు ప్రగాఢ నమ్మకం విశ్వాసంతో ఉన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంతంలో హెలికాప్టర్ ప్రయాణం చేసే విధంగా తీసుకున్న నిర్ణయం మరో పక్క బీజేపీ నాయకుడు హైవే సుధాకర్ రావు మళ్లీ కొత్తగా తెరపైకి రైల్వే లైన్ నిర్మాణం చేపడతామని ప్రకటించడంతో ప్రజల్లో అయోమయం గందరగోళానికి గురవుతున్నారు. ఏది నిజం ఏది అబద్ధం అంతుచిక్కకుండా రాజకీయాలు కొనసాగడంతో ప్రజలు నమ్మలేని స్థితిలో ఉన్నారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలు రెడ్ల, దొరల రాజకీయాలకు ఊడిగం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అత్యధికంగా జనాభా కలిగిన బహుజనులు ఎందుకు రాజకీయాలలో ముందుకు రాలేకపోతున్నారని ప్రశ్నలు వస్తున్నాయి. కొంతమంది బహుజన నాయకులు తొత్తులుగా బానిసలుగా పని చేయడం వల్లనే కొల్లాపూర్ గడ్డపైన బహుజన జెండా ఎగరలేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా బహుజనులు మేల్కొని కొల్లాపూర్ రాజకీయాలను నిశితంగా పరిశీలించి రాబోయే ఎన్నికల్లో బహుజన జండా ఎగరవేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# పీఎం సంసద్ ఖేల్ మహోత్సవాలు

**మదనాపురం ప్రతినిధి పాశం దామోదర్ ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)**

మదనాపురం మండలం జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణలో కబడ్డి, క్రికెట్ ,వాలీబాల్ పోటీలు మండల భారతీయ జనతా పార్టీ,అద్యక్షులు వంగూరు రామకృష్ణారెడ్డి, పిఎం సంసద్ కేల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి మండలానికి చెందిన వివిధ గ్రామాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడా విభాగంలో మహిళల కబడ్డీ ఆటలో దుప్పల్లి గ్రామం విజేతగా నిలిచింది, అదేవిధంగా పురుషుల విభాగం క్రికెట్ ఆటలో నర్సింగాపూర్ గ్రామం విజేతగా నిలిచింది, మరియు వాలీబాల్ ఆటలో మదనాపురం జట్టు విజేతగా నిలిచింది. ఇక్కడ విజేతలుగా గెలిచిన జట్లు నియోజకవర్గస్థాయి ఆటల్లో పోటీపడతారు. పి ఎస్ కే కొత్తకోట డిస్ట్రిబ్యూటర్ వాళ్లు ఈ కార్యక్రమానికి వాటర్ బాటిల్స్ స్పాన్సర్ చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ నాగరాజు గారు, జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి గార్లు పాల్గొనగాప్రధానోపాధ్యాయులు మహేందర్ గౌడ్ గారు, పి ఈ టి టీచర్లు రామ్మోహన్, ఈశ్వరమ్మ గార్లు, ఆటలను తిలకించారు. విచ్చేసిన క్రీడాకారులతో మొదటగా మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, బీజేవైఎం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్ లు, కరచాలనం చేస్తూ ఆటలు ప్రారంభింపజేశారు. విజేతలకు క్రికెట్ కిట్టు వాలీబాల్ నెట్టు ఇవ్వడం జరిగింది. ఈరోజు క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపునైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కొండా వెంకటేశ్వర్లు శెట్టి, దుప్పల్లి కృష్ణ యాదవ్, బాబు గౌడ్ గార్లు, మండల నాయకులు,బంగారు రవి, తిరుమలాయపల్లి శ్రీనివాసులు, కురుమన్న, హోటల్ శ్రీనివాసులు, నర్సింగాపూర్ శివ నాయుడు, బాలవర్ధన్, మరియు వడ్డే రాజు,చంద్రయ్య గౌడ్,నితిన్, తదితర నాయకులు, అభిమానులు పాల్గొన్నారు





# మండల తాపీ మేస్త్రి మరియు సెంట్రింగ్ మేస్త్రీల సంఘం ఎన్నికలు...



**గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం తాపీ మేస్త్రి మరియు సెంట్రింగ్ మేస్త్రి ల సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలు జిల్లా ఉపాధ్యక్షుడు కప్ప చంద్రం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు ఈ నెల 16-04-2026 వ తారీఖు నాడు ఓటింగ్ పద్దతిలో ఎన్నుకోవడం జరుగుతుంది. .ఓటింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మీకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాల్సిందిగా కోరుచున్నాము. అదేవిధంగా ఎవరైతే అధ్యక్షునిగా ఉపాధ్యక్షుడిగా నిలబడాలనుకుంటున్నారు వారు అధ్యక్షులు పోస్టుకు10000 రూపాయలు ఉపాధ్యక్షులు పోస్టుకు5000 రూపాయలు డిపాజిట్ చేయవలెను. ఈ పదవులు ఐదు సంవత్సరాల వరకు ఉంటుంది . ఎవరైనా ఉండాలనుకుంటున్న సభ్యులు జిల్లా ఉపాధ్యక్షునికి దగ్గర పేరు నమోదు చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో బాల దుర్గయ్య, గుంటుక రవి, పెరక పర్శరాములు, పంజలా చెంద్ర గౌడ్, గుంటుక రామేష్, నర్సీ మల్లేష్, నాయిని తిరుపతి,తాపీ మేస్త్రీలు మరియు సెంట్రింగ్ మేస్త్రి పాల్గొన్నారు..ం

# స్మైలీ వాకర్ అసోసియేషన్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జాల నాగులు కుటుంబాన్ని శనివారం స్మైలీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి 26,500 ఆర్థిక సహాయం అందజేసి, ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ సందర్భంగా స్మైలీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త కొత్త శ్యాంసుందర్ మాట్లాడుతూ, చిన్న వయసులో నాగులు మృతి చెందడం బాధాకరమని, మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో నాగుల కుటుంబానికి మా వంతు సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్మైలీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల

**మదనపురం ప్రతినిధి (పాశం దామోదర్) ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ**




మదనాపురంవెనుకబడిన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసారని కెవిపిఎస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మ్యాతరి వెంకట్రాములు అన్నారు. శనివారం నాడు మదనాపురం పట్టణ కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ నాయకులు, కేవిపిఎస్ నాయకులు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వ్యవస్థ వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జ్యోతిరావు పూలే విద్యా సామాజిక సమానత్వం కోసం ఎంతో కృషి చేశారన్నారు.అందరూ ఆయన ఆశయాలను స్మరించుకుంటూ కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కోఆర్డినేటర్ చుక్క మహేష్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,మధనాపురం అధ్యక్షులు రామకృష్ణ, దంతనూరు సర్పంచ్ నాగరాజు గౌడ్,ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు కోటకొండ వెంకటేష్,నాయకులు చీర్ల ప్రసాద్, రావుఫ్,చిరంజీవి, రామాంజనేయులు, మన్యంకొండ,కోటేష్,బాలస్వామి ,మొగిలి,గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత

## రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

## గ్రామ సర్పంచ్ కటికేల శేఖర్ యాదవ్

**తలకొండపల్లి ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల్ లో గ్రామపంచాయతీ పద్మ సత్యనారాయణ తండ్రి పేరు నరసింహ రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ అన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కొరకు సిమెంట్ ఇవ్వడం జరిగింది నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న తన ట్రస్టు ద్వారా ఫినిషింగ్ కొరకు సిమెంట్ ఇప్పించడం జరిగిందిఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్న కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ 4వార్డ్ నెంబర్ వెంకటేష్ యాదవ్ సీనియర్ నాయకులు కృష్ణయ్యతదితరులు పాల్గొన్నారు



# ఆధునిక యుగ తథాగథుడు
# మహాత్మా జ్యోతిరావు పూలే

## అణగారిన వర్గాలకు అండగా నిలిచిన జ్యోతిబాపూలే

### మహిళల విద్యకు మార్గదర్శకుడు

### సామాజిక విప్లవానికి పునాదులు

### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు జయంతి వేడుకలు



మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహాత్మజ్యోతిరావు పూలే మహిళల విద్యకు మార్గదర్శులు మాత్మ పూలే.సామాజిక విప్లవానికి పునాదులు వేసిన,ఉద్యమకారు డు,విద్యావేత్త,సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే చేసిన సేవలను జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ కొనియాడారు. శనివారం జ్యోతిరావు పూలే 200 జయంతి వేడుకల సందర్భంగా వనపర్తి భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆయన జయంతి వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడారు. అసమానతలు లేని సమాజం కావాలని అందరికీ విద్యవల్లనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహనీయుడు పూలే అని వారు పునరుద్ఘాటించారు.దేశంలోనే మహిళలకు విద్య ద్వారా కుటుంబం,దేశంలో సంస్కరణలు వస్తాయని తన సతీమణికి విద్యా నేర్పి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన గొప్ప మేధావి పూలే అని గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి అన్నారు.నేటి యువత మహాత్మజ్యోతి రావ్ పూలే ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహాత్మజ్యోతి రావ్ పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో కౌన్సిలర్.శ్రీకర్ గౌడ్ గంధం పరంజ్యోతి,గులాం ఖాదర్ ఖాన్,నాగన్న యాదవ్,నీలస్వామి,వెంకట్ సాగర్,సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్, సునిల్ వాల్మీకి,శిరీష రమేష్ గౌడ్, స్టార్.రహీమ్,చిట్యాల.రాము,ఏ. కె.పాషా,కొల్లాపూర్ .రాము,రాజానగరం.సత్యం,కరుణాకర్,లక్మన్, శివ,ప్రసాద్,గౌడ్,కె.రాజు,కె.తరుణ్,కె.అరుణ్ తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ వాటర్ పైప్ బాగు చేయించిన

### వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వెంకటేష్



తలకొండపల్లి ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి రావలసిన మిషన్ భగీరథ వాటర్ రాంపూర్ గ్రామా శివారులో వాటర్ పైపు పగలడం జరిగింది గత నాలుగైదు రోజులుగా ఎవరు పట్టించుకోకపోవడంతో వెల్జాల్ కు వచ్చే వాటర్ ఆగిపోయింది విషయాన్ని తెలుసుకొని అక్కడికి వెళ్లి రిపేర్ పనులను పూర్తి చేయిస్తున్న వెల్జాల్ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వెంకటేష్ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయకుమార్ ,అంతారం సర్పంచ్ బైరపాగా యాదమ్మ బాలస్వామి, వార్డ్ మెంబర్ శేఖర్ యాదవ్ ,రాజు తదితరులు పాల్గొన్నారు

## 65 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 11, ప్రజా ప్రతిభ



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో దాదాపు ప్రతి గ్రామానికి, తండాలకు బీటి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ట్రిబుల్ ఐటీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేయడం ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 23 న మిడ్జిల్ మండల కేంద్రానికి రానున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఆ రోజు మిడ్జిల్ మండలం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతుందని అన్నారు. ఉమ్మడి మిడ్జిల్, ఉర్కొండ మండలాల అభివృద్ధికి భారీ ఎత్తున నిధులను సీఎం మంజూరు చేస్తారని స్పష్టం చేశారు, మిడ్జిల్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో సుమారు 42 లక్షల రూపాయల అవినీతి జరిగిందని, ఉర్కొండలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు. ఈ అంశంపై త్వరలోనే పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకుతీసుకువస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, ఎమ్మార్వో ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

### మహనీయుల మాసం

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)



ప్రాచీన యుగంలో బుద్ధుడు, ఆదునిక యుగంలో మహాత్మా జ్యోతిరావు పూలే నాకు గురువులు' అని భారత రాజ్యంగా నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ అన్నారు. దళిత, గిరిజన, బలిహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా 'రాజ్యాధికార సాధనకి' కృషి చెయ్యాలని పూలే సూచించారు. ఆ సూచనను డా. అంబేడ్కర్ మనస్ఫూర్తి గా అంగీకరించారు కనుకనే నవీన యుగంలో పూలే నాకు గురువని ఆయన అన్నారు.భారతజాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని పూణే నగరంలో జన్మించారు. తల్లితండ్రులు గోవిందరావు పూలే, చిమనాభాయి. బాల్యంలోనే తల్లిని కోల్పోయారు జ్యోతిరావు పూలే. మాలి కులంలో పుట్టిన పూలే చిన్ననాటి నుంచి ఆధిపత్య కులాల అహంకరానికి గురయ్యారు. పీష్వాల పాలనా కాలమది. క్రింది కులాల పిల్లలు కేవలం పశు వులు, గొర్రెలు మేపటానికే,పరిమితమయ్యేవారు. మట్టిపనులు చేసేవారు. పూలే పూర్వీకులు పీష్వాలకు పూలు, పూలదండలు తీసుకువెళ్ళేవారు. పూలదండలు అల్లేవారు కాబట్టే వారి కులానికి 'మాలి' అనే పేరు వచ్చింది.జ్యోతిరావు పూలే చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవారు. ఏడేళ్ల వయసులో మరాఠా పాఠశాలలో చేరారు. ఇది సహించలేని కొన్ని కులాలవారు పూలే కుటుంభంపై దాడి చేశారు. శూద్రులు చదువుకుంటే కరువుకాటకాలు వస్తాయని, ధర్మం నశించిపోతుందని వాపోయారు. వారి ఆగ్రహానికి గురికావలిసి వస్తుందని భయపడిన పూలే తండ్రి చదువుని మద్యలో మాన్పించారు. అవి భాల్యవివాహపు రోజులు. పదమూడు సంవత్సరాల వయస్సులో పూలే సావిత్రిభాయిని వివాహం చేసుకున్నారు. వివాహానంతరం పూలే తన చదువును కొనసాగించేరు. ఆ రోజుల్లో ఒక ఆధిపత్య కుల వివాహానికి పూలే వెళ్లారు. ఈ విషయం ఆరోజుల్లో పెద్ద కలకలం రేపింది. ఒక శూద్రడిని వివాహానికి పిలవడం పట్ల సంప్రదాయ ఆధిపత్య కులపెద్దలు పెద్ద యాగి చేశారు. పూలే రాకతో తమ కులం అపవిత్ర అయ్యాపోయిందని గగ్గోలు పెట్టారు. ఈ విషయం జ్యోతిరావు పూలే అవమానంగా భావించారు.మహారాష్ట్ర ఋషులు తుకారాం, జ్ఞానేశ్వర్, క్రైస్తవ సంస్కర్త మార్టిన్ లూథర్ల రచనలు చదివి పూలే స్ఫూర్తి పొందారు. సమాజంలో అసమానతలకు కులవ్యవస్థే మూలమనే సత్యాన్ని జ్యోతిరావు పూలే గ్రహించారు. ఈ అసమానతలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల వారిని చైతన్యం చేయుటకు పూలే సంకల్పించారు. శూద్ర, అతిశూద్ర కులాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా విద్యావంతులు కావాలని పూలే పిలుపునిచ్చారు. పూణే నగరం లో పాఠశాలను నిర్మించారు. తానే స్వయంగా విద్యావతిగా చేసిన భార్య సావిత్రిభాయిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా నియమించారు. సావిత్రిభాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు.బిమహిళలకు చదువు నేర్పి చైతన్యం చేస్తున్నందుకు జ్యోతిరావు పూలే కుటుంభంపట్ల కొన్ని కులాలవారు పలు ఆంక్షలు విధించారు.

అయిన పూలే వెనకడుగు వేయలేదు, ఎవ్వరికీ బెదరలేదు. మహిళను విద్యావంతులుగా చేసే కృషిని ధైర్యంగా కొనసాగించారు. ఆ కృషిలో ఘనమైన పురోగతిని సాదించారు. శూద్ర, అతిశూద్ర కులాల మహిళలలో విద్యావికాశాన్ని సాదించినందుకు బ్రిటిష్ వలస పాలకులు పూలేని ఘనంగా సన్మానించారు. పూలే, సావిత్రిభాయి దంపతులకు సంతానం కలగలేదు. ఒక వితంతువుకు పుట్టిన బిడ్డను దత్తత తీసుకున్నారు. ఆ బిడ్డకు యశ్వంత్ అనే నామకరణం చేసి పెంచుకున్నారు. రైతు కూలీలు, వ్యవసాయదారుల కష్టాలను వివరిస్తూ 'గులాంగిరి' అనే పుస్తకాన్ని పూలే రచించారు. ఇది ఆయన రచనలో కెల్లా తలమానికమైనది. అలాగే కొన్ని వర్గాలవారు చేస్తున్న దోపిడిని వివరిస్తూ 'తృతీయ రత్న' అనే నాటకాన్ని కూడా పూలే వ్రాశారు. ఈ నాటకం పెద్ద సంచలనం సృష్టించింది. లి'రైతు కోరడా'లిఅనేది పూలే మరో గ్రంధం. శూద్రులకు విద్యలేనందున జ్ఞానం లేకుండా పోయిందని, జ్ఞానం లేనందున నైతికత లుప్తమయ్యిందని, నైతికత లేనందున ఐక్యమత్యములోపించిందని, ఐక్యమత్యము లేనందున శక్తి కుంటుపడుతుందని, శక్తి లేకపోతే శూద్రులు అణిచివేతకు గురవుతున్నారని పూలే మహాశయుడు వివరించారు.బి

'సత్యశోధక సమాజాన్ని'అనే సంస్థను స్తాపించి సత్య ధర్మాన్ని పూలే ప్రచారం చేశారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారు. గుజరాత్ రాష్ట్రాన్ని వరదలు అతలాకుతలం చేసినప్పుడు పూలే ఆయన అనుచరులు వరద ప్రాంతానికి వెళ్ళి సహాయమందించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అధర్స, స్పూర్తిదాయక గ్రంధం. సామాజిక సమరానికి ఒక ప్రతీక. సమసమాజ స్థాపనకు మార్గం. వర్తమాన భారతదేశంలో అసంఖ్యాకులు పూలే జీవితం, కృషి నుంచి స్పూర్తి పొందుతున్నారు. భావితరాలకు మానవతావిలువలు తెలియజేసేవిధంగా అన్ని స్థాయిలలో పూలే జీవితాన్ని పాఠ్యంశ్యము గా ఉంచాలని ఫులేవాదులు కోరుతున్నారు. పూలే జన్మదిన్నాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సామజిక సాధికారత దినొస్తవంగా' ప్రకటించి అధికారకంగా జయంతి వేడుకలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే మరణించిన ఏడాదికి భారత రాజ్యంగ నిర్మాత డా. భీమ్ రావు రాంజీ అంబేడ్కర్ జన్మించారు. ఇది కాకతాళీయామే అయినా పూలే ఆశయ సాదనకు మరో మహాత్ముడు జన్మించినట్లయ్యింది. సమసమాజ స్థాపనకు, అనాగారిన వర్గలకోసం పాటుపడిన పూలే జన్మదిన్నాన్ని భారతీయులు అందరు గుర్తుంచు కోవాలిసిన అవసరం ఎంతైనా ఉన్నది. బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం, దళిత, గిరిజన జాతి సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన పూలే 1890 నవంబరు 28న కాలధర్మం చెందారు. దేశ, జాతి, ప్రజా స్పూర్తి ప్రదాతగా నిలిచిన జ్యోతిరావు పూలేని మహారాష్ట్ర వాసులు 'రాష్ట్రపిత'గా పిలుస్తుంటే, భారతదేశ ప్రజలు మహాత్ముడని'లి తమ మనసుల్లో నిలుపుకున్నారు.బి

మహనీయుడు పూలే గారి 200వ జయంతి సందర్బంగా స్మరిద్దాం.. సమాజహిత ఆశయ సాధనకు కృషి చేద్దాం.

కే రవిశంకర్ గౌడ్
సీనియర్ జర్నలిస్టు వనపర్తి

## ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)



సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే బహుజన చైతన్య ప్రవక్త పూలే సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే బహుజనుల బాపు మహాత్మ పూలే ఈ కాలపు బుద్ధుడు మహాత్మ పూలే సత్యశోధక్ సమాజ్ స్థాపకులు పూలే విద్యా దాత జ్యోతి రావు పూలే శనివారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలోసంఘ సంస్కర్త సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతిని మహానీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ మన దేశంలోని కుల వ్యవస్థ పై ధ్వజమెత్తి కులాల దుమ్ముదులిపేసిన మొదటి ఉద్యమకారుడు జ్యోతిబాపూలే, కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించిన మహనీయుడాయన.ఆధునిక భారతదేశంలో సూద్రులు అతి శూద్రులు అభ్యున్నతికి కోసం కృషి చేసిన బహుజన చైతన్య దీపిక మహాత్మ జ్యోతిరావు పూలే ఇచ్చిన మెట్ల కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించి చాలని అందరికీ సమన్యాయం కావాలని అందరికీ సమాన ప్రాతినిధ్యం కావాలని పూలే మహా ఉద్యమాన్ని మొదలు పెట్టిన సామాజిక చైతన్య మూర్తి మహాత్మ జ్యోతిబాపూలే. అనగారిన వర్గాల కోసం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన పూలే అణగారిన వర్గాల ఐక్యత అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయుడు బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త వితంతు వివాహం చేసి వారి ఆశ్రయమిచ్చి న సంఘ సంస్కర్త సామాజిక మతపరమైన సత్యశోధక్ సమాజ్ ఏర్పాటుచేసినమహాత్మ జ్యోతిబాపూలే ను విద్యారంగంలో గుర్తించి ఘనంగా బ్రిటిష్ వారితోఘన సత్కారం పొందిన బహుజన ప్రవక్త బడుగుల ఆశాజ్యోతి భారత దేశ విద్యా ప్రదాత బహుజనుల ఆశా కిరణం మహానేత మహాత్మ జ్యోతిబాపూలే అజ్ఞానంపారద్రోలాలని స్వేచ్ఛ కోసం అందరు అక్షరాస్యులుగా మారాలని స్త్రీలకు ఆయన పిలుపునిచ్చారు చరిత్రలో సుదీర్ఘ కాలం అనంతరంకుల వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించి బహుజన వర్గాలకు నిమ్న కులాలకు విద్యని అందించిన విద్యా ప్రదాత అనగారిన కులస్తులందరికీ సంఘములు అన్నింటా సమానత్వం కావాలని జనాభా కలిగిన దళిత బహుజన లతోపాటు సృష్టిలో సంఖ్యా పరంగా ప్రాధాన్యత ప్రకారంగా విముక్తి పొందాలని సంకల్పం.నిమ్నకులాల వర్గాల వారికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు దేశంలో అందరికీ సమానత్వం ఉండాలని స్త్రీ పురుషుల మధ్య వివక్ష ఉండకూడదని సామాజిక తత్వవేత్త పూలే బోధించారు సతీసహగమన దురాచారాన్ని ఆచరించే హిందూ సమాజంలో వితంతువులకు పునర్వివాహం జరిపించి జీవితాన్ని అందించిన క్రాంతి దర్శి మహాత్మ జ్యోతిబాపూలే .మహిళలకు విద్యను అందించాలనే సదుద్దేశంతో తన భార్యకు విద్యాబుద్ధులు నేర్పి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ,1848 సంవత్సరంలో బాలికల కోసం మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసిన గొప్ప బహుజన చైతన్య ప్రవక్త పూలే మహనీయుల దంపతులు 1873 సంవత్సరంలో సత్యశోధక సమాజాన్ని స్థాపించి కుల నిర్మూలన దృక్పథానికి నిదర్శనంగా చెప్పవచ్చు సామాజిక న్యాయం కోసం కులరహిత సమాజం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన మహాత్మ జ్యోతిబాపూలే అనగారిన వర్గాల కోసం విప్లవ మార్గాన్ని అన్వేషించి భవిష్యత్తులో బహుజన తరాలకు దారి చూపగా ఆయన అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ కుల వ్యవస్థను పరిశోధించి ఆ కుల నిర్మూలన ఉద్యమాన్ని కొనసాగించారు ఆత్మగౌరవం కోసం సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న నాయకులు అని ఆచరిస్తున్న కార్యకర్తలు కులతత్వాన్ని పక్కనబెట్టి ఆత్మగౌరవం కోసం సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న నాయకులు వారిని అనుసరిస్తున్న కార్యకర్తలు పక్కనపెట్టి జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ఆశయసాధన కోసం మనమందరం కృషిచేయాలని అసమానతలపై ధిక్కార స్వరం వినిపించాలి అని ప్రతి విద్యార్థి మహనీయుల జీవిత చరిత్ర కు సంబంధించిన ప్రతి పుస్తకాన్ని చదవాలని రాజ్యాంగాన్ని చదవాలని ఖురాన్ ,బైబిలు ,భగవద్గీత , గురుగ్రంథ సాహెబ్ ప్రతి పుస్తకం అధ్యయనం చేసి అందులోని సారాన్ని గ్రహించి మహనీయులు గా ఎదగాలని ఈ దేశానికి గౌరవప్రదమైన వ్యక్తులుగా నిలవాలని ప్రపంచంలో భారత గౌరవాన్ని ఇనుమడింప చేయాలని ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజా చారితెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు మైనార్టీ సంఘం జిల్లానాయకులు బాలేమియా, గాయకుడు చింతకుంట కుర్మయ్య,రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ఇటిక్యాల బండలయ్య, అధ్యక్షులు వెంకటయ్య విశ్రాంత ఇంజనీర్ శ్రీనివాసులు శెట్టి, ఆర్టీసీ నాయకులు తిరుపతయ్య విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు .

## తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా సామాజిక విప్లవమూర్తి జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళి

తలకొండపల్లి ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ

కుల వ్యవస్థ విషవృక్షాన్ని సమూలచ్చేదం చేయడానికి మహోన్నత ఉద్యమం నడిపి భావితరాలకు ఆదర్శ ప్రాయుడిగా నిలిచిన సాంఘిక సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజంలో స్వార్థాన్ని విడనాడాలని లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జయంతి వేడుకలలో కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జ్యోతిబాపూలే ఆశయాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం జ్యోతిబాపూలే ఆశయాలతో ఆదర్శాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా ప్రక్షాళనలో భాగంగా ఎన్నో విప్లవత్మక మార్పులు తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. యూనివర్సిటీలకు తీసిపోకుండా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తెలంగాణ వ్యాప్తంగా వందల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని కానీ పూలే లాంటి మహనీయుల ఆశయాలతో నేడు తెలంగాణలో విద్యకు పెద్దపీట వేశామని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు అల్పాహార ఏర్పాటు కూడా చేయబోతున్నామని, కాస్మోటిక్ చార్జీలను పెంచామని, ఉపాధ్యాయులకు పారదర్శక ప్రీతిలో బదిలీలు జరిపామని విద్యా ప్రక్షాళనలలో భాగంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య గుప్త అజీమ్ డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు వార్డు మెంబర్ మీసేవ మల్లేష్ పుట్ట పాండు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రెడ్డి మైసయ్య యువజన కాంగ్రెస్ నాయకులు జూలపల్లి శ్రీనివాస్ జంగయ్య యాదయ్య నరసింహ చెన్నయ్య బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్‌కు కొత్త నిబంధనలు!!

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 10 (ప్రజా ప్రతిభ)



తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం డ్రైవింగ్ లైసెన్స్ జారీ విధానంలో కీలకమైన మార్పులు చేసింది. ఇప్పడి వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే రెండు దశల విధానం అమలులో ఉండే ది. కానీ, ఇకపై మూడు దశల విధానం ద్వారా మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా గైడ్ లైన్స్‌ను రూపొందించారు. బాధ్య తాయుతమైన డ్రైవర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. మూడంచెల విధానం సుప్రీంకోర్టు మార్గ దర్శకాలను అనుసరించి ఈ విధానాన్ని రూపొందించారు. ఈ కొత్త విధానం ప్రకారం, లెర్నర్ లైసెన్స్ కోసం ధరఖాస్తు చేసుకోవాలి అంటే మొదట అభ్యర్థులు ప్రభుత్వం నిర్వహించే ఆన్‌లైన్ రోడ్డు భద్రతా అవగాహన కోర్సును పూర్తిచేయాలి. ఈ కోర్సు మొత్తం మూడు గంటల పాటు ఉంటుంది. ఆరు మాడ్యూల్స్‌గా ఉంటుంది. ఇందులో ట్రాఫిక్ నిబం ధనలు, సురక్షిత డ్రైవింగ్ పద్ధ తులు, ప్రమాదాల కారణాలు వంటి అంశాలను స్పష్టంగా వివరించనున్నారు. ఈ పద్ధతిలో ప్రత్యేకంగా వీడియోల ద్వారా అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం. నిజ జీవితంలో జరిగిన రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ డ్రైవర్లు చేస్తున్న పొరపాట్లను అర్థమయ్యే లా వివరిస్తారు. చేస్తున్న తప్పులతో పాటు, అద్దాల వినియోగాన్ని కూడా తెలి యజేస్తారు. అంతేకాదు, ఓవర్‌టేకింగ్ చేసే సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు..రాత్రి డ్రైవింగ్ విధానం వంటి అంశాలు ఇందులో ఉంటాయి. యూనిక్ నంబ ర్ ఈ కోర్సు పూర్తయ్యాక అభ్యర్థులకు ఓ యూనిక్ సర్టిఫికేట్ నంబర్‌ను ఇస్తారు. ఈ నంబర్ ఉన్నవారికే ఎల్‌ఎల్‌ఆర్ కోసం అప్లై చేసుకుంటారు. దీన్నిబట్టి అభ్యర్థులు ఈ ఆన్‌లైన్ కోర్సు పూర్తి చేయకుండా లైసెన్స్ ప్రక్రియలో ముం దుకు వెళ్లడం అసాధ్యమని చెప్పాలి. అయితే, ఈ పరీక్షను ఇంటినుంచే కంప్యూటర్ ద్వారా లేదా గుర్తింపు పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో కూడా పరీక్షను రాయ వచ్చు. దళారీల ప్రభావం తగ్గి వ్యవస్థలో పార దర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నా రు. భారీ ప్రమాదాలు దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 1.7 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. అనుభవం లేని డ్రైవర్లు, ట్రాఫిక్ నిబంధనలు తెలియకపోవడం ఈ ప్రమాదాలకు కారణాలుగా మారుతున్నాయి. ప్రమాదాలను వీలైనంత వరకు తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.అయితే, మూడంచెల విధానం అమలులోకి రావడంతో ఇక నుంచి లైసెన్స్ పొందడం కొంత మేర కఠినంగా మారినా, ప్రజల భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది. డ్రైవర్లు రోడ్డుపైకి రావడానికి ముందు సరైన అవగాహన కలిగి ఉండటం ముఖ్యమని ఈ కొత్త విధానం తెలియజేస్తోంది.

# ఇంటి ముందే న్యాయం.. ఆత్మకూరులో ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ సంచలనం

- ఎస్సై జయన్న ఆధ్వర్యంలో తొలి నమోదు -- బాధితులకు వెంటనే ఉపశమనం

- "సత్వర న్యాయమే లక్ష్యం" -- ప్రజలకు చేరువవుతున్న పోలీస్ వ్యవస్థ

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):

ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానం ఆత్మకూరు ప్రాంతంలో మంచి స్పందన పొందుతోంది. ఈ క్రమంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తొలి ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధితులకు వెంటనే ఊరట కలిగించారు.ఆత్మకూరు పట్టణానికి చెందిన సైనిస్ పద్మ భర్త సైనిస్ సత్తన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జయన్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, ఎండి గయాసుద్దీన్‌పై కేసు నమోదు చేశారు. అదే సమయంలో ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందజేయడం విశేషం.ఈ సందర్భంగా ఎస్సై జయన్న మాట్లాడుతూ, పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దూరప్రాంతాల్లో నివసించే వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరమని చెప్పారు.ప్రజల భద్రతే ప్రధాన ధ్యేయంలైంగిక నేరాలు, మహిళలపై వేధింపులు, బెదిరింపులు, దాడులు వంటి ఘటనల్లో పోలీసులు వెంటనే స్పందించి సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారని తెలిపారు. దీంతో బాధితుల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.ఇటీవలి కాలంలో పెరుగుతున్న బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, హత్యలు, అత్యాచారాలు వంటి ఘటనలను అరికట్టడంలో ఈ విధానం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ప్రజలు పోలీసులకు సహకరించి, సమయానుకూలంగా సమాచారం అందిస్తే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని పోలీసులు సూచించారు.



# భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి ఎన్నిక

మంగపేట ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ):



ములుగు జిల్లా ఏటూర్ నాగారం కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ కొరకు జిల్లాస్థాయి అన్ని ఆదివాసి సంఘాల ప్రతినిధులతో ఈసం యాదయ్య గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు చందా లింగయ్య దొరగారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కట్టడం ద్వారా భద్రాచలం నుండి ఏటూరు నాగారం వరకు ముంపు జరిగే ప్రమాదం ఉంది. దీనిని వల్ల ఆదివాసి ప్రాంతాలు నీటి ముంపుకు గురయ్యే ప్రమాదం ఉన్నది. దీనిని ప్రభుత్వాలతో మాట్లాడి మన రక్షణ కొరకు పాటుపడాలని కోరారు. భారతదేశవ్యాప్తంగా జనగణన జరుగుతా ఉంది. వివిధ రాష్ట్రాల ఆదివాసీలు తమకు ప్రత్యేక కాలం మరియు రిలీజియన్ గుర్తించాలని ఉద్యమాలు చేస్తున్నారు. కనుక మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆదివాసి తెగలకు ప్రత్యేక కాలము మరియు రిలీజియన్ ను గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎందుకంటే ఆదివాసీలకు ప్రత్యేకమైన మత ఆచారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు హిందూ సంస్కృతికి భిన్నంగా ఉంటాయి. కాబట్టి వీరికి ప్రత్యేకకాలం ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది. కోయ భాషను అంతరించిపోతున్న భాషగా గుర్తించి దీనిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో ఆదివాసి ప్రాంతాలలో 80 వేల నుండి లక్ష ఓటర్లు ప్రామాణికంగా తీసుకొని నియోజకవర్గం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం నూతన భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితిని ఎన్నిక చేయడం జరిగింది.1.ఈసం యాదయ్య జిల్లా కన్వీనర్2.చందా మహేష్ కో-కన్వీనర్3.కాపుల సమ్మయ్య కో-కన్వీనర్4.ఈసం రాజు కో-కన్వీనర్5. తోలెం ఓకో-కన్వీనర్6.గాలి సమ్మయ్య కో-కన్వీనర్7.ఇండ్ల సమ్మయ్య కో-కన్వీనర్8.నల్లబోయిన లక్ష్మణ్ రావు కో-కన్వీనర్9.పాయం కోటేశ్వర రావు కో-కన్వీనర్10.ఆక తిరుమల రావు కో-కన్వీనర్11.తోలెం సౌమ్య కో-కన్వీనర్12. ఇర్ప అరుణ కో-కన్వీనర్13.సువర్ణపాక వెంకటరత్నం కో-కన్వీనర్14. పూనెం సందీప్ కో-కన్వీనర్15.కొమరం లక్ష్మీకాంత కో-కన్వీనర్ఈ యొక్క కార్యక్రమంలో రమణాల లక్ష్మయ్య తుడుందెబ్బ జాతీయ కన్వీనర్, పోడెం బాబు తుడుందెబ్బ జాతీయ నాయకులు, పొడుగు శ్రీనాథ్ భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, పాయం సత్యనారాయణ గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, కబ్బాక శ్రావణ్ కుమార్ తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కోటె రవి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొదెం కృష్ణ ప్రసాద్ ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, గొప్ప వీరయ్య డోలుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, బొల్లం సారయ్య నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర నాయకులు, వట్టం జనార్ధన్ తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, వర్స శ్రీను తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, ఈసం రాజు డోలుదెబ్బ జిల్లా అధ్యక్షులు, చందా మహేష్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు, గొగ్గల రామకృష్ణ గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి,కాపుల సమ్మయ్య తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి, పొడెం శోభన్ తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి,వివిధ మండల అధ్యక్ష, కార్యదర్శి తాటి నీలాద్రి, మన్య సీమ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ జిల్లా నాయకులు తదితరులు గొప్ప చంద్రకాంత్, అన్నేబోయిన సమ్మయ్య, తాటి సునీల్, చాలా హరిబాబు, చీమల నాగభూషణం, జబ్బ నరేష్, మన్యసీమ మహిళ నాయకులు వాగబోయిన లావణ్య, పడిగ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలు సమాజానికి మార్గదర్శకం

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ):



మహనీయ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న పూలే విగ్రహానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమోఘమని అన్నారు. మహిళా విద్య, సమాన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో సమానత్వం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, డా.శ్రీహరి, కౌన్సిలర్ లు లాడే మల్లేశం మనీలా, నవీన్, జలేందర్, కొత్తపల్లి శ్రీకాంత్, శ్రవణ్ రెడ్డి, అజీమ్, చింటూ, దిలీప్, ప్రదీప్, అఖిల్ తదితరులు ఉన్నారు.

# సమసమాజ స్థాపనకై కృషి చేసిన మహనీయుడు పూలే

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



కల్వకుర్తి ఏప్రిల్ 11, (ప్రజా ప్రతిభ )

నవభారతి అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి గ్రామ మండల యువకులు మండల పెద్దలు ఊరుకొండ గ్రామ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాసులు నవ భారతీ అసోసియేషన్ అధ్యక్షులు మ్యాకల శ్రీనివాసులు మండల బిజెపి అధ్యక్షులు రాజేందర్ గౌడ్ తో పాటు వివిధ గ్రామాల ఉపసర్పంచులు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై జ్యోతిరావు పూలే కి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకై జ్యోతిరావు పూలే కృషి చేశారని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్, కిరణ్ కుమార్ నాయక్ ,కొమ్ము శ్రీను, హరీష్, గోపాల్ ,జంగయ్య, శ్రీశైలం ,మహేష్, రమేష్ నాయక్, తిరుపతి, ఆనంద్ మరియు క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

# గుర్తుతెలియని మృత దేహం

అస్తిపంజరంగా లభ్యం



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం శివారు కంకలవాగు లో లభ్యమైన గుర్తుతెలియని మానవ కలేబారం... కొన్ని నెలల క్రితం వెంకటాపురం పి. ఎస్. లో మిస్సింగు కేసు నమోదు అఇంది. గత వర్షాకాలంలో నిండుగా ప్రవహిస్తున్న కంకలవాగు వంతెన పైనుండి ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు వంతెన పై నుండి వాగులో పడిపోయినట్లు మత్స్యకారులు చూసి నట్లు సమాచారం వైరల్ అయింది . గత ఏడాది వర్షాకాలంలో వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన ఇంధన శకట సోదకుడు, గ్రామస్తుడు బొగ్గుల శ్రీను అని, చెప్పుకున్నారు. .. బొగ్గుల,శీను మిస్సింగ్ ఫిర్యాదు ను నమోదు చేసుకున్న పోలీసులు కంకల వాగులో పడవల ద్వారా కూడా అప్పట్లో గాలింపు చేశారు. అయినా ఎటువంటి ఆచూకీ లభించలేదు. అప్పటినుంచి పోలీస్ శాఖలో ఒక మిస్టరీగానే మిగిలిపోయింది.. ఎప్పటికైనా ప్రాణాలతో తిరిగి వస్తాడు. అని నెలల తరబడి వారి కుటుంబం ఎదురు చూసింది. లభ్యమైన మానవ కళేబారం గుర్తు తెలియని స్థితిలో ఉన్నందున, కుటుంబ సభ్యులు కూడా గుర్తుపట్టడం అసాధ్యం గా మారింది. అస్తిపంజరంగా మారిన కలేభారం వద్ద దొరికిన దుస్తులు గుర్తుపట్టినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి... డి.ఎన్.ఏ పరీక్ష అనంతరం ఒక నిర్ధారణ చేస్తామని పోలీసులు తెలిపారు.. గత వర్షాకాలంలో వరదల్లో కొట్టుకు వచ్చిన మృతదేహమా, లేక మిస్సయిన బొగ్గుల శ్రీను మృతదేహమా అనేది పోలీస్ శాఖ ద్వారా తెలియాల్సి ఉంది.

# బాలికలకు హెచ్పివి టీకాలు..



వెంకటాపురం నుగూరు ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ...

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో, మండలం సెక్టార్ వన్ రంగరాజపురం పరిధిలోగల బాలికల ఉన్నత పాఠశాల.,,కేజీబీవీ విద్యార్థులకు వెంకటాపురం సిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శివాజీ ఆధ్వర్యంలో, హెచ్ పి వి వ్యాక్సిన్ గురించి విద్యార్థులకు టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం గ్రామాలలో, ఇంటింటి కి తిరుగుతూ బాలికల తల్లిదండ్రులకు, హెచ్ పి వి టీకా ప్రాముఖ్యత, విశిష్టత, చే కూర్చే ప్రయోజనాలను వివరించారు. బాలికలు హెచ్ పి వి టీకా వేసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ను దరి చేరనీయదని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని,విద్యార్థి తల్లిదండ్రులకు 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేజీబీవీ విద్యార్థులు 9 మంది కి టీకా వేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శివాజి, హెడ్ నర్స్ కాంత కుమారి. ఫార్మసిస్టర్ మీనా,హెచ్ ఈ ఓ కు ప్పిలి కోటి రెడ్డి,ఏఎన్ఎం. భారతమ్మ .రోజా రాణి. సుశీల. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు "ఏక్తా

# 86 బృందం" దాతృత్వం





**అమీన్పూర్ , ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏక్తా 86 బృంద సభ్యులు తమ సొంత నిధులతో బండలు వేయించే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఆయన సైతం ఏక్తా 86 బృంద సభ్యుడిగా పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రముఖ కవి గురజాడ అప్పారావు చెప్పినట్లుగా సొంత లాభం కొంత మానుకో పొరుగు వానికి సాయపడవోయ్. అనే సూక్తిని ఉదహరిస్తూ ఏక్తా బృందం చేసిన ఈ సేవ నిజంగా అభినందనీయం అని కొనియాడారు. పేద పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విధంగా సౌకర్యాలు కల్పించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతుల కల్పనకు పెద్ద మనస్సుతో వ్యాపారులు రాజకీయ నాయకులు ముందుకు వచ్చి ఆ వసతులు కల్పన ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఉపయుక్త కరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, ఏక్తా 86 అధ్యక్షులు జయరాం రెడ్డి, మాజీ అధ్యక్షులు మురళీధర్ వర్మ, ఏక్తా 86 సలహాదారుడు ప్రభాకర్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ ఖదీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గాదే సుధాకర్, ఎత్త 86 ప్రధాన కార్యదర్శి శ్యామ్, ఏక్తా 86 బృంద సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్షికోత్సవ సందర్భంగా అంగరంగ వైభవంగా

# శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణ మహోత్సవం....



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 9 (పోరు తెలంగాణ న్యూస్);**

కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మ దేవాలయంలో ఈ సందర్భంగా దేవాలయ 28వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకొని శుక్రవారం ఉదయం 10:45 గంటలకు ఉత్తరాషాఢ నక్షత్ర యుక్త మిథున లగ్న పుష్కరాంశ సముహూర్తంలో పెద్దమ్మ-పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం ఓడి బియ్యం సమర్పణ, అమ్మవారి ఊరేగింపు, సాయంత్రం భక్తులు బోనాలు సమర్పించారు. ఈ మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి అభిషేకం మరియు పూజలు నిర్వహించి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగరపు ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులు పున్న లక్ష్మణ్ , ఉపాధ్యక్షులు అబ్రబోయిన పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన రాజేందర్, ఉప కార్యదర్శి బట్టు రాజు, కోశాధికారి గంప సంతోష్, సర్పంచ్ ఐరన్ నరసయ్య, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, కాంగ్రెస్,పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ వార్డు మెంబర్ కటిక శ్రీనివాస్, బత్తిని సిద్ధ రాములు, ఐరెన్ రాజేందర్, పాలకుర్తి శేఖర్, మాజీ బిక్నూర్ మార్కెట్ చైర్మన్ కుంచాల శేఖర్, కనుగంటి నాగరాజ్, కడారి రమేష్ పెద్దమ్మ గుడి ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# గూడ్స్ రైలు ఢీకొని వృద్ధురాలు మృతి



**నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 11 ( ప్రజా ప్రతిభ)**

మోర్తాడ్ మండలం దొనకల్ గ్రామ శివారులోని సంతోష్ నగర్ కాలనీ సమీపంలో గుడ్స్ రైల్ ఢీకొని దండగుల లక్ష్మవ్వ(81) మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ హనుమా గౌడ్ తెలిపారు. వృద్ధురాలు మతిస్థిమితం సరిగా లేక రైల్వే పట్టాలపై వెళ్తుండగా గూడ్స్ రైడ్ ఢీకొని ఉండవచ్చని తెలిపారు. మృతురాలికి ఏడుగురు సంతానం ఉండగా ఐదుగురు మృతి చెందగా ఇద్దరు ఉన్నారు. ఆ వృద్ధురాలని పట్టించుకోకపోవడంతో మతిస్థిమితం సరిగా లేకపోవడంతో రైల్వే పట్టాలపై నడుస్తూ ఉండగా గూడ్స్ రాయల్ ఢీకొని ఉండవచ్చని తెలిపారు. మృతురాలి కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టంపు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## వెంకటాపురంలో

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 11 ప్రజా ప్రతిభ....**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా .మండల ఎంఆర్పిఎస్ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ మాట్లాడుతూ. మహాత్మ జ్యోతిరావు పూలె వైతాళికుడు, సామాజిక విప్లవకారుడు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి. భారతదేశంలోని 90 శాతం ఉన్న మహిళలకు, బహుజనులకు, ఆధునిక విద్య లేకపోవడమే అన్న సత్యాన్ని తొలిసారి గుర్తించిన మహాత్మా పూలే అని అన్నరు. భార్య సావిత్రిబాయి పూలే 1848. సంవత్సరం జనవరి 1. న తొలిసారిగా బాల బాలికలకు ముఖ్యముగా దళిత బాలికలు బహుజనుల కోసం పాఠశాల ప్రారంభించి, తొలి ఉపాధ్యాయుని రాలుగా, సావిత్రిబాయి పూలే బాలికల విద్యకు ఆరంభం పలికారని తెలిపారు. మహారాష్ట్రలో బాలికల విద్యను వ్యతిరేకించే మూడ బ్రాహ్మణ వాదుల మధ్యన ఎవరు చేయలేని, ఒక సాహస కార్యాన్ని ఈ దంపతులు నాంది పలికారు.సావిత్రిబాయి పూలే, ఆ రోజుల్లో ఆమె పాఠశాలకు వెళ్లే సమయంలోను తిరిగి వచ్చే సమయంలోను, ఆమెపై పేడ నీళ్లు చల్లి సాంప్రదాయ బ్రాహ్మణ వాదులు అక్కసు తీర్చుకునేవారు. చివరకు సాంప్రదాయవాదుల ఒత్తిడికి లొంగిన మహాత్మ జ్యోతిరావు పూలే తండ్రి, ఆ భార్య భర్తల ఇద్దరినీ ఇంటి నుండి గెంటి వేశాడు. అయినా ఆ దంపతుల దీక్ష సడల్లేదు. సాహసో పేతంగా నడిపించారు. ఇంత గొప్ప మహనీయుల త్యాగాలను. మరువలేనివని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. యాసం మహేష్ మాదిగ, కోకిల మల్లికార్జున్ మాదిగ, కనుక ముత్తయ్య మాదిగ, కొడారి సత్యం మాదిగ, గుగ్గిళ్ళ కళ్యాణ్ మాదిగ, చెన్నం సత్యం మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు ప్రచారంపై మంత్రి సీతక్క ఘాటు హెచ్చరిక

## "తప్పుడు మాటలు మాట్లాడితే చెప్పు తెగుద్ది"

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 11 ( ప్రజా ప్రతిభ ):**



రాష్ట్ర మంత్రి సీతక్క తప్పుడు ప్రచారం, నిరాధార ఆరోపణలపై తీవ్రంగా స్పందిస్తూ ఇకపై అలాంటి చర్యలను అసలు సహించబోమని స్పష్టం చేశారు. ములుగు జిల్లాలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం ఘనంగా, పండుగ వాతావరణంలో జరిగింది. మహేష్ గౌడ్ హాజరవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా స్థాయి కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు హాజరవడం ఇదే తొలిసారి కావడంతో నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పార్టీ పదవులు పొందడం గొప్ప విషయం కాదని, ప్రజల కోసం కష్టపడి పనిచేసే వారికే నిజమైన గుర్తింపు లభిస్తుందని అన్నారు. పనితీరు లేకపోతే పార్టీ పక్కన పెడుతుందని హెచ్చరించారు. కష్టపడి పనిచేసిన నాయకులకే ఉన్నత పదవులు దక్కుతాయని, అందుకు మహేష్ గౌడ్ ఎదుగుదలనే ఉదాహరణగా పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. గత పదేళ్లలో తెలంగాణను తమ సొంత ఆస్తిగా భావించిన నాయకులు ఇప్పుడు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు. "ఆధారాలు లేకుండా మాట్లాడితే సహించం. తప్పుడు మాటలు మాట్లాడితే చెప్పు తెగుద్ది" అంటూ మంత్రి తీవ్ర హెచ్చరిక చేశారు. అవసరమైతే కోర్టులను ఆశ్రయించి పరువు నష్టం దావాలు వేస్తామని తెలిపారు. ఇప్పటికే కొంతమందిపై సైబర్ క్రైమ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అంగన్వాడీ సిబ్బందికి ఫోన్ల కొనుగోలు విషయంలో వచ్చిన అవినీతి ఆరోపణలను ఆమె ఖండించారు. కేంద్రం సూచించిన నిబంధనల ప్రకారం పారదర్శకంగా



టెండర్ ప్రక్రియ నిర్వహించామని తెలిపారు. మొదట రూ.14,000 కోట్ వచ్చినప్పటికీ దాన్ని రద్దు చేసి, చివరకు రూ.11,650కు ఫోన్లు కొనుగోలు చేసినట్లు వివరించారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు లెక్కలు చెబుతున్నాయని అన్నారు. బస్సు ఉచిత ప్రయాణం, మహిళలకు రుణాలు, రైతులకు మద్దతు వంటి పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటిపై దుష్ప్రచారం జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు సంతోషంగా ఉంటే ప్రతిపక్షాలకు అసహనం పెరుగుతోందని విమర్శించారు. మేడారం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులపై వచ్చిన విమర్శలను కొట్టిపారేసిన ఆమె, గద్దెల వద్ద జరిగిన ప్రమాదాన్ని రాజకీయంగా వాడుకోవడం సరికాదని అన్నారు. పనుల్లో లోపం ఉంటే సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చివరగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తప్పుడు ప్రచారాన్ని గట్టిగా ఎదుర్కొని పార్టీ ప్రతిష్టను కాపాడాలని పిలుపునిచ్చారు. ఎవరైనా అసత్య ఆరోపణలు చేస్తే వెంటనే స్పందించి, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్కకు ఘన స్వాగతం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11( ప్రజా ప్రతిభ )**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో లీలా గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి సీతక్క హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వారికి శాలువాలు కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, డాక్టర్ మల్లెబోయిన సంతోష్, వేల్పూరి సత్యనారాయణ, బొచ్చు సమ్మయ్య, బొమ్మకంటి రమేష్ వర్మ, ఓడెలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రమాణ స్వీకారం పండుగ వాతావరణంలో జరిగింది. నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా పనిచేయాలని, గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును ప్రజలకు చేరవేయడం, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ఖండించడం వంటి అంశాలపై నాయకులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపిందని, రానున్న రోజుల్లో పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**అమీన్పూర్,ఏప్రిల్ 11( ప్రజా ప్రతిభ ):**

రామచంద్రపురం విద్యుత్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ ఉద్యోగులు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగిన నిర్వహించారు వారు పూలె చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి రావు పూలేకు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు అపారమని అన్నారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మి, మహిళల విద్యకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ప్రస్తుత సమాజంలో కూడా ఆయన ఆలోచనలు ఎంతో ప్రాసంగికమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఏ డి ఈ, లక్ష్మణ్, చింత గోపాల్, దాకూరి అశోక్ గౌడ్, నాయకోటి నవీన్,32 వార్డ్ కౌన్సిలర్, టి పి డి ఏ జనరల్ సెక్రటరీ సిద్ధరాజు, మధుసూదన్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి, అనంతరం రెడ్డి, మురళి,మధు తదితరులు పాల్గొన్నారు.



## సమాజమే ముఖ్యమని సమాజం కోసం

# కృషిచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

- టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

- విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

- సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావీణ్య



సంగారెడ్డి, ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ):



సమాజమే ముఖ్యమని సమాజం కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు జిల్లాలో శనివారం సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, మహిళా విద్య కోసం చేసిన కృషిచిరస్మరణీయమన్నారు.ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలని ఆశించిన గొప్ప సంఘసంస్కర్తగా ఆయనను కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవల వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి, భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లాలో డిగ్రీ, జూనియర్ కళాశాలల బాలికలకు హాస్టల్ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని అన్నారు. మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే సేవలను గుర్తుచేశారు. పూలే దంపతుల స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. జిల్లాలో బీసీ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం సి.ఎస్.ఆర్ నిధుల కింద రూ.35 లక్షలతో ట్రంక్ బాక్సులు తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే రూ.1.52 కోట్ల వ్యయంతో హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్-ఇన్-వన్ గైడ్స్ అందజేసినట్లు, గత సంవత్సరం పదవ తరగతిలో 99.5 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా గ్రూప్స్, యూపీఎస్సీ పరీక్షలకు కోచింగ్‌తో పాటు అవసరమైన మెటీరియల్ అందించామని కలెక్టర్ తెలిపారు. బిసి ల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 11 ( ప్రజా ప్రతిభ)



మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దుబ్బ లోని మున్నూరు కాపు కల్యాణ మండపంలో పూలే జయంతి వేడుక నిర్వహించారు. అంతకుముందు వినాయకనగర్ లోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉమారాణి, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, బీసీ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు మహాత్మ జ్యోతిబాపూలే కొనసాగించిన కృషి అమోఘమని అన్నారు. అడుగడుగునా అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏమాత్రం చలించకుండా సాంఘిక దురాచారాలను దూరం చేసేందుకు పూలే ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. అణగారిన వర్గాలు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా విశేషంగా కృషి చేశారని, మహిళల విద్య కోసం ప్రత్యేకంగా మొట్టమొదటి పాఠశాలను స్థాపింపజేశారని అన్నారు. ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం బీ.సీ గురుకులాలకు జ్యోతిబాపూలే పాఠశాలలుగా నామకరణం చేస్తూ నాణ్యమైన భోజనం, వసతి సదుపాయాలు కల్పిస్తోందన్నారు. మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ వారి ఆశయాల సాధన కోసం కృషి చేసినప్పుడే మన జీవితానికి కూడా సార్థకత చేకూరుతుందన్నారు. జ్యోతిబా పూలే చూపిన బాటలో పయనిస్తూ, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. జయంతి సభలో మేయర్ ఉమారాణి, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ లు మాట్లాడుతూ, జ్యోతిబా పూలే సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, బీసీ సంఘాల బాధ్యులు బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్, నరేందర్ గౌడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండను గోదావరి నిటితో ముంచండి

## - ఖిల్లా పరిరక్షణ సమితి








నిజామాబాద్ బ్యూరోఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

నిజామాబాదు జిల్లా బాల్కొండ ను గోదావరి నిటితో ముంచాలని కోరుతూ అల్లా కొండ (బాల్కొండ)ఖిల్లా పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు బుసం సత్యనారా యణ,కార్యదర్శి బి. ఆర్. నర్సింగ్ రావు శనివారం రోజు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి పంపిన వినతి పత్రంలో కోరారు.ఇందుకు సంబశీదించిన వివరాలు వివ రాలు ఇలా ఉన్నాయి.బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం ఎలాగో గోదావరి నదికి సమీ పంలో ఉందని , బాల్కొండ నియోజక వర్గంలోని అన్ని రాజ కీయ నాయకులు ఒకటై రూ,, 1లక్ష కోట్ల రూపాయలతో " గోదావరి నది ఎగువ ప్రత్యేక ఎత్తి పోతల పథకం " మంజూరి చేయించి భారీ నీటి పంపింగ్ యంత్రాలు పెట్టి ముంపు గ్రామంగా ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేసారు.బాల్కొండ ముంపుకు గురైై జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో కోజాన్ కొత్తూరు లాగా ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి చెందుతుంది.తెలంగాణ - పాపి కొండలు బాల్కొండ ముంపుకు గురైతే గోదావరి నది మధ్యలో నీటితో ఉన్న శ్రీరాంపూర్ కొండ ప్రకృతి సౌందర్యంగా ఉందని దీనికి తోడు మరో వైపు తొమ్మిది కొండల నడుమ బాల్కొండ గోదావరి నీటితో నిండి పోయి పాపి కొండలు లాగ ప్రత్యేక పర్యాటక కేంద్రంగా సంవత్సరానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని" వారు పేర్కొ న్నారు.ఇంతే కాకుండా బాల్కొండ లో సర్కార్ భూములతో పాటు 1059 ఏర్పడ్డ పురాతన ఖిల్లా భూములు కూడా "భూకబ్జా దారులచే కబ్జాలు కాకుండ ఖిల్లాలో ఇప్పటికి పూర్వపు కట్టడాలు పర్యాటకులకు శోభపమాయంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు.గోదావరి నీటితో 4 జిల్లాలకు అదనంగా నీరు 26-07-1963 లో భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ చే గోదావరి నదికి శంకుస్థాపన చేసి ఆసియా ఖండం లోనే 42 గేట్స్ వెడల్పు తో " పోచంపాడ్ భారీ నీటి పారుదల ప్రాజెక్ట్ గ నామ కరణం చేశారని వారి గుర్తు చేసారు.కానీ " అంగట్లో అన్ని ఉన్న - అల్లుని నోట్లో శని - పిల్ల నీళ్లడా లేదు అంటే - అల్లుడే కారణం " అన్నట్లుగా 1963 నుండి 2026 దాదాపు (63) సంవత్సరాలనుండి పోచంపాడ్ ప్రాజెక్ట్ గోదావరి నీరు జగిత్యాల, కరీంనగర్,వరంగల్, ఖమ్మం, జిల్లాల్లోని ఇంకా మిగిలి పోయిన గ్రామాల రైతులకు వ్యవసాయశీ చేసుకొనేశీదుకు అవకాశం లేకుండా పోయిందని బాల్కొండ గ్రామాన్ని ముంపు గ చేస్తే పోచంపాడ్ ప్రాజెక్ట్ నీటి సామర్థ్యశీ పెరుగుతుందని దీనివల్ల కొన్ని లక్షల ఎకరాల వ్యవసాయశీ సాగులోకి వస్తుందని వారు వివరించారు.ముంపు గ్రామంగా మారతే ఎన్ని లాభాలో ?బాల్కొండ వేరే జిల్లాలో ముంపు గ్రామంగా ఏర్పాటు అవుతే బాల్కొండ లో ఒక్క ఇళ్ళు కోల్పోతే పది ఇళ్ళు కోల్పోయా మని ఐదు ఏళ్లకు ఒక సారి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారితే ఒకటికి పది సార్లు నష్ట పరిహారం పొందేశీ దుకు అవకాశం ఉంటుందని, పైగాదేశ స్వతంత్రం నుండి బస్టాండ్ లేదని, బాల్కొండ పేరుకే అసెంబ్లీ నియోజక వర్గశీ, ముంపు గ్రామంగా మారుతే బాల్కొండ లో బస్టాండ్ ఏర్పాటు అవుతుందని, బాల్కొండ జనాభా భీమ్ గల్ కంటే ఏక్కువే కానీ భీమ్ గల్ మున్సిపాలిటీ అయిందని, బాల్కొండ వేరే జిల్లాలో ముంపు గ్రామంగా మారుతే బాల్కొండ మున్సి పాలిటీ తప్పకుండ అవు తుందని,అలాగే బాల్కొండలోనిభూకబ్జా దారులు గూట్టాలన్ని జె. సి. బి లతో త్రవ్వి లెవెల్ అయిన భూములకు నఖిలి పట్టాలు ఉండవు ఇందులో రెవెన్ని వారికి అందె " అమ్మమ్మ య్యా " హడావిడి హంగామాలు ఉండవని,పైగా అక్రమ మొరం దందా అసలే ఉండదని,పైగా ప్రభుత్వ భూములు ఖిల్లా భూములు కబ్జాలు అవుతున్న రెవెన్యూ వారు నోరు మేదపడం లేదు పైగ ఏ రాజ కీయ పార్టీలు పట్టించుకోవడానికి ఆష్కారమే లేకుండా ఉంటుశీదని,అసలు బాల్కొండ ని ముంపు గ్రామంగా చేస్తే "సర్కార్ భూములతో " పాటు " పురాతన ఖిల్లా ఉండ దని " దీనివల్ల బాల్కొండ లోని భూకబ్జా దారులతో "యే లొల్లి ఉండదని వారి స్పష్టం చేసారు. ముంపు గ్రామంగా వేరే జిల్లాలో ఏర్పటు అయితే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వల నుండి వచ్చే నిధులతో అన్ని రోడ్ల తో పాటు మురికి కాలువలు చక్కగా నిర్మాణం అవుతాయని,పైగా గ్రామం అభివృద్ధి చేసుకొనే అవ కాశం ఉంటుంది,ఉపాధి హామీ నిధులు అధికారుల జేబు ల్లోకి పోకుండా ఉంటుంది పైగా ఉపాధి కూలీలు ఉండరని, ప్రభుత్వం ఇచ్చే 0.25 పైసల వడ్డీ మహిళా సంఘాలకు ఇచ్చే నగదును మస్కట్ వడ్డీలకు ఇచ్చుకుంటే వడ్డీలకు తీసుకున్న వారితో లొల్లి ఉండదని,పైగా వెలుగు సిబ్బంది మహిళా సంఘాలకు లక్షల్లో అప్పులు ఇప్పించి నందుకు వెలుగు సిబ్బందికి ఇచ్చే " అమ్మమ్మయ్యా " ల హంగామాలు ఉండవని,ఇది ఇలా ఉండగా బాల్కొండ వేరే జిల్లాలో ముంపు గ్రామంగా మారితే మందు ప్రియులకు "గల్లీ కి ఒక లిక్కర్ షాపు" కాకుండ ఒకే బీర్ / బ్రాండీ షాప్ ఏర్పాటు అవుతుంది.దీని వల్ల సంపూర్ణ మద్యానిషేధం గ్రామంగా పేరు వస్తుందని కావున అన్ని రాజ కీయా పార్టీ నాయ కులు తమ తమ పార్టీల అగ్ర నాయకులతో ముచ్చటించి ముందు చూపుతో భవిష్యత్తు తరాల పిల్లలకు ఉపయోగ కరంగా ఉండేందుకు బాల్కొండ ను గోదావరి నీటిలో కలపాలని గొల్ల మల్లేష్, బుసం సత్యనారా యణ బి. ఆర్. నర్సింగ్ రావు విజ్ఞప్తి చేసారు.

## 28వ వార్షికోత్సవ సందర్భంగా అంగరంగ వైభవంగా శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణ మహోత్సవం...





కామారెడ్డి జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ);

కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మ దేవాలయంలో ఈ సందర్భంగా దేవాలయ 28వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకొని శుక్రవారం ఉదయం 10:45 గంటలకు ఉత్తరాషాడ నక్షత్ర యుక్త మిథున లగ్న పుష్కరాంశ సముహూర్తంలో పెద్దమ్మ-పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.అనంతరం ఓడి బియ్యం సమర్పణ, అమ్మవారి ఊరేగింపు, సాయంత్రం భక్తులు బోనాలు సమర్పించారు.ఈ మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి అభిషేకం మరియు పూజలు నిర్వహించి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగరపు ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులు పున్న లక్ష్మణ్ , ఉపాధ్యక్షులు అబ్రబోయిన పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన రాజేందర్, ఉప కార్యదర్శి బట్టు రాజు, కోశాధికారి గంప సంతోష్, సర్పంచ్ ఐరన్ నరసయ్య, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, కాంగ్రెస్,పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ వార్డు మెంబర్ కటిక శ్రీనివాస్, బత్తిని సిద్ధ రాములు, ఐరెన్ రాజేందర్, పాలకుర్తి శేఖర్, మాజీ బిక్నూర్ మార్కెట్ చైర్మన్ కుంచాల శేఖర్, కనుగంటి నాగరాజ్, కడారి రమేష్ పెద్దమ్మ గుడి ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్








మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 11(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

యువతను మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ సునీతా దేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ డా:శివదయాలతో కలిసి మత్తుపదార్థాల చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు. మత్తుపదార్థల చికిత్స కేంద్రం పని విధానాన్ని, ల్యాబ్ లను, కౌన్సిలింగ్ ప్రదేశాన్ని, చికిత్స విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సూపర్డెంట్ ఛాంబర్ లో వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని, చెడు వ్యసనాలు అలవాటు పడిన వారిని తక్షణమే చికిత్స అందించి, సాధారణ వ్యక్తులుగా తీర్చిదిద్దాలని వైద్యులకు పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మత్తు పదార్థాలు బానిసైతే జీవితాలు చీకటి మార్గం వైపు పయనిస్తాయని, అలాంటి చెడు దారిని ఎన్నుకోకుండా యువత సన్మార్గం వైపు ప్రయాణించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నియంత్రణపై వైద్య విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రం, షీల్డ్ ను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ మహేష్ వైద్యాధికారులు , వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు

### ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన

### రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్

రామగుండం ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)



గోదావరిఖని లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు రాజేష్ టాకీస్ సమీపంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రామగుండం నగరపాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

### రామగుండం ఎమ్మెల్యే

## రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు

**100 రోజుల ఉపాధి హామీ కూలీలను**

**కలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్**







**రామగుండం ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)**

బ్రాహ్మణపల్లి గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు లంబడి తండాలో 100 రోజుల ఉపాధి హామీ కూలీలను కలుసుకుని వారి పనితీరు సమస్యలు గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ ఈ సందర్భంగా కూలీలతో ముచ్చటిస్తూ వారి కష్టాలను అర్థం చేసుకుని, అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు అదే సమయంలో కూలీలకు క్యాప్స్ పంపిణీ చేసి, ఎండలో పనిచేస్తున్న వారికి అవసరమైన సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ముత్తారంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సామాజిక విప్లవకారుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీసీ నాయకులు**

**కుల రహిత సమాజం కోసం పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు**



**మంథని ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా ముత్తరం మండల కేంద్రంలో బీసీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, ఉప సర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, వార్డు మెంబర్ పింగళి మౌనిక సురేందర్, మండల బీసీ సంఘం అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పప్పు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం, మహిళా విద్య కోసం పూలే చేసిన పోరాటం దేశ చరిత్రలో మరువలేనిదన్నారు. వెనుకబడిన వర్గాలకు విద్యను అందించి వారి సామాజికాభివృద్ధికి పూలే పునాదులు వేశారని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగడమే మనం ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమ్ము వినోద్‌కుమార్, పింగళి యుగంధర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు గట్టు రమేష్, చొప్పరి శివరాజం, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# కులాన్ని, అంటరానితనాన్ని పేదరికాన్ని దూరం చేసే శక్తి, ఆయుధం

**"చదువు" ఒకటేనని నిరూపించిన వారు జ్యోతిరావు పూలే పూలే.**

**వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా జ్యోతిరావు పూలే గారి 199 వ జయంతి....**

**విద్య, సమానత్వం కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలని కొనసాగిద్దాం**


**ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అక్బర్**

**ఉపాధ్యక్షుడు తేజ..**

**వికారాబాద్ ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ ):-**

ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆఫీసులో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహనీయులలో అగ్ర గన్యులని. మనువాదానికి వ్యతిరేకంగా దేశంలో మహిళలలు కూడా విద్యను అందించాలని, శూద్రులు పీడిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న కుల వివక్ష, అజ్ఞానం, అన్యాయాలను ఎదుర్కొనేందుకు విద్యే ప్రధాన ఆయుధమని పూలే చూపించిన మార్గం నేటి యువతకి ఆదర్శంగా నిలుస్తుంది . ప్రస్తుత కాలంలో కూడా సమాజంలో అసమానతలు కొనసాగుతున్నాయని, వాటిని నిర్మూలించడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుల మతాల పేరుతో దేశాభివృద్ధి సాధ్యం కాదని సమాజంలో సామాజిక సమానత్వం పూలే గారి ఆశయాలను అనుసరించి ప్రతి ఒక్కరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్ విడుదల చేయాలి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ దీపక్ అనిల్ సందీప్ చందు తదితరులు పాల్గొన్నారు





# పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి

**మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ.**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**





**మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 11(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )**

పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని ధ్యాన్చంద్ చౌరస్తాలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి.వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం.**

**మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను ఆచరించాలి.**

**తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని తమ ఆటపాటలతో సభా ప్రాంగణాన్ని ఉత్తేజపరిచారు.**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా.సింగ్.**



**మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 11(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )**

శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో అదరపు కలెక్టర్ నగేష్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ , వివిధ కుల సంఘాల నాయకులలతో కలిసి కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నివాళులు అర్పించారు.లిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసం అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా విప్లవానికి నాంది పలికిన ఆయన మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి శ్రమించి, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు.దేశంలోని అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ప్రస్తుత ప్రభుత్వానికి మార్గదర్శకమని అన్నారు.అంతకుముందు వివిధ కుల సంఘాల నాయకులు జ్యోతిబాపూలే గొప్పదనాన్ని వివరిస్తూ వక్తలు తమ సందేశాన్ని విన్నవించారు.

ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దొంతి నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు





## ఆధునిక యుగ తథాగతుడు

# మహాత్మా జ్యోతిరావు పూలే

## నేడు, ఏప్రిల్ 11 రాష్ట్రపిత మహాత్మా జ్యోతిరావు పూలే 200 జయంతి

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 11(ప్రజాప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

ప్రాచీన యుగంలో బుద్ధుడు, ఆదునిక యుగంలో మహాత్మా జ్యోతిరావు పూలే నాకు గురువులు' అని భారత రాజ్యంగా నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. దళిత, గిరిజన, బలిహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా 'రాజ్యాధికార సాధనకి' కృషి చెయ్యాలని పూలే సూచించారు. ఆ సూచనను డా. అంబేద్కర్ మనస్ఫూర్తి గా అంగీకరించారు కనుకనే నవీన యుగంలో పూలే నాకు గురువని ఆయన అన్నారుభారతజాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని పూణే నగరంలో జన్మించారు. తల్లితండ్రులు గోవిందరావు పూలే, చిమనాభాయి. బాల్యంలోనే తల్లిని కోల్పోయారు జ్యోతిరావు పూలే. మాలి కులంలో పుట్టిన పూలే చిన్ననాటి నుంచి ఆధిపత్య కులాల అహంకరానికి గురయ్యారు. పీష్వాల పాలనాకాలమది. క్రింది కులాల పిల్లలు కేవలం పశువులు, గొర్రెలు మేపటానికే పరిమితమయ్యేవారు. మట్టిపనులు చేసేవారు. పూలే పూర్వీకులు పీష్వాలకు పూలు, పూలదండలు తీసుకువెళ్ళేవారు. పూలదండలు అల్లేవారు కాబట్టే వారి కులానికి 'మాలి' అనే పేరు వచ్చింది. జ్యోతిరావు పూలే చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవారు. ఏడేళ్ల వయసులో మరాఠా పాఠశాలలో చేరారు. ఇది సహించలేని కొన్ని కులాలవారు పూలే కుటుంభంపై దాడి చేశారు. శూద్రులు చదువుకుంటే కరువుకాటకాలు వస్తాయని, ధర్మం నశించిపోతుందని వాపోయారు. వారి ఆగ్రహానికి గురికావలిసి వస్తుందని భయపడిన పూలే తండ్రి చదువుని మధ్యలో మాన్పించారు. అవి భాల్యవివాహపు రోజులు. పదమూడు సంవత్సరాల వయస్సులో పూలే సావిత్రిభాయిని వివాహం చేసుకున్నారు. వివాహానంతరం పూలే తన చదువును కొనసాగించేరు. ఆ రోజుల్లో ఒక ఆధిపత్య కుల వివాహానికి పూలే వెళ్లారు. ఈ విషయం ఆరోజుల్లో పెద్ద కలకలం రేపింది. ఒక శూద్రడిని వివాహానికి పిలవడం పట్ల సంప్రదాయ ఆధిపత్య కులపెద్దలు పెద్ద యాగి చేశారు. పూలే రాకతో తమ కులం అపవిత్ర అయ్యాపోయిందని గగ్గోలు పెట్టారు. ఈ విషయం జ్యోతిరావు పూలే అవమానంగా భావించారు.మహారాష్ట్ర ఋషులు తుకారాం, జ్ఞానేశ్వర్, క్రైస్తవ సంస్కర్త మార్టిన్ లూథర్ల రచనలు చదివి పూలే స్పూర్తి పొందారు. సమాజంలో అసమానతలకు కులవ్యవస్థే మూలమనే సత్యాన్ని జ్యోతిరావు పూలే గ్రహించారు. ఈ అసమానతలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల వారిని చైతన్యం చేయుటకు పూలే సంకల్పించారు. శూద్ర, అతిశూద్ర కులాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా విద్యావంతులు కావాలని పూలే పిలుపునిచ్చారు. పూణే నగరం లో పాఠశాలను నిర్మించారు. తానే స్వయంగా విద్యావతిగా చేసిన భార్య సావిత్రిభాయిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా నియమించారు. సావిత్రిభాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు.మహిళలకు చదువు నేర్పి చైతన్యం చేస్తున్నందుకు జ్యోతిరావు పూలే కుటుంభంపట్ల కొన్ని కులాలవారు పలు ఆంక్షలు విధించారు. అయిన పూలే వెనకడుగు వేయలేదు, ఎవ్వరికీ బెదరలేదు. మహిళను విద్యావంతులుగా చేసే కృషిని ధైర్యంగా కొనసాగించారు. ఆ కృషిలో ఘనమైన పురోగతిని సాదించారు. శూద్ర, అతిశూద్ర కులాల మహిళలలో విద్యావికాశాన్ని సాదించినందుకు బ్రిటిష్ వలస పాలకులు పూలేని ఘనంగా సన్మానించారు.పూలే, సావిత్రిభాయి దంపతులకు సంతానం కలగలేదు. ఒక వితంతువుకు పుట్టిన బిడ్డను దత్తత తీసుకున్నారు. ఆ బిడ్డకు యశ్వంత్ అనే నామకరణం చేసి పెంచుకున్నారు. రైతు కూలీలు, వ్యవసాయదారుల కష్టాలను వివరిస్తూ 'గులాంగిరి' అనే పుస్తకాన్ని పూలే రచించారు. ఇది ఆయన రచనలో కెల్లా తలమానికమైనది. అలాగే కొన్ని వర్గాలవారు చేస్తున్న దోపిడిని వివరిస్తూ 'తృతీయ రత్న' అనే నాటకాన్ని కూడా పూలే వ్రాశారు. ఈ నాటకం పెద్ద సంచలనం సృష్టించింది. 'రైతు కోరడా' అనేది పూలే మరో గ్రంథం. "శూద్రులకు విద్యలేనందున జ్ఞానం లేకుండా పోయిందని, జ్ఞానం లేనందున నైతికత లుప్తమయ్యిందని, నైతికత లేనందున ఐక్యమత్యములోపించిందని, ఐక్యమత్యము లేనందున శక్తి కుంటుపడుతుందని, శక్తి లేకపోతే శూద్రులు అణిచివేతకు గురవుతున్నారని పూలే మహాశయుడు వివరించారు.'సత్యశోధక సమాజాన్ని' అనే సంస్థను స్తాపించి సత్య ధర్మాన్ని పూలే ప్రచారం చేశారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారు. గుజరాత్ రాష్ట్రాన్ని వరదలు అతలాకుతలం చేసినప్పుడు పూలే ఆయన అనుచరులు వరద ప్రాంతానికి వెళ్ళి సహాయమందించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అధర్స, స్ఫూర్తిదాయక గ్రంథం. సామాజిక సమరానికి ఒక ప్రతీక. సమసమాజ స్థాపనకు మార్గం. వర్తమాన భారతదేశంలో అసంఖ్యాకులు పూలే జీవితం, కృషి నుంచి స్పూర్తి పొందుతున్నారు. భావితరాలకు మానవతావిలువలు తెలియజేసేవిధంగా అన్ని స్థాయిలలో పూలే జీవితాన్ని పాఠ్యంశ్యము గా ఉంచాలని ఫులేవాదులు కోరుతున్నారు. పూలే జన్మదిన్నాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సామజిక సాధికారత దినోస్తవంగా' ప్రకటించి అధికారకంగా జయంతి వేడుకలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే మరణించిన ఏడాదికి భారత రాజ్యంగ నిర్మాత డా. భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జన్మించారు. ఇది కాకతాళీయామే అయినా పూలే ఆశయ సాదనకు మరో మహాత్ముడు జన్మించినట్లయ్యింది. సమసమాజ స్థాపనకు, అనాగారిన వర్గలకోసం పాటుపడిన పూలే జన్మదిన్నాన్ని భారతీయులు అందరు గుర్తుంచు కోవాలిసిన అవసరం ఎంతైనా ఉన్నది. బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం, దళిత, గిరిజన జాతి సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన పూలే 1890 నవంబరు 28న కాలధర్మం చెందారు. దేశ, జాతి, ప్రజా స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జ్యోతిరావు పూలేని మహారాష్ట్ర వాసులు 'రాష్ట్రపిత'గా పిలుస్తుంటే, భారతదేశ ప్రజలు 'మహాత్ముడని' తమ మనసుల్లో నిలుపుకున్నారు. మహనీయుడు పూలే గారి 200వ జయంతి సందర్భంగా స్మరిద్దాం.. సమాజహిత ఆశయ సాధనకు కృషి చేద్దాం.

జై పూలే.. జైజై పూలే..లిమీ ఆకుల పెంటయ్య.

## ఎండపల్లిలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఎండపల్లి,ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ):

భారతదేశ సామాజిక విప్లవకారుడు, గొప్ప ఆలోచనాపరుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఎండపల్లి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలిలో మహనీయుల జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జయంతోత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమార స్వామి మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాలు, దళితులు,మహిళల హక్కుల కోసం పూలే చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు.విద్య ద్వారానే అజ్ఞానం, పేదరికం తొలగిపోతాయని నమ్మిన పూలే, 1848లో పూణేలో మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారని గుర్తుచేశారు.తన భార్య సావిత్రీబాయికి చదువు నేర్పి, దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా 'సత్యశోధక సమాజ్'ను స్థాపించి, అణగారిన వర్గాల్లో ఆత్మగౌరవాన్ని నింపారని తెలిపారు. తన ఇంట్లోని నీటి కుంటను దళితులకు కేటాయించి అప్పట్లోనే అస్పృశ్యతపై తిరుగుబాటు చేసిన మహనీయుడని పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పూలేను తన గురువుగా భావించేవారని, నేటి ఆధునిక సమాజంలో బలహీన వర్గాలకు అందుతున్న విద్యావకాశాలకు పూలే వేసిన పునాదులే కారణమని అభిప్రాయపడ్డారు. ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ యువజన కార్యదర్శి ఎలుక రాజు, బీసీ సెల్ మండల అధ్యక్షులు పోలోజు శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులు చీపెల్లి శంకరయ్య, సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి, నాయకులు కందికట్ల అమృత రాజేష్, నస్పూరి మల్లేష్, మంతెన లక్ష్మణ్, దేవి రవీందర్ రెడ్డి, మల్ల తిరుపతి, వడ్కాపురం రవి, గౌరీ చిరంజీవి, దొనకొండ శంకర్, పాక రవీందర్, దుటా శ్రీనివాస్, బెంబడి నరేష్, అరెల్లి మహేష్, కుమారస్వామి, శ్రీనివాస్, తిరుపతి, రాజన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిఎం బండి వెంకటయ్య

రామగుండం ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

ఆర్జి-2 ఏరియా జిఎం కార్యాలయంలో అధికారికంగా ఏర్పాటుచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య వారితో అధికారులు పలు యూనియన్ల నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మాట్లాడుతు ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే అని ప్రశంసించారు. శతాబ్దం కాలం నాడు ఆచార వ్యవహారాలు కుల వ్యవస్థతో కూడిన చాందాస భావాలు తీవ్రంగా ఉండేవని అటువంటి పరిస్థితుల్లో కాలానికి సమాజానికి ఎదురెల్లి సమాజంలో అందరికీ స్వేచ్ఛ సమానత్వం ఐక్యమత్యం కోసం పాటుపడిన ధీశాలి పూలే అని అభిప్రాయపడ్డారు. మహిళలతో పాటు అందరికీ చదువు ఎంతో అవసరమని విద్యాభివృద్ధికి ఆహారహరం శ్రమించిన గొప్ప సంస్కర్త అని వితంతువులు వారి బిడ్డలు అనాధలు కాకూడదని నమ్మి వారికి అండగా నిలబడిన నిస్వార్థ సేవకుడని,. సమాజంలో అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తపించిన మహనీయుడు స్వర్గీయ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.ఈ వేడుకలో లో గుర్తింపు సంఘం వైస్ ప్రెసిడెంట్ జిగురు రవీందర్,ఎస్ ఓ టు జి ఎం మాలోతు రాముడు, అధికార ప్రతినిధి అరవింద్ రావు ( ఏజీఎం పర్సనల్ ), ఐ ఈ డి ఏజీఎం చంద్రశేఖర్, ఏజియం ఈడయం సుజన్ మెహ్రా, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్ ,ఏరియా సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, పర్చేస్ డిజిఎం వెంకట రామచంద్ర, ఫైనాన్స్ డ అకౌంట్స్ మేనేజర్తిరుపతి రెడ్డి , వర్క్ షాప్ డిజిఎం రాంరెడ్డి, సివిల్ఎస్ఈ .పిబాలరాజు, మహిళా అధికారులు శిరీష, అశ్విని,సోనియా,ఫణికుమార్, బిసి, ఒబిసి, లైజన్ ఆఫీసర్, బిసి, ఒబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, ఎ. నవీన్ కుమార్ సింగరేణి






బిసి ఉద్యోగుల జనరల్ సెక్రటరీ,జె.రవీందర్,సాంబశివరావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, జూనియర్ ఇన్స్పెక్టర్ కలవేని రాజమౌళి, అధిక సంఖ్యలో ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### సామాజిక అసమానతలు తొలగించడమే మహాత్మా జ్యోతిరావు పూలే అసలు ఆశయం

### కలెక్టరేట్‌లో ఘనంగా పూలే 199వ జయంతి వేడుకలు.. నివాళులర్పించిన అధికారులు



మంథని ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):

దేశాభివృద్ధి సాధించాలంటే మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను, ఆలోచనలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే 199వ జయంతి వేడుకల్లో ఆయన అదనపు కలెక్టర్ వేణుతో కలిసి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలోని అసమానతలను తొలగించేందుకు పూలే అప్పట్లోనే గొప్ప పోరాటం చేశారని కొనియాడారు.స్త్రీ విద్యే లక్ష్యంగా పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, ఆ స్ఫూర్తితోనే నేడు బాలికల విద్యలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, వివిధ సంఘాల నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

### జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వాసంశెట్టి మార్కండేయ



రామగుండం ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)

ఆర్జి-2 ఏరియా లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని ఎస్ ఎం పి సి డిపార్ట్మెంట్ ఆర్జి-2 ఏరియా సింగరేణి అధికారికంగా నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగినది. బడుగు బలహీన వర్గాల వారికి విద్య ఒక్కటి పరిష్కార మార్గమని మహిళా సోదరిమణులకు మొట్టమొదటిగా స్కూల్ స్థాపించి జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే ఆధ్వర్యంలో మహిళలు చదువుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజల్లోకి తీసుకొచ్చిన మహనీయుడు ఆనాడు ఉన్న పరిస్థితుల ప్రకారము బానిసత్వ బతుకులలో జీవించే విధానాన్ని బడుగు బలహీన వర్గాలకు మార్గదర్శిగా నిలబడి చైతన్యము తీసుకొచ్చినాడు ఆనాడు చేసిన పోరాట ఫలితమే ఈరోజు భారతదేశ మొత్తం తన యొక్క ఆశయాలను కొనసాగించుటకు బీసీ సామాజిక వర్గం అందరూ ఏకతాటి మీద నడుచుకుంటున్నామని తెలియకనే తెలియచేస్తున్నాము ఈ కార్యక్రమంలో అన్ని కులాల వారికి సంబంధించి పోరాటం నిర్వహించిన మహనీయుని జయంతి ని నిర్వహించుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ముఖ్యఅతిథిగా వాసంశెట్టి మార్కండేయ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పెద్దపల్లి జిల్లా కార్మిక నాయకులు, సెక్యూరిటీ సిబ్బంది ప్రైవేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం.. ప్రణవ్

- ఘనంగా 200వ జయంతి వేడుకలు.
- దేశంలో విద్య సమాన హక్కు అని నినదించిన వ్యక్తులు పూలేదంపతులు.
- హాజరైన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.
- హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, పూలే జయంతి కమిటీ సభ్యులు.

హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 011, ప్రజా ప్రతిభ:

సమాజంలో విద్య సమాన హక్కు అని, కులాలకు, మతాలకు అతీతంగా విద్య అందరికీ అందివ్వాలని నినదించిన మహనీయులు పూలే దంపతులు అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలో జ్యోతి రావు పూలే 200వ జయంతి కార్యక్రమాన్ని కమిటీ వారు నిర్వహించగా దానికి ముఖ్యఅతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, అంబేద్కర్ లాంటి వారు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వాటికి అను గుణంగా పని చేశారని, రానున్న తరాలకు మహనీయులనుస్మరించుకునేందుకు ఈ వేదికలు చాలా ఉపయోగపడుతాయని అన్నారు. హుజురాబాద్ లో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని కమిటీ వారు కోరగా సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థ మెరుగైన స్థాయిలో ఉందని, స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రిగా ఉండడం, వారి ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో, పూలే విద్యాలయాల్లోతీర్చిదిద్దుకుంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్లు, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, పూలే జయంతి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
ఆదివారం
12 ఏప్రిల్ 2026

# అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్.**

**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల పరిశీలన..**



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆర్ అండ్ బి అధికారులను జిల్లా కలెక్టర్ గారి అగర్వాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన అన్నదాన సత్రం పనులు కొనసాగుతుండగా శనివారం జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆర్ అండ్ బి సి ఈ రాజేశ్వర్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఆర్ అండ్ బి ఈ ఈ నరసింహ చారి, డి ఈ శాంతయ్య, ఆలయ ఇన్చార్జ్ ఈవో అంజన రెడ్డి, డి ఈ రఘునందన్, తహసిల్దార్ జయంత్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నివాళులు అర్పించిన: జిల్లా కలెక్టర్



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస చారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.ం

## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**





**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అసమాన తలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి జ్యోతి రావు పూలే అనే కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. 19వ శతాబ్దంలోనే సమాజంలో మార్పు కోసం కృషి చేసిన పూలే అడుగుజాడల్లో నడవడం మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం అని ప్రభుత్వ విప్ తెలిపారు. మహిళా విద్య వ్యాప్తికి ఆయన వేసిన పునాదులు నేటి సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పూలే సేవలను స్మరించుకున్నారు.

# శ్రీ ఉదయభారతి విద్యాపీఠం నిర్వాహకుల ఆలయాల సందర్శనం...

**మల్లికార్జున స్వామి గిరి ప్రదక్షిణ..**

**మానసా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు...**







**గన్నేరువరం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

మండలంలోని సుప్రసిద్ధ మైలారం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం, ఖాసింపేట శ్రీ మానసా దేవి ఆలయాలను శ్రీ ఉదయభారతి విద్యాపీఠం నిర్వాహకులు, వేద పండితులు వ్యాసోజుల గోపికృష్ణ శర్మ, విరివింటి ఫణి శశాంక శర్మ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న శ్రీ వీర ధ్యాన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం మైలారం మల్లికార్జున స్వామి గిరి ప్రదక్షిణ నిర్వహించి, ఆ మార్గంలో నిర్మాణంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయాలను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.వీరిని ఆలయ కమిటీ అధ్యక్షులు వరాల పరశురాములు, ఏలేటి చంద్రారెడ్డి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఖాసింపేటలోని శ్రీ మానసా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ మసాలా నిర్వాహకుడు అక్కెనపల్లి రాజేష్, నూకల తిరుపతి, జక్కన్నపల్లి సత్తయ్య, బద్దం శ్రీనివాస్ రెడ్డి, విలాసారం రామచంద్రం, సుద్దాల రాజమల్లు, తోట పవన్, వీరవేని తిరుపతి, నూకల గంగరాజు, గాలిపల్లి శంకర్ తదితరులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

# ఐ జే యు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు ఎన్నికైన సందర్భంగా: ఘన సన్మానం బిజెపి



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణం ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన రాపల్లి శ్రీనివాస్ వారి బృందాన్ని బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి ప్రతిపక్షానికి వారదులుగా సరియైన పాత్ర పోషించి మీపై ఉన్న బాధ్యతలను నిర్వర్తించాలని అన్నారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ అనుక్షణం ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజలకు ప్రతి విషయాన్ని చేరవేసే గొప్ప పాత్ర మీడియా అని అన్నారు. కౌన్సిలర్ ముత్యం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగు స్తంభాలలో నాలుగవ స్టేట్ గా మీడియా ఉందని అన్నారు. మీడియాను అసెంబ్లీ పార్లమెంట్ కవరేజ్ అనుమతిస్తున్నప్పటికీ, మా మున్సిపల్ సమావేశానికి అనుమతించకపోవడం దౌర్భాగ్యం అని అన్నారు. రానున్న మున్సిపల్ సమావేశంలో బిజెపి పక్షాన పోరాడి, మీడియాను అనుమతించేలా పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ పాలకవర్గం మరియు బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ కుమ్మరి శంకర్, వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, నాయకులు రేగుల మల్లికార్జున్, వైభవ్ బాలరాజు ,కోలా కృష్ణ స్వామి, రేగుల శ్రీకాంత్, మామిళ్ళ లక్ష్మీరాజ్యం, బోనాల శివ ,వివేక్ రెడ్డి, మామిళ్ళ లక్ష్మీరాజ్యం, బోనాల శివ, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, నామాల శేఖర్, గుడిసె మనోజ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, పూలే 199వ జయంతి వేడుకలు

**విద్యతోనే అణగారిన వర్గాలకు న్యాయం: బత్తుల మహేందర్ యాదవ్..**



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలను తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు భత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భత్తుల మహేందర్ యాదవ్ మాట్లాడుతూ అణ గారిన వర్గాల ఆశాజ్యోతి గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే అని కొనియాడారు. అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలంటే అది కేవలం విద్య ద్వారానే సాధ్యమని ఆరోజే చాటి చెప్పిన మహనీయుడని, మహిళా అభ్యున్నతి కోసం మొట్టమొదటి పాఠశాలను స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని బిసి వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం టౌన్ యూత్ అధ్యక్షులు బండారి గవాస్కర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మొగిలి కరుణాకర్, అర్బన్ మండల అధ్యక్షుడు పార్వతి మహేష్, బోయిన్పల్లి మండల అధ్యక్షుడు దయ్యాల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొక్కుల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు వాసం మల్లేశం యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, సిద్ధు, మరియు పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**రామగుండం ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ)**

కృషి భవన్ ఓసిపి-3 లో బిసి, ఓబిసి, వెల్ఫేర్ అసోసియేషన్ ఓసిపి-3 ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మేనేజర్ భరత్ కుమార్ ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సేఫ్టీ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, పాల్గొని ఆ మహానాయుని ఆశయాలకు అనుగుణంగా నడవాలని, సంస్థ అభివృద్ధి కోసం పని చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రాజెక్ట్ సెక్రటరీ మోట పలుకుల మహేందర్, శ్రీనివాస్, టీబీజీకేఎస్ మామిడి తిరుపతి, మార్క నరేష్, సత్యనారాయణ, సురేష్, కనకరాజు, లక్ష్మణ్ బండ, ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ కొంగర రవీందర్, మల్లేష్, మార్కండేయ, ఐరెడ్డి సంపత్ రెడ్డి , హెచ్ఎంఎస్ దవు రమేష్, బి.ఎం.ఎస్ ఆంజనేయులు, తిరుపతి, సిఐటియు సంపత్, ఓసిపి-3 ఆల్ ట్రేడ్ యూనియన్స్, బీసీ, ఓబీసీ నాయకులు సూపర్వైజర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు







# ఓసీపీ-3లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**- కేక్ కటింగ్‌తో నివాళులు - క్విజ్ పోటీలతో ఉత్సాహం**

**- విద్యతోనే సమాజ మార్పు సాధ్యం: అధికారులు, నాయకుల సందేశం**

రామగుండం, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):

ఆర్జి–2 ఏరియా బిసి, ఓబిసి ఆధ్వర్యంలో ఓసీపీ–3 ఎస్ అండ్ డి విభాగంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతులను పురస్కరించుకుని క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు మాట్లాడుతూ విద్య అనే ఆయుధం ద్వారానే సమాజంలోని అసమానతలు, మూఢనమ్మకాలను తొలగించవచ్చని పేర్కొన్నారు. కులవ్యవస్థ నిర్మూలనకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సూపర్వైజర్లు, నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పథకం రద్దుపై కాంగ్రెస్ ఆందోళన బాట

**కేంద్ర ప్రభుత్వ విధానాలపై గ్రామస్థాయిలో అవగాహన సమావేశాలు**

**మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలపై తీవ్ర విమర్శలు**

**కార్మికుల హక్కుల రక్షణకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరిక**

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):

కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు ప్రయత్నిస్తోందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి ఆరోపించారు.కుకునూరుపల్లి మండలంలోని రాయవరం, వెంకటాపురం గ్రామాలలో ఉపాధి హామీ కార్మికులతో సమావేశం నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చే ప్రయత్నంతో పాటు, నిధుల కేటాయింపులో మార్పులు చేసి రాష్ట్రాలపై భారాన్ని మోపాలని కేంద్రం యత్నిస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు.దేశంలో గిరిజనులు, కార్మికులు ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో, యూపీఏ ప్రభుత్వం కామన్ మినిమం ప్రోగ్రాం లో భాగంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని కేంద్రం ప్రయత్నించడం దురుద్దేశపూరితమని అన్నారు.ఈ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ గ్రామస్థాయిలో కార్మికులు, రైతులతో సమావేశాలు నిర్వహించి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేరుపాక శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాగం వెంకటేశం, రంగా శంకర్ గౌడ్, కోట శ్రీనివాస్, బుర్రి కరుణాకర్, రవి, మంగోల్ చారి, ముద్దాపూర్ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ముంద్రాతి కొండయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఎండి గౌస్, గుర్రం ఎల్లం, రాగం నవీన్, లక్ష్మణ్, కుమ్మరి నారాయణ, కుక్కల చంద్రాలు తదితరులు పాల్గొన్నారు.



# భానుడి బీభత్సం..
# పెన్ పహాడ్‌లో ఎండల తీవ్రత పెరుగుతోంది

**- 38సెల్సియస్ నమోదు -- అనుభవంలో 41సెల్సియస్ వేడి**


**- మధ్యాహ్నానికి రహదారులు నిర్మానుష్యం -- చెట్ల నీడలో ఆశ్రయం**

**- జాగ్రత్తలు పాటించాలి: వైద్యాధికారి డాక్టర్ రాజేష్ హెచ్చరిక**

పెన్ పహాడ్, ఏప్రిల్ 11 (ప్రజా ప్రతిభ):

మండలంలో ఎండలు రోజురోజుకు మండిపోతున్నాయి. భానుడి ప్రతాపానికి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత పది రోజులుగా ఉదయం 7 గంటల నుంచే ఎండల ప్రభావం మొదలై, 10 గంటల తర్వాత తీవ్రరూపం దాల్చుతోంది. దీంతో మండల ప్రధాన రహదారులు మధ్యాహ్న సమయాల్లో పూర్తిగా నిర్మానుష్యంగా మారుతున్నాయి.ఒకవైపు మండే ఎండలు, మరోవైపు భరించలేని ఉక్కపోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెట్ల నీడ కోసం ప్రయాణికులు పరుగులు తీస్తున్నారు. శనివారం పగటి ఉష్ణోగ్రత 38 డిగ్రీలుగా నమోదు కాగా, ప్రజలు మాత్రం 41 డిగ్రీల వేడి అనుభవించినట్లు చెబుతున్నారు. సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రతలో ఎలాంటి తగ్గుదల కనిపించడం లేదు.ఇండ్లలో ఉండే వారు కూలర్లు, ఏసీలతో గడుపుతుండగా, అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అప్రమత్తంగా ఉండాలి -- వైద్యాధికారి సూచనలుఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి డాక్టర్ రాజేష్ సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు వెళ్లాల్సి వస్తే తెల్లని కాటన్ దుస్తులు ధరించి, ముఖాన్ని కప్పుకోవాలని సూచించారు. రోజుకు 3 నుంచి 5 లీటర్ల నీరు తాగాలని, ఎండలో పని చేసే వారు గ్లూకోజ్ నీరు తీసుకోవాలని తెలిపారు. అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను ఆశ్రయించాలని సూచించారు.





నిర్మానుష్యంగా ఉన్న మండల కేంద్రంలోని ప్రధాన రహదారి

# వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు

**లింకులు ఓపెన్ చేయవద్దని హెచ్చరిక**

**అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్ సజ్జనార్**




హైదరాబాద్, ఏప్రిల్11

హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సపె?ల అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ విడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు. వి నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'వి వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ అని పోలీసులు హెచ్చరించారు.ఈ ఫేక్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. దీంతో వారు ఫోన్ కాల్స్‌ను డైవర్ట్ చేయగలరని, మెసేజ్‌లు, క్షిఖలను చదవగలరని, బ్యాంకింగ్ యాప్‌లను గమనించాలన్నారు. యూజర్ తెలియకుండానే ట్రాన్సాక్షన్లు చేయగలరని చెప్పారు. ఈ విధంగా క్షణాల్లో బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. నగర పాలక సంస్థలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఏ ంఖఐ ?గల్‌ను కూడా ఇన్‌స్టాల్ చేయకూడదని స్పష్టం చేశారు. ప్రజలు తమ నీటి బిల్లులను కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్‌ల ద్వారానే చెల్లించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే స్పందించకుండా అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# సూళ్లూరుపేట జ్యువెలరీ చోరీ కేసు ఛేదన

**తమిళనాడుకు చెందిన పాత నేరస్తుడి అరెస్ట్**



తిరుపతి, ఏప్రిల్11

తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో సంచలనం రేపిన జ్యువలరీ రాబరీ కేసును పోలీసులు ఛేదించారు. తమిళనాడుకు చెందిన అంతర్రాష్ట్ర నేరస్థుడు వేల్మురుగన్ బాబు అలియాస్ పల్సర్ బాబు అరెస్టు కావడం కేసుకు కీలక మలుపు తిరిగింది. మార్చి 14న మధ్యాహ్నం సుమారు 2–30 గంటల సమయంలో శ్రీ వెంకటేశ్వర జ్యువెలరీ షాపులో కస్టమర్ వేషంలో ప్రవేశించిన నిందితుడు సినీ పక్కిలో విధంగా యజమాని వెంకటేశ్వర్లు కళ్ళల్లో కారంపొడి చల్లి 12 బంగారు గొలుసు నందు దోచుకుని పరారయ్యాడు. సుమారు 14 లక్షల విలువైన ఈ ఆభరణాలు క్షణాల్లో మాయం అవడంతో పట్టణంలో కలకలం చెల్లరేగింది. దశాబ్ద కాలంగా నేర జీవితం గడుపుతున్న నిందితుడు తమిళనాడులోనే 24 కేసుల్లో నిందితుడిగా ఉండి అందులో 16 రాబరీలు, 7 దొంగతనాలు, ఒక హత్యాయత్నం కేసులు ఉన్నాయి. పలు నాన్ బెయిల్ వారింట్ లు పెండింగ్ లో ఉండగా, తిరుపతి జిల్లాలోని పుత్తూరు, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో కూడా శిక్ష అనుభవించాడు.జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాలతో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, పర్యవేక్షణలో సూళ్లూరుపేట సి.ఐ.మురళీకృష్ణ నేతృత్వంలో ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపట్టి, సూళ్లూరుపేట ఎస్సై జి. అజయ్ కుమార్, తడ ఎస్సై కే. కొండప్ప నాయుడు, ఏ.ఎస్.ఐ. పులిచెర్ల శ్రీ కుమార్ రెడ్డి చాకచక్యంగా ఏప్రిల్ 11 ఉదయం సత్యవేడు పట్టణంలో బిఎసఎనఎల్ సవిపంలోని మెకానికల్ షాపు వద్ద నిందితుని అదుపులోకి తీసుకుంది. నిందితుడి వద్ద నుంచి దొంగలించిన 12 బంగారు గొలుసులు నేరానికి ఉపయోగించిన స్కూటీ స్వాధీనం చేసుకోవడంతో కేసుకు పూర్తి పరిష్కారం లభించింది. నేరం ఎంత చాకచక్యంగా ఏన్నుకొన్న చట్టం కన్నుల నుండి తప్పించుకుపోవడం అసాధ్యం అనే విషయాన్ని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.

## యూపీఐ పేమెంట్స్‌కు పదేళ్లు పూర్తి..

**49 శాతం వాటాతో భారత్‌దే అగ్రస్థానం..!**




**న్యూఢిల్లీ:** భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఇవాళ్టితో పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రియల్-టైమ్ చెల్లింపుల లావాదేవీల్లో ఏకంగా 49 శాతం వాటాతో భారత్ అగ్రస్థానంలో నిలిచిందని తెలిపింది. గణాంకాల ప్రకారం.. కేవలం 2026 జనవరి నెలలోనే యూపీఐ ద్వారా 21.70 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. వీటి విలువ రూ.28.33 లక్షల కోట్లు.

దేశంలోని మొత్తం రిటైల్ డిజిటల్ లావాదేవీల్లో 81 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. ప్రారంభమైన నాటి నుంచి లావాదేవీల పరిమాణంలో 12,000 రెట్లు, విలువలో 4,000 రెట్లకు పైగా వృద్ధిని యూపీఐ నమోదు చేసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ సైతం యూపీఐని ప్రపంచంలోనే అతిపెద్ద రియల్-టైమ్ చెల్లింపుల వ్యవస్థగా అభివర్ణించింది. కేవలం లావాదేవీల సంఖ్యకే పరిమితం కాకుండా యూపీఐ సామాన్యుడి జీవితంలో కూడా భాగమైంది.

ఆటోరిక్షా డ్రైవర్ల నుంచి వీధి వ్యాపారులు, గ్రామీణ మార్కెట్ల వరకు యూపీఐ సేవలు విస్తరించాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య, అధికారిక, అనధికారిక ఆర్థిక వ్యవస్థల మధ్య అంతరాన్ని తగ్గించి, ఆర్థిక సమ్మిళితత్వానికి మార్గం వేసిందని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది. భారత యూపీఐ వ్యవస్థ పనితీరు, భద్రత, వేగాన్ని ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ లాంటి అంతర్జాతీయ సంస్థలు ప్రశంసించాయి. ప్రస్తుతం యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్ సహా 8 దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యూపీఐ లైట్, యూపీఐ ఆటోపే, క్రెడిట్ ఆన్ యూపీఐ వంటి కొత్త సేవలను కూడా అందుబాటులోకి తెచ్చారు. దశాబ్ద కాలంలోనే దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ, నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలవడం గమనార్హం.

## ఢిల్లీలో పెట్రోల్ టూ-వీలర్లకు చెక్..

**2028 నుంచి రిజిస్ట్రేషన్ల బంద్!**



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యంపై పోరులో భాగంగా బీజేపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. నగరంలో పెట్రోల్ టూ-వీలర్ల వినియోగాన్ని దశలవారీగా తగ్గించే లక్ష్యంతో కొత్త ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పాలసీ ముసాయిదాను శనివారం విడుదల చేసింది. ఈ ముసాయిదా ప్రకారం.. 2028 ఏప్రిల్ 1 నుంచి దేశ రాజధానిలో కొత్త పెట్రోల్ టూ-వీలర్ల (బైకులు, స్కూటర్లు) రిజిస్ట్రేషన్లను పూర్తిగా నిలిపివేయనున్నారు. అంతకంటే ముందుగానే, 2027 జనవరి 1 నుంచే కొత్త పెట్రోల్ లేదా సీఎన్‌జీ ఆటో రిక్షాల రిజిస్ట్రేషన్లపై నిషేధం విధించనున్నారు. 2030 నాటికి ఢిల్లీని పూర్తిస్థాయి ఈవీ నగరంగా మార్చడమే లక్ష్యంగా ఈ ప్రణాళికను రూపొందించారు.

ప్రజలను ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీ రాయితీలను ప్రకటించింది. మొదటి ఏడాదిలో ఈవీ టూ-వీలర్ కొనుగోలు చేసేవారికి రూ.30,000 వరకు సబ్సిడీ, రోడ్డు ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వనున్నారు. అలాగే, పాత పెట్రోల్ వాహనాన్ని తుక్కుగా మార్చి కొత్త ఈవీ కొంటే అదనంగా రూ.10,000 ప్రోత్సాహకం అందిస్తారు. ప్రతి ఈవీ డీలర్ వద్ద పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్ తప్పనిసరి చేయడంతో పాటు, ఇళ్ల వద్ద ఛార్జింగ్ పాయింట్ల కోసం సింగిల్ విండో విధానం తీసుకురానున్నారు.

ప్రస్తుతం ఇది ముసాయిదా దశలోనే ఉంది. ఈ పాలసీపై ప్రజల నుంచి అభిప్రాయాలను 2026 మే 1 వరకు స్వీకరించి, ఆ తర్వాత ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఢిల్లీలో శీతాకాలంలో పెరిగే వాయు కాలుష్యానికి వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలు 23 శాతం కారణమవుతున్నాయని అంచనా. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది.

## అమెరికాలోని యూట్యూబ్ ప్రీమియం యూజర్లకు షాక్..

**పెరిగిన సబ్‌స్క్రిప్షన్ ధరలు**



**న్యూయార్క్:** ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ తన ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పలు స్ట్రీమింగ్ సంస్థలు తమ ధరలను పెంచుతున్న నేపథ్యంలో, యూట్యూబ్ కూడా అదే బాట పట్టింది. ఈ నిర్ణయంతో ప్రకటనలు లేకుండా వీడియోలు చూసేందుకు చెల్లించాల్సిన మొత్తం మరింత భారంగా మారనుంది.

అమెరికాలో యూట్యూబ్ ప్రీమియం ఇండివిడ్యువల్ ప్లాన్ ధరను 2 డాలర్లు పెంచి 13.99 డాలర్లకు (సుమారు రూ. 1,170) చేర్చింది. అదేవిధంగా, ఫ్యామిలీ ప్లాన్‌పై 5 డాలర్లు పెంచి 22.99 డాలర్లుగా (సుమారు రూ. 1,920) నిర్ణయించింది. ఈ పెంచిన ధరలు కొత్త, పాత సబ్‌స్క్రైబర్లందరికీ వర్తిస్తాయని కంపెనీ స్పష్టం చేసింది.

పెరుగుతున్న కంటెంట్ ఖర్చులు, సబ్‌స్క్రైబర్లకు మెరుగైన ఫీచర్లు అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ పేర్కొంది. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు ప్రీమియం సేవలను కూడా ఒక ముఖ్యమైన ఆదాయ వనరుగా మార్చుకోవాలని యూట్యూబ్ లక్ష్యంగా పెట్టుకుంది.

అయితే, టీవీ వీక్షకుల కోసం 90 సెకన్ల నిడివి గల స్కిప్ చేయలేని ప్రకటనలు తీసుకువస్తున్నారనే ప్రచారాన్ని యూట్యూబ్ ఖండించింది. అలాంటి ఆలోచన ఏదీ ప్రస్తుతం లేదని స్పష్టం చేసింది. నెట్‌ఫ్లిక్స్, డిస్నీ వంటి ప్రధాన స్ట్రీమింగ్ సేవలు కూడా ఇటీవలే తమ సబ్‌స్క్రిప్షన్ ఫీజులను పెంచాయి.

ప్రస్తుతానికి ఈ ధరల పెంపు అమెరికాకు మాత్రమే పరిమితం. భారత్ వంటి దేశాల్లోని ధరలపై కంపెనీ ఎలాంటి ప్రకటన చేయలేదు. 2024లో భారత్‌లో ధరలను సవరించినప్పటికీ, అమెరికాతో పోలిస్తే ఇక్కడ ప్లాన్‌ల ధరలు ఇంకా తక్కువగానే ఉన్నాయి. భవిష్యత్తులో ఇతర దేశాల్లోనూ ధరలు పెంచుతారా? లేదా? అనే విషయంపై యూజర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌పై.. చెన్నై సూ'పవర్ కింగ్స్' విజయం

**చెన్నై:** ఐపీఎల్ 2026లో భాగంగా చెపాక్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ సరిగ్గా 20 ఓవర్లలో 189 పరుగులకు ఆలౌటైంది. ఢిల్లీ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ (60; 38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), నిశాంక (41; 24 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) మాత్రమే రాణించారు. కేఎల్ రాహుల్ (18), సమీర్ రిజ్వీ (6), అక్షర్ పటేల్ (1), డేవిడ్ మిల్లర్ (17) బ్యాటింగ్‌లో విఫలమ్యారు. చెన్నై బౌలర్లలో జెమీ ఓవర్టన్ 4, అన్షుల్ కాంబోజ్ 3, ఖలీల్ అహ్మద్, గుర్జన్‌ప్రీత్ సింగ్, నూర్ అహ్మద్ తలో వికెట్ తీసుకున్నారు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో చెన్నైకి ఇదే తొలి విజయం.

అంతకు ముందు చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లలో సంజు శాంసన్ (115లి; 56 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీతో అలరించాడు. ఆయుష్ మాత్రే (59; 36 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్‌సెంచరీ సాధించాడు. రిటైర్ట్ ఔట్‌గా వెనుదిరిగాడు. శివమ్ దూబె 20లి పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రుతురాజ్ గైక్వాడ్ (15) బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ ఒక్కడే వికెట్ సాధించాడు.



చెపాక్‌లో శాంసన్ స్పెషల్ ఇన్నింగ్స్..



వరల్డ్ కప్ హీరోగా పసుపు జెర్సీతో తొలి సీజన్ ఆడుతున్న సంజూ శాంసన్ (ఞఋఅయబ ఞఋఎంశీఅ) తనపై వస్తున్న విమర్శలకు బ్యాట్‌తోనే బదులిచ్చాడు. పంతొమ్మిదో సీజన్ మూడు మ్యాచుల్లో నిరాశపరిచిన ఈ చిచ్చరపిగడుగు శతకంతో గర్జించాడు. చెన్నై సూపర్ కింగ్స్(జుూఖ) కంచుకోటైన చిదంబరం స్టేడియంలో స్పెషల్ ఇన్నింగ్స్ ఆడిన సంజూ సెంచరీతో అభిమానులను అలరించాడు. పవర్ ప్లేలో దంచేసి.. అర్ధ శతకంతో ఫామ్ చాటుకున్న ఈ డాషింగ్ బ్యాటర్ కసిదీరా ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను బాదేసి.. ఐపీఎల్‌లో నాలుగోసారి మూడంకెల స్కోర్‌తో మురిసిపోయాడు.

ఐపీఎల్‌లో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీ ధరించిన సంజూ శాంసన్ ఎట్టకేలకు తన ఎంపికపై న్యాయం చేశాడు. ట్రేడ్ డీల్‌లో తనను రూ.18 కోట్లకు కొనుకున్న చెన్నై యాజమాన్యం నమ్మకాన్ని నిలబెడుతూ శతక వందనం చేశాడు. మొదటి మూడు మ్యాచుల్లో 9, 7, 9 రన్స్‌తో నిరాశపరిచి.. విమర్శలపాలైన సంజూ ఈసారి తడబడలేదు.

భారీ స్కోర్ కొట్టాలనే ఒత్తిడిని బయటకు కనిపించనీయక.. ప్రపంచకప్‌లో మాదిరి తాపీగా బౌండరీలతో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి ఏ పొరపాటుకు తావివ్వని సంజూ 52 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఐపీఎల్‌లో అతడికిది నాలుగో వంద కావడం విశేషం.


2017లో తొలి సెంచరీ

టీ20 ఫార్మాట్‌కు పక్కాగా సరిపోయే సంజూ శాంసన్ శతకాల్లోనూ మొనగాడే. గతంలో మూడుసార్లు మూడంకెల స్కోర్ సాధించిన సంజూ తాజా శతకంతో నాలుగోసారి ఈ ఫీట్ నమోదు చేశాడు. ఐపీఎల్‌లో తొలి సెంచరీని రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్ జట్టుపై కొట్టాడు. 2017లో ఆర్పీఎస్ బౌలర్లపై విరుచుకుపడిన సంజూ 63 బంతుల్లోనే వంద బాదేశాడు.

అనంతరం 2019లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 55బంతుల్లో.. 2021లో పంజాబ్ కింగ్స్‌పై 63 బంతుల్లో శాంసన్ శతకం కొట్టేశాడు. ఈసారి ఢిల్లీ క్యాపిటల్స్‌పై 52 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడీ చిచ్చరపిడుగు. తద్వారా మురళీ విజయ్ తర్వాత ఢిల్లీపై శతకం బాదిన రెండో చెన్నై ఆటగాడిగా సంజూ రికార్డు నెలకొల్పాడు. పీఎల్ శతక వీరుల జాబితాలో విరాట్ కోహ్లీ (ఎఱతీష ఖశీష్ట్రశ్రీఱ) అగ్రస్థానంలో ఉండగా.. శభ్‌మన్ గిల్, డేవిడ్ వార్నర్‌లు సైతం నాలుగేసి సెంచరీలతో అభిమానులను అలరించారు.

## పిల్లోడు కాదు పిడుగు..

**కేక పుట్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ**



**గౌహతి:** ఇదేమీ చిన్నపిల్లల ఆటకాదు. 15 ఏళ్లే కదా అనుకుంటే పొరపాటే. ఐపీఎల్‌లో యువ సెన్సేషన్ .. వైభవ్ సూర్యవంశీ ఇరగదీస్తున్నాడు. భారీ షాట్లతో అలవోకగా మేటి బౌలర్లను ఆడేస్తున్నాడు. పిల్లవాడిని కాదు.. పిడుగునే అన్నట్లు విరుచుకుపడుతున్నాడు. టీ20 క్రికెట్ లీగ్‌లో ఓ కొత్త తరహా ఆటశైలికి తెరలేపుతున్నాడు. ఐపీఎల్‌లో భాగంగా బెంగుళూరుతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తన పవర్ స్ట్రోక్స్‌తో దుమ్మురేపాడు. బంతి ఎటు వేసినా.. దాన్ని బౌండరీ దాటించేశాడు. మేటి బౌలర్లను కూడా ఈజీగా ఆడేశాడు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా వేసిన తొలి బంతినే సిక్సర్ కొట్టాడు వైభవ్. ఇక ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లోనూ భువనేశ్వర్, హేజిల్‌వుడ్‌ను చాలా టెక్నిక్‌తో ఎదుర్కొన్నాడు. ఆరంభంలోనే భువనేశ్వర్ వేసిన యార్కర్‌ను చాలా సమయోచితంగా ఎదుర్కొన్నాడు. కేవలం హిట్టింగ్ మాత్రమే కాదు.. టెక్నికల్ గేమ్ కూడా తన వద్ద ఉందన్న రీతిలో బ్యాటింగ్ ప్రజెంట్ చేశాడు. ఇక ఆస్ట్రేలియా మేటి బౌలర్ హేజిల్‌వుడ్‌ను కూడా ఎదుర్కొన్న తీరు హర్షణీయమే. వాస్తవానికి గాయంతో గ్యాప్ తీసుకున్న హేజిల్‌వుడ్.. ఐపీఎల్‌లో తొలి మ్యాచ్ ఆడాడు. జైస్వాల్‌ను అతను చాలా తెలివిగా ఔట్ చేశాడు. ఇక అదే తరహా బంతిని వైభవ్‌కు వేశాడు. కానీ సూర్యవంశీ మాత్రం తన ట్యాలెంట్ ఏంటో చూపించాడు.

వైభవ్ బ్యాక్‌లిఫ్ట్ హిట్టింగ్ ఓ ప్రత్యేక ఆర్ట్‌లా ఉంది. బ్యాట్‌ను లిఫ్ట్ చేయడమే కాదు.. రిస్ట్ కూడా అతను ఈజీగా తిప్పేస్తున్నాడు. ఇక బ్యాట్ ఫ్రీ ఫ్లోలా ముందుకెళ్తోంది. వాస్తవానికి ఈ టెక్నిక్‌తో సిక్సర్లు కొడుతుంటారు. కానీ వైభవ్ ఆ టెక్నిక్‌ని ఈజీగా వాడేస్తున్నాడు. వయసులో చిన్నవాడే అయినా.. అతను షాట్ కొడుతున్న తీరు టీమ్‌మేట్స్‌ను ఆశ్చర్యంలోకి నెట్టేస్తోంది. ఆర్సీబీతో మ్యాచ్‌లో సూర్యవంశీకి తోడుగా ధ్రువ్ జురెల్ కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే సూర్యవంశీ షాట్ కొడుతున్నట్లు తీరు తనను ఆకట్టుకుంటోందని మ్యాచ్ తర్వాత ధ్రువ్ తెలిపాడు. అతన్ని చూస్తుంటే మనకేమీ అర్థం కాదు అని జురెల్ తెలిపాడు. మీ కండ్లను మీరే నమ్మలేరు, ఇది నిజం, ఎందుకంటే అసలు ఎలా ఆ బంతిని కొట్టాడో అర్థం కాదు, అదే వికెట్‌పై తాను ఆడుతున్నా, అలాంటి షాట్ మనం ఆడలేమని, వైభవ్ ట్యాలెంట్ మరో లెవల్‌లో ఉందని ధ్రువ్ తెలిపాడు.

## టీ20ల్లో బాబర్ ఆజం ప్రపంచ రికార్డ్..

**గేల్, కోహ్లీలను దాటేశాడు!**




**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజం టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 12,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో భాగంగా కరాచీలో జరిగిన మ్యాచ్‌లో పెషావర్ జల్మీ తరఫున ఆడుతూ బాబర్ ఈ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. ఈ ఘనతను సాధించడానికి బాబర్‌కు కేవలం 338 ఇన్నింగ్స్‌లు మాత్రమే అవసరం కావడం విశేషం.

ఇప్పటివరకు ఈ రికార్డు వెస్టిండీస్ దిగ్గజం, 'యూనివర్స్ బాస్' క్రిస్ గేల్ పేరిట ఉండేది. గేల్ 343 ఇన్నింగ్స్‌లలో 12,000 పరుగుల మార్కును చేరుకున్నాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 360 ఇన్నింగ్స్‌లతో ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు వారందరినీ వెనక్కి నెట్టి బాబర్ ఆజం అగ్రస్థానంలో నిలిచాడు. కాగా, టీ20 ఫార్మాట్‌లో 12,000 పరుగుల క్లబ్‌లో చేరిన రెండో పాకిస్థాన్ బ్యాటర్‌గా బాబర్ గుర్తింపు పొందాడు. సీనియర్ ఆటగాడు షోయబ్ మాలిక్ పాక్ తరఫున ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా ఉన్నాడు.

కరాచీ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ రికార్డు అందుకోవడానికి బాబర్‌కు కేవలం 13 పరుగులు అవసరం కాగా, జల్మీ ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లోనే దీనిని పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన బాబర్ కేవలం 51 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 87 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరో ఆటగాడు కుశాల్ మెండిస్‌తో కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 191 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. బాబర్ మెరుపులతో పెషావర్ జల్మీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 246 పరుగుల భారీ స్కోరు చేసింది.

అనంతరం 247 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో కరాచీ కింగ్స్ జట్టు చేతులెత్తేసింది. పెషావర్ బౌలర్ల ధాటికి కేవలం 87 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. పెషావర్ బౌలర్లు ఇఫ్తికార్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, సుఫియాన్ ముఖీమ్ తలో మూడు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

# అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్..

**సన్‌రైజర్స్‌పై భారీ టార్గెట్‌ను ఊదేసిన పంజాబ్**

**చండీగఢ్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద కొనసాగుతోంది. న్యూ చండీగఢ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై పంజాబ్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే కేవలం 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (69 నాటౌట్), ప్రియాన్ష్ ఆర్య (57), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (51) హాఫ్ సెంచరీలతో చెలరేగి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు.

భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్‌కు ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో పంజాబ్ గెలుపు సులువే అనిపించింది. అయితే, సన్‌రైజర్స్ బౌలర్ శివాంగ్ కుమార్ (3/33) ఒకే ఓవర్‌లో వీరిద్దరినీ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (33 బంతుల్లో 69 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తనదైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (28 బంతుల్లో 74) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 8 భారీ సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (38)తో కలిసి తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరి దూకుడుతో సన్‌రైజర్స్ భారీ స్కోరు చేయగలిగినా, బౌలర్ల వైఫల్యంతో ఓటమి తప్పలేదు.



ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ చరిత్రలో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. డే/నైట్ మ్యాచ్‌లో 215కు పైగా పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించిన తొలి జట్టుగా నిలిచింది. ఈ భారీ ఛేదనతో పంజాబ్ జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపు కాగా, మరోసారి బౌలింగ్‌లో విఫలమైన సన్‌రైజర్స్ కు నిరాశ తప్పలేదు.

## స్వయంభు టీజర్‌కు భారీ స్పందన



**టాకీస్:** టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' ఏప్రిల్ 16న విడుదల కాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.

## ఓటీటీలోకి యూత్ మూవీ




**టాకీస్:** తమిళంలో ఘనవిజయం సాధించి, తెలుగులోనూ మంచి ఆదరణ పొందిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'యూత్' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా ఈ చిత్రం ఏప్రిల్ 16, 2026 నుంచి స్ట్రీమింగ్ కానుంది. కెన్ కరుణాస్ ఈ చిత్రంలో కథనాయకుడిగా నటించడంతో పాటు దర్శకత్వం వహించగా.. అనీషా అనిల్ కుమార్, మీనాక్షి దినేష్, ప్రియాన్షీ యాదవ్, సూరజ్ వెంజరమూడు, దేవదర్శిని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మార్చి 19న తమిళంలో, మార్చి 27న తెలుగులో థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది ఈ చిత్రం. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక మధ్యతరగతి టీనేజర్ తన స్కూల్, కాలేజ్ రోజుల్లో ప్రేమ కోసం చేసే ప్రయత్నాలు, ఎదుర్కొన్న అవమానాలు మరియు బ్రేకప్స్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఒక యువకుడు తన జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాల నుండి ఎలా పరిణతి చెందాడు అనే అంశాన్ని దర్శకుడు వినోదాత్మకంగా, భావోద్వేగపూరితంగా తెరకెక్కించారు.




## ప్యారడైజ్ నుంచి కాయదు లోహర్ లుక్ విడుదల

టాకీస్: నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయదు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది.

## 'డెకాయిట్' బాక్సాఫీస్ బ్లాస్ట్..



**టాకీస్:** కంటెంట్ ఆధారిత కథలతో ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'డెకాయిట్'. ఈ మూవీ విడుదలైన తొలి రోజే బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటింది. క్రిటిక్స్ నుంచి మిక్స్‌డ్ రివ్యూలు వచ్చినప్పటికీ, ప్రేక్షకుల ఆదరణతో ఈ సినిమా ఓపెనింగ్ డే కలెక్షన్లలో మంచి ప్రదర్శన కనబరిచింది. ప్రేమకథ నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రానికి షానియల్ డియో దర్శకత్వం వహించగా, మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించారు. విడుదలైన మొదటి రోజే దేశీయ, విదేశీ మార్కెట్లలో గణనీయమైన వసూళ్లు రాబట్టి ట్రేడ్ వర్గాల దృష్టిని ఆకర్షించింది. ఇండియా బాక్సాఫీస్‌లో 'డెకాయిట్'కు మంచి ఓపెనింగ్ లభించింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సినిమా బలమైన కలెక్షన్లు సాధించింది. తెలుగు వెర్షన్ ద్వారా రూ.5.60 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి. అయితే హిందీ మార్కెట్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. హిందీ వెర్షన్‌కు సుమారు రూ.90 లక్షల నెట్ మాత్రమే వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా ఇండియాలో తొలి రోజు నెట్ కలెక్షన్లు రూ.6.50 కోట్లు కాగా, గ్రాస్ కలెక్షన్లు రూ.7.57 కోట్లు నమోదయ్యాయి. ఇక దేశీయ మార్కెట్‌తో పాటు విదేశాల్లో కూడా 'డెకాయిట్' మంచి స్పందనను అందుకుంది.


## తమ్ముడు టైటిల్ కోసం నాగార్జున పెద్దమనసు



**టాకీస్:** సినీ పరిశ్రమలో సినిమా టైటిల్స్ మారడం, ఒకరి దగ్గరున్న టైటిల్ మరొకరు తీసుకోవడం చాలా సాధారణ విషయం. ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ అయిన టైటిల్‌ను అవసరమైతే రిక్వెస్ట్ ద్వారా లేదా పరస్పర అంగీకారంతో మార్పిడి చేసుకోవడం తరచూ జరుగుతూనే ఉంటుంది. అలాంటి అరుదైన, ఆసక్తికర సంఘటనల్లో ఒకటి పవన్ కళ్యాణ్ మరియు నాగార్జున మధ్య జరిగిన 'తమ్ముడు' టైటిల్ వ్యవహారం. 'తొలిప్రేమ' భారీ విజయంతో పవన్ కళ్యాణ్ కెరీర్ ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వెళ్లింది. ఆ వెంటనే దర్శకుడు అరుణ్ ప్రసాద్ తో కలిసి ఆయన చేసిన సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, పవన్‌ను యూత్ ఐకాన్‌గా మరింత బలపరిచింది. ముఖ్యంగా పాటలు, స్టైల్, యాక్షన్, కామెడీ అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 'తమ్ముడు' అనే టైటిల్ మొదట నాగార్జున వద్దే ఉంది. ఆయన, హరికృష్ణ కలిసి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ప్లాన్ చేశారు. ఆ కథకు 'తమ్ముడు' అనే టైటిల్‌ను నిర్ణయించి ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ కూడా చేయించారు.

## 'జననాయగన్' లీక్ వ్యవస్థలో లోపం


టాకీస్: ప్రస్తుతం ఇండస్ట్రీలో 'జననాయగన్' లీక్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై అగ్రహీరోలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విడుదల కూడా కాకముందే సినిమా లీక్ కావడంతో అటు దర్శకనిర్మాతలు కూడా షాక్ అయ్యారు. వెంటనే పైరసీని ఆన్‌లైన్ నుంచి తొలగించాలని లేకుంటే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. లీక్ అయిన సన్నివేశాలను షేర్ చేయడం కూడా చట్టపరమైన నేరమేనని ఎవరూ షేర్ చేయొద్దంటూ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రీలోని ప్రముఖులు దీనిపై వరుస పోస్ట్‌లు పెడుతున్నారు. సినిమా దురదృష్టవశాత్తూ లీక్ కావడం తననెంతో ఆందోళనకు గురి చేసిందని చిరంజీవి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో స్టార్ హీరో కమల్‌హాసన్ పోస్ట్ వైరల్‌గా మారింది. సెన్సార్ జాప్యం వల్లే సినిమా లీక్ అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. 'జననాయగన్ సినిమా లీక్ అవడం అనుకోకుండా జరిగిన విషయం కాదు. ఇది వ్యవస్థ వైఫల్య ఫలితం. దీని పనులు సకాలంలో జరిగిఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. సెన్సార్‌బోర్డులో జరిగిన విపరీతమైన జాప్యం పైరసీకి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. పైరసీ రాజకీయాలకు అతీతమైనది. అది కళపై, కళాకారుడి పైన చేసే దాడి. వందలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణుల



కృషిని ప్రమాదంలో పడేస్తుంది. అలాగే మనం ప్రేమించే సినిమాను నిలబెడుతున్న వాళ్లపై, నిజాయతీగా పన్ను చెల్లిస్తున్న నిర్మాతలు, థియేటర్ యజమానులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. వ్యవస్థ విఫలమైనప్పుడు సినిమాను ఎవరు కాపాడతారు? విడుదల విషయంలో చట్టపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు విచారణ వేగవంతం చేయాలి.

## నెట్‌ఫ్లిక్స్‌లోకి ఉస్తాద్ భగత్ సింగ్

టాకీస్: పవన్ కల్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. ఏప్రిల్ 16 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. గతంలో దీనికి సంబంధించి ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ తాజాగా నెట్‌ఫ్లిక్స్ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో పవన్‌కు జోడీగా రాశీఖన్నా, శ్రీలీల నటించారు. నల్లమలకు సమీపంలో ఓ గూడెం అది. అక్కడికి పాఠాలు బోధించేందుకు చంద్రశేఖర్ రావు (కె.ఎస్.రవికుమార్) అనే మాస్టారు వస్తారు. అక్కడి జనం కోసం తన జీతాన్ని, జీవితాన్ని అంకితం చేస్తాడు. కూలి పనులకు వెళ్లే పిల్లలు మళ్లీ చదువుల కోసం బడి బాట పట్టేలా చేస్తారు. ఆ ఊళ్లోనే పుట్టి పెరిగి అనాథగా ఉన్న చిన్నయ్యని చేరదీసి అతనికి సంరక్షకుడిగా మారి చదువు చెప్పిస్తాడు. ఆ కుర్రాడి భావాలు, అతనిలోని ఆవేశం గ్రహించి భగత్‌సింగ్ అని పేరు పెడతాడు. తన తండ్రిని ఉస్తాద్ అని పిలిచేవారని తన పూర్తి పేరును ఉస్తాద్ భగత్‌సింగ్ అని చెప్పకొంటాడు ఆ కుర్రాడు. ఆ తర్వాత సేవాగుణం ఉన్న మాస్టారు రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి అవుతారు. చిన్నప్పటి ఉస్తాద్ భగత్‌సింగ్ పెద్దయ్యాక ఏసీపీ




(పవన్‌కల్యాణ్) అవుతాడు. ముఖ్యమంత్రి అయిన తన గురువుకు ఎప్పుడూ రక్షణగా ఉంటుంటాడు. అయితే అసాంఘిక శక్తులతో సంబంధాలున్న చెదలమర్రి నల్లనాగప్ప (పార్తిబన్) ముఖ్యమంత్రి పీఠంపై కన్నేస్తాడు. చంద్రశేఖర్‌రావుని అంతం చేయాలని పథకం రచిస్తాడు. మరి నల్లనాగప్పని ఏసీపీ ఉస్తాద్ భగత్‌సింగ్ ఎలా ఎదుర్కొన్నాడు? ఉస్తాద్ జీవితంలోకి వచ్చిన లీల (శ్రీలీల), శ్లోక (రాశీఖన్నా) ఎవరు అన్నది చిత్ర కథ.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341